Vol. IX
No. 2

15th June, 1979.
(Friday)
25 Jyeshtha, 1901 S.B.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Page |
|---|---|
| Oral Answers to Questions. | .. 13 |
| Condolence Motion: | |
| re: The Demise of Smt. Sangam Lakshmi Bai, a former Member of the Andhra Pradesh Legislative Assembly and a former Deputy Minister. | .. 41 |
| Papers Laid on the Table. | .. 49 |
| Papers Placed on the Table | |
| re: Report on the Decision of the Business Advisory Committee | .. 54 |
| Business of the House. | .. 54 |
| Government Bills: | |
| (1) The Tirumala Tirupathi Devasthanams Bill, 1979. | .. 56 |
| (2) The Visakhapatnam Municipal Corporation Bill, 1979. | .. 58 |
| Motion: | |
| re: Extension of time limit for presentation of the Report of the Assembly House Committee. | .. 63 |
| Discussion on Cyclone. | .. 63 |
| Non-official Resolution: | |
| re: Eradication of Rural Indebtedness. | .. 73 |
| Point of Information: | |
| re: Attack on R.D.O's. Office by the Mob and Police Firing in Kavali, Nellore District. | .. 90 |
| Discussion on Cyclone. | .. 91 |
| Point of Information: | |
| re: Attack on R.D.O's. Office by the Mob and Police Firing in Kavali Nellore District. | .. 93 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Second Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 15th June, 1979.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Closure of certain Small Scale Industries due to Scarcity of Raw Material

13—

*4645 Q. Sri Bhattam Srirama Murthy (Parvada) :—Will the Minister for Co-operation and Small Scale Industries be pleased to state :

(a) whether it is a fact that due to the scarcity of the raw material certain Small Scale Industries are closed in the State and that there is likeli-hood of the further closure of Industries in the State ;

(b) the total quantity of raw material required for the Industries in the State and whether the wagons are being supplied as per the demand by the railway authorities ; and

(c) the present position of the same ?

సహకార, చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి) :—(ఎ) కేవలం ముడి పదార్థాల కొరత కారణంగా ఏ యూనిటు చాలా కాలంపాటు మూసివేయబడలేదు.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

(బి), (సి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

## STATEMENT PLACED ON THE TABLE

| S. No. | Name of tha item | Total Quantity required per annum approximately. | Total alloted. | Remarks |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | Iron & Steel | 56,000 M. Ts | 26,000 M. Ts. | As the material is being procured from local stock yard of Steel Authority of India Limited. |
| 2. | B. P. Coke | 48,000 M. Ts<br>2,400 Wagons | 16,000 M.Ts.<br>800 Wagons | The Railways could not allot sufficient number of short supply. The matter was taken up with the Government of India / Railway Board for allotment of required Wagons. |
| 3. | Coal | 1,81,480 M. Ts<br>9,074 Wagons | 1,62,140 M. Ts.<br>8,107 Wagons | -do- |

| | | | |
|---|---|---|---|
| 4. Paraffin Wax | 6,000 M. Ts. | 1,576 M. Ts. | Transported by Road |
| 5. Stainless Steel | — | — | This raw material is under direct allotment scheme (through MMTC (Mines & Metals Trading Corporation as per the Import Trade Control Policy). |
| 6. Soda Ash & Caustic Soda | 3,000 M. Ts. | — | The Department recommends the cases to the manufacturers. |
| 7. Cement | 72,000 M. Ts. | 72,000 M. Ts. | |

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) :— ఈ చిన్న తరహా పరిశ్రమలు మూతపడడానికి కారణం ముడి పదార్థాలు లేక పోవడమే కాదు, ప్రధానంగా మార్కెటింగ్ సదుపాయం లేకపోవడం వలన యివి మూత పడుతున్నాయి. అంతేగాక, పెద్ద పరిశ్రమలతో పోటీలో, ధరలలో నిలకడ లేక కూడ మూతపడుతున్నాయి. అందుచేత ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల వారు ఉత్పత్తి చేసే వస్తువులను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ యిచ్చి, తద్వారా సక్రమమైన మార్కెటింగ్ ఫెసిలిటీ కలుగజేసి, యివి మూత పడకుండా చూస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అందుకే, కేంద్ర ప్రభుత్వంవారు, యీ కొత్త సూచనల ప్రకారంగా, కొత్త పథకం ప్రకారంగా డిస్ట్రిక్టు ఇండస్ట్రియల్ సెంటర్స్ అని యిప్పుడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్కీము ఫార్ములేట్ చేసేటప్పుడు మార్కెటింగ్ ఫెసిలిటీని దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. అంతేగాక, యిప్పుడు పని చేస్తున్న ఇండస్ట్రీస్‌కు సంబంధించి కూడా మార్కెటింగ్ ఫెసిలిటీ ఏ విధంగా వున్నదో, ఏ విధంగా అవసరమైన సదుపాయం కలుగజేయాలో పరిశీలించడానికి అయిదారుగురు టీమ్ ఆఫ్ ఆఫీసర్స్ యిప్పుడు యీ డిస్ట్రిక్టు ఇండస్ట్రియల్ సెంటర్స్‌లో వున్నారు. వారు దీని గురించి పరిశీలన చేస్తున్నారు. చిన్న తరహా పరిశ్రమలకు అన్ని విధాలుగాను ప్రోత్సాహం యిచ్చి, మార్కెటింగ్ సదుపాయం కలుగజేయాలన్నదే యీ ప్రభుత్వం యొక్క ఆలోచన.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :—ముడి సరకుల కొరత వలన యీ పరిశ్రమలు మూతపడలేదు అన్నారు మంత్రిగారు. అయితే, టేబుల్‌పై పెట్టిన సమాచారములో ఐరన్ అండ్ స్టీల్‌కు సంబంధించి రిక్వయిర్‌మెంట్ 56,000 మెట్రిక్ టన్నులుంటే, ఎలాట్‌మెంట్ మాత్రం 26,000 మెట్రిక్ టన్నులే ఉంది. అలాగే, సోడా యాష్—కాస్టిక్ సోడా—రిక్వయిర్‌మెంట్ మూడు వేల మెట్రిక్ టన్నులుంటే, ఎలాట్‌మెంట్ మాత్రం ఏమీ లేదు. అలాగే బి.పి. కోక్ 48,000 మెట్రిక్ టన్నులు అవసరమైతే, 16000 మెట్రిక్ టన్నులు మాత్రమే ఎలాట్ చేశారు. అందువలన, యీ విషయం యిందులోనే చాలా స్పష్టంగా వుంది. దీనిని బట్టి ముడి సరకుల కొరత చాలా తీవ్రంగా వున్నదని స్పష్టమవుతున్నది. దీనివలన పరిశ్రమలు మూతపడే పరిస్థితి లేదని మంత్రిగారు ఏ విధంగా చెబుతున్నారో విశదం చేస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—గత సంవత్సరం కంటే యీ సంవత్సరం యీ ఐరన్ అండ్ స్టీలుకు సంబంధించి ఎక్కువ అడగడం జరిగింది. మనం యీ సంవత్సరం 56,000 మె. టన్నులు కావాలని కోరడం జరిగింది. వారు 26,000 మె. టన్నులు మాత్రమే యీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి కేటాయించడం జరిగింది. ఈ క్వార్టరుకు గాను 6,195 మె. టన్నులు కేటాయించడం జరిగింది. మరల ప్రభుత్వం యీ విషయమై అంచనాలు తయారు చేసి, ఎక్కువ కోటా మన రాష్ట్రానికి వచ్చేందుకు ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకెరకల్లు) :—కోటా తక్కువ కావడమే గాక, రైల్వే వాగన్ల కొరత కూడా కనబడుతున్నది వాగన్ల కొరకు వ్రాశామన్నారు. దానికి ఏమని సమాధానం వచ్చింది ? అంతేగాక, యీ ఎలాట్ చేయబడిన కోటానయినా మనం తెచ్చుకోగలిగామా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— రైల్వే వాగన్ల విషయమై విశదీకరించడం జరిగింది. వాగన్లు ఎక్కువ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రిప్లయి గురించి ప్రస్తుతం నావద్ద సమాచారం లేదు. ఎక్కువ వాగన్లు తెప్పించుకొన డానికి, వారిపై వత్తిడి తీసుకువచ్చి, వాగన్ సౌకర్యం కలిగించేందుకు అవసరమైన కృషి చేస్తాము.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :— మంత్రిగారు ముడి సరకుల కొరత వలన యీ పరిశ్రమలు మూతపడకుండా చూడటానికి, మార్కెటింగ్ సదు పాయం చూడటానికి డిస్ట్రిక్టు సెంటర్సు ఏర్పాటు చేశామన్నారు. సంవత్సరం క్రిందటనే గుంటూరులో డిస్ట్రిక్టు ఇంటస్ట్రియల్ సెంటర్ కొరకు నిధులను సేకరించడం జరిగింది. ఇంతవరకు అక్కడ బోర్డు తప్ప మరేమి లేదు. వెంటనే గుంటూరులో డిస్ట్రిక్టు ఇండస్ట్రియల్ సెంటరుని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—11 జిల్లాలలో యీ సెంటర్సు ఉన్నాయి. వీటిని, గత వారం నుంచి, బాగా పని చేయడానికిగాను, అన్నిచోట్ల భవనాలు నిర్మించబడు తున్నాయి. ఇవి ప్రజలకు ఉపయోగపడేటట్లు, చిన్న పరిశ్రమలకు, మిగతా వాటికి ఉపయోగకరంగా వుండేట్లు పని చెయ్యడానికి. స్ట్రీమ్‌లైన్ చెయ్యడానికి అన్ని కార్య క్రమాలూ చురుగ్గా తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—మార్కెటింగ్ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలా దోహదం చేస్తుందని మంత్రిగారు చెప్పారు. పూర్వం ప్రభుత్వం దీ బట్టను గవర్నమెంటు ఆఫీసులలోను, కార్పొరేషన్ బాడీస్‌లలోను. వారికి సప్లయ్ చేసింది. ఆ విధంగా ఖాదీ బట్ట విషయింలో అప్పట్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంది అయితే, గత నాలుగు సంవత్సరాల నుంచి ఖాదీ బట్టను కొనడం లేదు, డ్రెసెస్ కుట్టించియివ్వడం లేదు. ఇటువంటప్పుడు. యింక దీనిని ఎట్లా ఎంకరేజ్ చేస్తు న్నారో అర్థం కావడం లేదు. దీని వలన అరవై వేల కోట్ల ఖాదీ బట్ట యీనాడు నిలిచిపోయి వున్నది. ఇప్పటికయినా, దీనికి సంబంధించి ఆర్డర్సు జారీ చేస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—ఆ ప్రశ్న యిప్పుడు ఉత్పన్నం కాదు. అయిన ప్పటికి గౌ. సభ్యులు చెప్పిన సూచనను పరిశీలింపజేసి. దానికి అవసరమైన కార్య క్రమం ఏమి తీసుకోవాలో ఆలోచిస్తాం.

## Allegations against Some Officers of L.M.B. Nuzvid

14—

*3953-J-Q.—Sarvasri P. Venkata Rao, Nallapareddi Sreenivasulreddi, Srinivasa Rao, Ch. Syamala Rao (Chipurupalli), P. Sreerama Murthy (Amadalavalasa) and K. Bapi Raju (Kaikalur):—Will the

Minister for Cooperation and Small Scale Industries be pleased to state :

(a) whether any petition has been received by Minister for Cooperation from the M.L.A., Nuzvid in the form of allegations against some officers of L.M.B., Nuzvid ;

(b) if so, the particulars of those allegations,

(c) whether they were enquired into,

(d) if so, the results of the same, and

(e) whether it is a fact that the department is vindictive on some officers who were responsible to trace them out ?

సహకారశాఖమంత్రి (శ్రీ ఎన్ అమరనాథరెడ్డి):—

(ఎ) అవునండీ

(బి) ఈ క్రింది ఆరోపణలు చేయబడ్డాయి:—

(1) బ్యాంకు ఉద్యోగులు కొంత మంది అభివృద్ధి కార్యకలాపాలను ఉపే క్షిస్తూ ఒక రాజకీయ పార్టీ మద్దతుతో మేనేజరుపై తిరుగుబాట చేస్తున్నారు.

(2) పూర్వపు యాజమాన్యం ఎట్టి అధికారం పొందకుండా 2 శాత మొత్తాన్ని వసూలు చేస్తుండేది. అర్జీలు దాఖలు చేయడానికి వా కారణం.

(3) కొంతమంది సూపరువైజర్లు మోసంచేసి రైతులనుండి వేల కొల రూపాయలను వసూలు చేశారు.

(4) పూర్వం యాజమాన్యం చేర్చుకొన్న 600 మంది సభ్యులలో సగ కంటే ఎక్కువ మంది దొంగ సంతకాలు చేశారు.

(5) పూర్వపు యాజమాన్యం తమ బంధువులకు, మిత్రులకు లక్ష కొలది రూపాయలు రుణాలుగా ఇచ్చారు.

(6) రుణాలను తిరిగి చెల్లించే స్థితిలో లేని వారికి రుణాలు మంజూర చేయబడ్డాయి.

(సి) అవునండి.

(డి) 1వ ఆరోపణ:—నూజివీడులోని వ్యవసాయ అభివృద్ధి బ్యాంక సిబ్బందిలో రెండు గ్రూపులు ఉన్నట్లు తెలియవచ్చింది. ఒక గ్రూపుకు మాజీ అకౌ టెంటు నాయకుడు, రెండవదానికిబిజినెస్ మేనేజరు నాయకుడు ఈ గ్రూపుల మధ సామరస్యం చేకూర్చడానికి యాజమాన్యం వారు, సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంక

వారు చేసిన ప్రయత్నాలు విఫలమైనందునను, ఋణాలు వసూలు చేయవలసిన అవసరము ఉన్నదని భావించినందునను మేనేజరును బదిలీ చేసి ఆయన స్థానే మరొకరిని నియమించడం జరిగింది. ఇప్పుడు పరిపాలన సవ్యంగానే జరుగుతున్నది.

2వ ఆరోపణ:— పూర్వపు యాజమాన్యం వారు ఎట్టి అధికారం పొందకుండా పై కాలను వసూలు చేసినట్లు నిరూపించే వ్రాతపూర్వక సాక్ష్యాధారంగాని విచారణలో లభ్యమవలేదు 8-40 a.m.

3వ ఆరోపణ:—ఇది సాధారణమైన ఆరోపణ ఈ ఆరోపణకు మద్దతుగా ఎట్టి సాక్ష్యం లభించలేదు.

4వ ఆరోపణ:—1-4-78వ తేదీ నుండి బ్యాంకుకు అంశకాలిక ప్రాతిపదికపై ఒకరిని పర్సన్ ఇన్‌చార్జి గా నియమించడం జరిగింది. 1-1-78 తేదీ నుండి 31-3-78 వరకు 106 మంది సభ్యులను మాత్రమే చేర్చుకోవడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులకు సార్వత్రిక సభ్యత్వము వర్తిస్తున్నందు వల్ల సుమారు 1-4-78 తేదీ దరిమిలా సుమారు 1472 మందిని చేర్చుకోవడం జరిగింది.

5వ ఆరోపణ:—పూర్వపు యాజమాన్యం వారి బంధువులకు కూడా 1960 నుండి రూ. 9,79,640లు మేరకు ఋణాలు ఇవ్వబడ్డాయి. అట్టి ఋణాలను మంజూరు చేయడానికి నిర్దేశించబడిన పద్ధతులకు లోబడి అవి మంజూరు చేయబడ్డాయి.

7వ ఆరోపణ:—ఈ ఆరోపణ అస్పష్టంగా ఉంది. అప్పు తీసుకొనే వారు తమ భూములను తనఖా పెట్టకుండానే వారికి పెట్టి ఋణాలు మంజూరు చేయలేదు.

(ఇ) కాలేదండి.

శ్రీ పి. వెంకటార్రావు (నూజివీడు) :—నేను పెట్టిన ఆరోపణలలో ఒక్క దాని నుంచి కూడా నా నుంచి క్లారిఫికేషను కోరలేదు. ఎవరు వెళ్ళి ఎట్లా ఇంక్వైరి చేస్తారో తెలియదు వారు ఏ సాక్ష్యాలను ఆధారంగా చేసుకుని అటువంటి నిర్ణయానికి వచ్చారో తెలియదు నేను పిటిషను ఇచ్చిన వాణ్ని. నన్ను కన్‌సల్ట్ చేయకుండానే జరిగింది.

If you want to enquire into the allegations, without consulting the person who has given notice, I do not know how, you can enquire. I also do not know how you are going to run these Co-operative Societies and LMBs in this State in this fashion. What is the meaning of conducting an enquiry without giving notice to me about the enquiry? I am the person who made allegations. I must be consulted.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :—మిత్రులు పాలడుగు వెంకటార్రావుగారు నావద్ద అర్జీ యిచ్చారు. వారు మొదట ఇచ్చిన అర్జీ వారి ఎండార్స్‌మెంటుతో లేదు, కాని రెండవ అర్జీ వారు ఎండార్స్ చేసి ఇచ్చారు. 6—11—1978వ తేదీన ఇచ్చారు. అదేరోజున నేను ఎండార్స్‌చేసి సెక్రటేరియట్‌కు పంపాను 7—11—78వ తేదీన డిపార్టుమెంటుకు వెళ్ళింది. సెక్రటేరియటు నుంచి అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు

బ్యాంకుకు 13వ తేదీన పోయింది. వారు విజిలెన్సు సెల్‌కు సంబంధించిన రామరాజు అనే సీనియరు ఆఫీసరును పంపి ఇంక్వైరీ చేయించారు. వారు శాసన సభ్యులను కలుసుకున్నారో లేదో నావద్ద సమాచారం లేదు కాని ఆ ఆరోపణలలో ఎట్టి ఆధారం లేదని ప్రిలిమినరీ రిపోర్టు ఇచ్చారు ఇంకా ఆధారం ఉందని గౌరవ సభ్యుడు శాసన సభలో చెప్పినట్లయితే ఇంకా మంచి వారిని పంపి, ఇంకా పెద్ద అధికారిని పంపి, విచారణ చేయించడానికి ఎట్టి అభ్యంతరం లేదు.

శ్రీ పి. వెంకటాత్రివు:—నేను ఆరు ఆరోపణలతో ఇచ్చాను. డిపార్టుమెంటు, కలెక్టరు, అధికారులు ఏ రకంగా చేసింది చెప్పాను వారు మీ బ్యాంకులనుంచే తీసుకున్న డబ్బు ఉంది. నేను పిటిషను ఇచ్చిన వాణ్ని ఐనప్పటికీ నాకు సంబంధం లేకుండా ఎవరో విజిలెన్స్ ఆఫీసరును అక్కడకు పంపితే, ఈ సభలో చెప్పిన తరువాత కూడా ఆ విధంగా చేస్తే ఏమి అనుకోవాలి? What importance you have given to my allegations? I am here to prove my allegations కొన్ని వందల మంది వద్ద డబ్బు తీసుకుని లోన్సు ఇప్పిస్తామని ఐదు సంవత్సరాలుగా ఏడిపిస్తున్నారు. ఈ ఎలిగేషను నిజమో కాదో చెప్పడానికి తయారుగా ఉన్నారు. I want to ask you whether you want to protect the Department?

శ్రీ ఎన్ అమరనాథరెడ్డి:—ఇవన్నీ శ్రీ పి. వెంకటాత్రివు ఐదు సంవత్సరాలుగా ఉన్న పాలక వర్గం మీద చేసిన ఆరోపణలు. ఇప్పుడున్న అధికారుల మీద చేసిన ఆరోపణలు కావు. అప్పుడున్న నాన్-అఫీషియల్ బాడీ మీద వచ్చిన ఆరోపణలు ప్రిలిమినరీ రిపోర్టు బట్టి నేను చెప్పగలుగుతున్నది ఇది. I am not going to protect anybody. If you want more information, I will appoint a Senior Officer of the Department as Enquiry Officer.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట):—ఇందులో ఒక పాలసీ మాటర్ ఇన్‌వాల్వ్ ఐనది ఎవరైనా ఏవైనా ఆరోపణలు చేసినప్పుడు వాటిపై విచారణ జరిపేటప్పుడు, ఎవరైతే ఆరోపణలు చేసారు వారు వాటిని రుజువు చేసుకునే అవకాశం కలిగించే పద్ధతిలో విచారణ జరుగుతుందా లేదా అనే పాయింటు ఇందులో ఉంది. మంత్రి గారు చెబుతూ మా సంబంధం లేదనలేదు కాని ఏదో ఐదు సంవత్సరాల క్రితం సంగతి అన్నారు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—నేను అట్లా అనలేదు అక్కడ అధికారులు ఏదో తీసుకున్నారు అనే అభిప్రాయం వస్తుందనే ఉద్దేశంతో ఐదు సంవత్సరాల క్రితం సంగతి అన్నాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య;—అప్పుడు రెండు పర్సెంటు వసూలు చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐదు పర్సెంటు వసూలు చేస్తున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న:—రెండు పర్సెంటైనా ఐదు పర్సెంటైనా ఒక ఆరోపణ మీద విచారణ జరిగేటప్పుడు ఆరోపణ ఎవరైతే చేసారో వారికి నోటీసు ఇచ్చి ఆ ఆరోపణను రుజువు చేసుకునే అవకాశం కల్పించే పద్ధతిని అనుసరిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు, అది మంచి సంప్రదాయం. ఇందులో ఆ సాంప్రదాయం అవలంబించ లేదు. మరొక సీనియరు ఆఫీసరును పంపి పిటిషను పెట్టిన మిత్రుడు పాలడుగు వెంకటారావుగారితో చర్చించి విచారణ జరిపించే ఏర్పాటు చేస్తాను.

శ్రీ పి. వెంకటారావు :—ఈ ప్రభుత్వం రెండు పర్సెంటు వసూలు చేసిందని నేను అనలేదు. అంతకు ముందు వసూలు చేసారు. అప్పుడుండే సూపర్వైజరుకు అందులో పాత్ర ఉంది. ఆయన వసూలు చేస్తూనే ఉన్నారు. ఆయనపై ఆరోపణలు చేస్తే ఇంతవరకు సస్పెండ్ చేయలేదు. Why you have not suspended that man? Enquiry by your Vigilence Cell which is in the Department is of no use. It has no value or regard. ఇదేమీ ఎస్. బి. సి. ఐ. డి. వంటిది కాదు. డిపార్టుమెంటులో పెట్టుకున్నది. You kindly see that S.B., C. I. D. people are appointed to deal with the matter.

Sri N. Amarnatha Reddy :— I have no objection to appoint Additional Registrar of Cooperative Societies Department to inquire into the matter.

Sri P. Venkata Rao :—I have no respect and belief in this higher and superior officer. You appoint a third party as enquiry officer in this matter.

Sri N. Amarnatha Reddy :—I got respect on the Department and I am going to appoint only the Additional Registrar of the Cooperative Department to enquire into the matter.

శ్రీ పి. సుబ్బయ్య :— ఇదేమీ క్రొత్త విషయం కాదు. శాసనసభలో చాలాసార్లు వచ్చినదే. పోలీసు అధికారులకు పంపిన పిటిషన్లు నేరుగా ఆ అధికారికే ఇంక్వైరీకై పంపుతూంటారు ఎవరు పిటిషను పెట్టారో వారిని ఇంక్వైరీ జరిగినట్లు చెబుతుంటారు. ఇది చాలాసార్లు వచ్చింది. ఇదివరలోనే నిర్దుష్టమైన నిర్ణయం తీసుకున్నారు. ఎవరు అర్జీపెట్టారో ఆ అర్జీదారుని ఖచ్చితంగా ఇంక్వైరీ చేయాలి. లేకపోతే అది ఇంక్వైరీ కానే కాదని చెప్పబడింది. వారికి తెలియకనో, లేదా తెలిసి తెలియనట్లు నటించడం వల్లనో ఈ ఇంక్వైరీ సరిగా జరగలేదు. రిజిస్ట్రారునే వేయండి, ఎడిషనల్ ఎందుకు? సి.ఐ.డి. కి పంపండి, రెండు పర్సెంటు చొప్పున వసూలు చేసారంటే లక్షల కొలది చేరిన ప్రజా ద్రవ్యం ఇది. మిస్‌యూజ్ ఐనది, సీరియస్ ఇంక్వైరీ చేసి సాక్ష్యాలను విని రిపోర్టు ఇవ్వాలి. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—వెళ్లిన వారు అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్యాంకు విజిలెన్సు ఆఫీసరు. వారి మీద నమ్మకంలేదని చెప్పినప్పుడు డిపార్టుమెంటు నుంచి ఎడిషనల్ రిజిస్ట్రారును – జాయింటు రిజిస్ట్రారని కూడా అనలేదు – పంపి విచారణ చేయిస్తాను అన్నాను. సాంప్రదాయం విషయంలో ప్రతిపక్ష నాయకులు చెప్పింది అవసరమే. ఎవరు పిటిషను ఇచ్చారో వారి అభిప్రాయం తెలుసుకోడం అవసరం. ఎడిషనల్ రిజిస్ట్రారు చేత ఇంక్వైరీ చేయించిన తరువాత రిపోర్టును సభ ముందు పెట్టడానికి కూడా నాకు అభ్యంతరం లేదు.

8-50 a .m. శ్రీ శ్రీనివాసరావు (బన్సవాడ) :— ప్రశ్నలోని 'ఇ'కి సమాధానం చెప్ప లేదు ఇందులో మిస్ అప్రొప్రియేషన్, కరప్షన్ ఛార్జెస్ వున్నాయి. ఎంక్వయిరీ చేయిస్తామంటున్నారు. క్రైం బ్రాంచి లేక ఎ.సి.బి. చేత ఎంక్వయిరీ చేయించ డానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :— వారిని ప్రాసిక్యూట్ చేయించడానికి కూడ నాకు అభ్యంతరం లేదు.

I am prepared to do anything. I am prepared to hand ove the matter to C.B. C.I.D. ఇంపార్షియల్‌గా ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధ ముగా వున్నాను. 'ఇ'కి సమాధానం కాలేదని చెప్పాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—లంచము అనేది మనము పుట్టకపూర్వ మునుంచి వున్నదే నేను పర్యటించేటపుడు అనేకమంది అధికారులు లంచాలు తీసు కునే మాట వాస్తవమే అని చెప్పారు. వీరిని సస్పెండ్ చేయి అని కోరను కాని భవిష్యత్తులో లంచాలు తీసుకోనకుండా వుండే పద్ధతి రావాలి. అటువంటి చర్య తీసుకొంటారా ?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :— ఇందుగలడందులేడని సమాజములో ఈ లంచగొండితనము అంతటా వుంది. ప్రజలు దీనికి బాధ్యులు కావాలి. తీసుకున్న అధికారులను శిక్షించాలి. అటువంటి అధికారుల దగ్గరకు పోకుండా చేసే బాధ్యత ప్రజలమీద వుంది.

Mr. Speaker :—The issue is very simple. When a member of the House had put in a petition alleging something, is it not incumbent on the officer enquiring into the matter to approach the M L.A concerned and ask him to substantiate the allegation ?

Sri N Amaranatha Reddy :—There are two petitions. One is endorsed by Hon'ble Member Sri Paladugu Venkata Rao

మిస్టర్ స్పీకర్ :—ఎవరో యిచ్చిన పిటిషన్ కాదు. యం.యల్.ఎ. గారు స్వయంగా తమకు యిచ్చిన పిటిషన్. ఆఫీసర్ పోయి ఎలిగేషన్స్‌ని విచారించే టపుడు పిటిషన్ యిచ్చిన వారిని కూడ అడగవలసిన బాధ్యత వుంది కదా.

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—ఆ బాధ్యత వుంది. దానిని సరిగా చేసేటట్లు చేస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ఇంత బాధ్యత గల పనిని నిర్వ హించడములో నిర్లక్ష్యము చేసిన ఆఫీసర్ మీద చర్య తీసుకుంటారా?

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—పరిశీలన చేయిస్తాను.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :—ఇంత క్రితము 6, 7 నెలల క్రితము వరకు వున్న బిజినెస్ మేనేజరు టైములో చాలా అక్రమాలు, అవినీతి కార్యక్రమాలు జరిగినట్లు ఎలిగేషన్స్ వున్నాయి. అడిషనల్ రిజిస్ట్రార్ చేత వారిపైన కూడా ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—అన్నీ ఎంక్వయిరీ చేయిస్తాను.

## Protected Water Supply Scheme for Vuyyur Gram Panchayat

15—

*3945-N. Q.—Sarvasri V. Sobhanadeeswara Rao and K. B. Siddaiah (Puttur) :—Will the Minister for Panchayati Raj Roads and Buildings be pleased to state :

(a) whether there is a proposal before the Government regarding protected water supply scheme for Vuyyuru Gram Panchayat in Krishna District, costing about Rs. 15 lakhs ; and

(b) when it will be implemented ?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ యం. బాగారెడ్డి) :—(ఎ) అవునండీ.

(బి) ఈ పథకం పరిపాలక మంజూరు అయిన తరువాత అమలు జరుగుతుంది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది ఈ స్కీముకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వబడింది. ఈ వర్క్ చెక్ అప్ చేయాలని సి.ఇ.కి ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వబడినాయి.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :—దాదాపు 22 వేల జనాభా వుంది. చాలా యిబ్బంది పడుతున్నారు. టాప్స్ దగ్గర తగాదాలు వస్తున్నాయి. యిప్పుడు శాంక్షన్ చేశామన్నారు. 5 లక్షల 33 వేల రూపాయలు కంట్రిబ్యూషన్ కట్టడానికి పంచాయతీ సిద్ధముగా వుంది. కాని మెయింట్‌నేన్స్ కోసమని ఇంటిపన్నుమీద 25 శాతము అదనముగా వసూలు చేయాలని పంచాయతీని అడిగారు. టాప్ తీసుకొనడానికి ప్రతివారు రు. 500/లు కట్టుతున్నారు. అందువల్ల ఈ 25 శాతము అనేదానిని ఉపసంహరించుకొని వెంటనే ఈ స్కీమును వెంటనే నిర్మాణం చేయించడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—వారిచ్చిన సూచన పరిశీలన చేయిస్తాను. పంచాయతీ కట్టదలచిన కంట్రిబ్యూషన్ తొందరగా కట్టిస్తే ఈ స్కీము తొందరగా అమలులోకి వస్తుంది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—ప్రతివారు రు. 500/లు కట్టడానికి సిద్ధముగా ఉన్నారు. ఇంటిపన్నుమీద 25 శాతము మెయింటెనెన్స్ కోసము వసూలుచేయాలనేది విత్‌డ్రా చేయాలి.

శ్రీ యం. బాగారెడ్డి :—ప్రభుత్వానికి కట్టవలసిన కంట్రిబ్యూషను ఏ విధంగా పంచాయతీ కలెక్ట్ చేస్తుందనే దానిలో ప్రభుత్వానికి అభ్యంతరం వుండకూడదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—కంట్రిబ్యూషన్ 5 లక్షల 33 వేలు కట్టడానికి పంచాయతీ సిద్ధముగా వుంది మెయింటెనెన్స్ కోసమని చెప్పే 25 శాతము అదనముగా వసూలుచేసేది ఉపసహరించుకొని వెంటనే క్లియరెన్స్ యిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—ఆలోచిస్తాం.

శ్రీ వి. రంగారావు (బందరు) :—రు. 500/లు కడుతున్నాము. 25 శాతము అదనముగా కూడ కట్టాలనడం అన్యాయం. దానిని ఉపసంహరించుకుంటారా ?

(జవాబు లేదు)

## Reservation Quota for S.Cs and S-Ts in coming Panchayati Raj Elections

16—

*3951 (Q)—Sri B. Sammaiah (Parkal):—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that population statistics of 1971 in case of SCs and statistics of 1979 in case of STs is going to be taken into consideration for deciding the reservation quota for SCs and STs in the coming Panchayati Raj elections; and

(b) if so, the action that the Government propose to take in this regard to equalise the criterian for deciding reservation for SCs and STs?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :—

(ఎ) తెలంగాణా ప్రాంతంలోని లంబాడీలు, యానాదులు, యెరుకులవాళ్ళను ఇటీవలె షెడ్యూలు తెగలుగా ప్రకటించడం జరిగింది ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీల చట్టం క్రింద షెడ్యూలు తెగల వారికి రిజర్వు చేయవలసిన సీట్లను నిర్ణయించేందుకు 1971 నాటి వీరి జనాభా లెక్కలను కూడ లెక్కలలోకి తీసుకోవలసి ఉంటుంది. అయితే, 1971 జనాభా లెక్కలలో వీరి వివరాలు విడివిడిగా చూపలేదు, అందుచేత వీరి జనాభా లెక్కలు ప్రత్యేకంగా సేకరించేందుకు ప్రభుత్వం, 1978 ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీలు (తెలంగాణా ప్రాంతంలోని షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు వారి ఉమ్మడి జనాభా లెక్కల సేకరణ) నియమావళిని జారీ చేసింది. ఈ నియమావళిని బట్టి గ్రామాధికారులు ఆయా గ్రామాలలో ఉన్న షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల జనాభా లెక్కలను తయారుచేసి వాటి వివరాలు నిర్దేశించబడిన అధికార వర్గాలకు అందజేయవలసి ఉంటుంది. వారు, 1971 జనాభా లెక్కల ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలోగల షెడ్యూలు తెగల వారి జనాభా సంఖ్య వివరాలు తెలుసుకొని వీటికి ఇప్పటి జనాభా లెక్కలలో తేలిన లంబాడీలు, యానాదులు, యెరుకల వారి జనాభా సంఖ్యను కలిపి, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీలోను ఉన్న షెడ్యూలు తెగల జనాభాను నిర్ణయిస్తారు. 1971లో వున్న షెడ్యూలు కులాల జనాభా సంఖ్యకు ఇప్పుడు సేకరించిన షెడ్యూలు తెగల జనాభాతో కలిపి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారి ఉమ్మడి జనాభా సంఖ్యను నిర్ణయిస్తారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే తెలంగాణా ప్రాంతంలోని మూడు కులాల వారిని షెడ్యూలు తెగలుగా ప్రకటించినందువల్ల ఏర్పడిన ప్రత్యేక సమస్యను పరిష్కరించడానికి ఇది ఒక్కటే ఆచరణ యోగ్యమైన మార్గంగా పరిగణించబడింది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. సంబంధించిన శాసనంలో నిర్ణయించిన శాతాల ప్రకారం రిజర్వేషన్లు చేయబడతాయి.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :—1971 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కాస్ట్ వారికి 15 పర్సంటు, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌వారికి 5 పర్సంటు రిజర్వేషన్ అని అన్ని రంగాలకూ ఇవ్వబడింది. అయితే రెండు సంవత్సరాల క్రితం తెలంగాణా ప్రాంతంలో లంబాడిలను, ఎరుకులను, ఏనాదులను షెడ్యూల్ ట్రైబ్స్ క్రింద చేర్చడం జరిగింది. వారిని కలపడం వల్ల షెడ్యూల్డ్ ట్రైబ్స్ జనాభా పెరిగింది కనుక ఇంతకుముందు వున్న 5 పర్సంటు రిజర్వేషన్ గాక దానికి పెంచే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ? అలాగే 1978 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డు కులాల జనాభా సంఖ్య కూడా పెరిగింది కనుక వారి పర్సంటేజ్ రిజర్వేషన్ 15 నుండి పెంచటానికి ఆలోచిస్తారా ? 9-00 a.m.

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇదివరలో ఆంధ్ర ప్రాంతములో లంబాడి, ఎరుకల, ఏనాదులను షెడ్యూల్డ్ ట్రైబ్స్ క్రింద పరిగణించి, తెలంగాణాలో మాత్రం బ్యాక్‌వర్డు క్లాస్‌గా గుర్తించారు. తరువాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలోని లంబాడీ, ఎరుకల, ఏనాదులను కూడా షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో చేర్చాలని నిర్ణయం తీసుకున్నది. తెలంగాణా ప్రాంతంలో వీరికి సంబంధించి ప్రత్యేకంగా సెన్సెస్ లేవు. గ్రామ పంచాయతీలకు సంబంధించి వారి సెన్సెస్ ప్రత్యేకంగా లేదు కనుక సెపరేట్‌గా చేయవలసివచ్చిందికాని రిజర్వేషన్స్ పర్సంటేజ్‌కి సంబంధం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) : 1977 జనాభా లెక్కల బట్టి చూస్తున్నందువల్ల ఇప్పుడు వారికి నష్టం జరుగుతున్నది. పంచాయితీ ఎన్నికల కోసం ఓటర్సు లిస్టు తయారు చేశారు కనుక ప్రస్తుతం వారి జనాభా సంఖ్యను బట్టి చేస్తే వారికి న్యాయం కలుగుతుంది కనుక దానిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు ఆలోచిస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇది లాభనష్టాలకు సంబంధించింది కాదు. వారికి సెపరేట్ సెన్సెస్ లేనందువల్ల వారికి సీట్స్ కేటాయించడానికి బేసిస్ లేనందువల్ల ఎన్యుమరేషన్ చేయవలసివచ్చింది కాని దానివల్ల పర్సంటేజ్ ఆఫ్ రిజర్వేషన్ పెరిగేది లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—ఇప్పుడు ఓటర్స్ లిస్టు తయారు చేశారు. 71 జనాభా లెక్కల ప్రకారం అయితే వార్కి నష్టం కలుగుతున్నది. చట్టంలోవున్న రిజర్వేషన్ ప్రకారం చేస్తే వారికి న్యాయం కలుగుతుంది కనుక దాని గురించి ఆలోచిస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—దీనివల్ల ఎవరికీ నష్టం జరగదు, ఎ, అనే గ్రామానికి వుండే రిజర్వేషన్ సీటు బి, గ్రామానికి కావచ్చు. అంతేకాని 15 పర్సంటు ఎస్.సి., 5 పర్సంటు ఎస్.టి.లో మార్పు రాదు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :—యాక్టులో 5 పర్సంటు ఎస్.టి. లకు రిజర్వేషన్ చేయబడింది. షెడ్యూల్డ్ ఏరియాస్‌లో The tribal blocks themselves come to more than 5%. అందుచేత తెలంగాణాలో లంబాడీలు, ఎరుకలు,

ఏనాడులు అదనంగా చేర్చబడినందువల్ల ప్రత్యేకంగా కేటాయించిన బ్లాకులలో వారి రిప్రజెంటేషన్ రావడానికి ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—రిజర్వేషన్ కొరకు ట్రైబ్స్ సీటును యూనిట్‌గా తీసుకున్నాము. యాక్టులోనే నిర్ణయం తీసుకున్నాము. ఒక గ్రామ పంచాయతి సీటు రిజర్వ్ చేసినప్పుడు అక్కడ మొత్తం ఎస్.సి., ఎస్.టి లు కలసి 25 మంది కంటే తక్కువగా వున్నప్పుడు ఎవరు ఎక్కువగా ఉంటే వారికి రిజర్వ్ చేయాలని ఉంది.

శ్రీ డి. నరసయ్య (ఆసిఫాబాద్) :—మంత్రిగారు జనాభా పెరిగినా రిజర్వేషన్ పెరగదు అంటున్నారు. జనాభా పెరిగింది కాబట్టి రిజర్వేషన్ పెంచబడుతుందని యాక్టులో వుంది....

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇది ఇదివరకు నిర్ణయించాము. వచ్చే ఎన్నికలలో పెరిగితే అప్పుడు చూస్తాము.

శ్రీ సిహెచ్. కాశయ్య (కొత్తగూడెం) :—జనాభా లెక్కలు 71 లో తీసుకోబడ్డాయి. ఇక 1981 వరకూ జరగవు. 81 లో జనాభా లెక్కలు అయ్యేవరకూ ఎన్నికలు ప్రభుత్వం జరపదు అనే మాట ప్రచారంలో ఉంది. అది నిజమా?

Mr. Speaker :—This is not relevent to the question.

శ్రీ సిహెచ్. కాశయ్య:—అధికారం వుంది కనుక ఇష్టం వచ్చినట్లు పోస్టుపోన్ చేయడం....

శ్రీ ఎం. బాగారెడ్డి :—కాశయ్యగారు చెప్పింది నిరాధారం.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట):—రిలవెంట్ అవునో కాదో తమరు యీ దృష్టితో పరిశీలించండి. 5 పర్సెంటు రిజర్వేషన్ ఇచ్చామన్నారు, 5 పర్సెంటు రిజర్వేషన్ పంచాయితీలలో 1981 సంవత్సరం ముందుగా వస్తుందా రాదా, అది చెప్పండి.

Mr. Speaker :—I am sorry. Even this question also is irrelevant.

Selling of 'Special Darshan Tickets' by T. T. D. Office

17—

*3944-(C)-Q.—Sarvasri A. Easwara Reddedy (Tirupathi) and B. R. Doraswamy Naidu (Kuppam) ;—Will the Minister for Endowments and Municipal Administration be pleased to state :

(a) the number of Special Darshan Tickets, that are being sold by Tirumala Tirupathi Devasthanam Office, per day ; and

(b) the charge for each 'Special Darshan'?

దేవాదాయ, మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి (శ్రీ పి. వి. చౌదరి) :—(ఎ) తిరుమల తిరుపతి దేవస్థానం వారు 1978 లో సగటున రోజుకు 745 ప్రత్యేక దర్శన టిక్కెట్లు అమ్మారు.

(బి) రూ. 25/- లు.

శ్రీ ఏ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :—దేవుని దగ్గర అందరూ సమానులే. దేవస్థానాన్ని కమర్షియల్ ఆర్గనైజేషన్ చేసి 25 రూపాయలు తీసుకోవడం బాగా లేదు. పూర్వం పోప్‌పాల్ పాపపరిహార పత్రాలు అని ఇంత డబ్బు అని తీసుకుని పత్రాలు ఇస్తే మోక్షం వస్తుందని చెప్పేవాడు. అట్లా ఈ 25 రూపాయలు వసూలుచేయడం బాగాలేదు కనుక దానిని పునరాలోచించి తీసివేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—గౌరవసభ్యులు ఈశ్వరరెడ్డిగారికి తెలియని విషయం కాదు. ప్రతిదినం 20, 30 వేలమంది యాత్రికులు వస్తూవుంటారు. దర్శనం కోసం 6, 7 గంటలు పడుతున్నప్పుడు 25 రూపాయలు చెల్లించేవారికి గంటలోపల దర్శనం చేసుకునే అవకాశం ఏర్పాటు చేయబడింది. ఇప్పుడు దేవాలయం ఆదాయం 14 కోట్లకు దాటింది. అందుకే మనం ఆదాయమును ఆశించవలసిన అవసరం లేదు, అది కమర్షియల్‌గా ఆలోచించవలసిన అవసరం లేదు. కొంతమంది 6, 7 గంటలు క్యూలో కాచుకొనే సందర్భం ఉండడంవల్ల ఈ ఏర్పాటు చేయబడిందని మనవి చేస్తున్నాను. 9-10 a.m.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—వి.ఐ.పిసుకు స్పెషల్ దర్శనం అనే పేరుతో అక్కడ ఒక ఆఫీసరును నియమించారు. ఆయన పేరు కృష్ణస్వామి. వారు టికెట్టు కొనుక్కోకుండానే స్పెషల్ దర్శనం జరిగిపోతున్నది. ఇన్‌ఫ్లూయన్సు లేని యాత్రికులు మాత్రం 25 రూపాయలు పెట్టి స్పెషల్ దర్శనం కోసం క్యూలో చేరుతున్నారు. అక్కడ కమర్షియల్‌గా జరిగిపోతున్నదని పెద్ద అలజడి ఉన్నది. అక్కడ అటువంటి అలజడి లేకుండా ఉండేట్లు చేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—ఈ అసెంబ్లీలో ఈ సమావేశంలోనే తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి ఒక చట్టం తెచ్చే పరిస్థితి ఉంది. అప్పుడు గౌరవసభ్యులు చెప్పే సలహాలను గురించి ఆలోచించడానికి వీలుంటుంది. ఇన్‌ఫ్లూయన్సు లేనివారు క్యూలో చేరుతున్నారని, వి ఐ పీసు టికెట్టు లేకుండా దర్శనం చేసుకొంటున్నారని ఇప్పుడు గౌరవ సభ్యులు అంటున్నారు. దానిని రిస్ట్రిక్టు చేయుటకు ప్రయత్నిస్తాము.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—7 గంటలు క్యూలో నిలబడి దర్శనం చేసుకున్నవారికి ఎక్కువ పుణ్యం వస్తుందని, 25 రూపాయలు ఇచ్చి దర్శనం చేసుకునే వారికి చాలా తక్కువ పుణ్యం వస్తుందని, వి.ఐ పీలుగా—ఈ ఇబ్బంది ఏమీ లేకుండా వెళ్ళి దర్శనం చేసుకున్నవారికి ఏమీ పుణ్యం రాదని దేవుడు వచ్చి మంత్రిగారికి కలలో ఏమైనా చెప్పాడా ?

మిస్టరు స్పీకరు :—ఇప్పుడు సుందరయ్యగారికి దేవుని మీద భక్తి వచ్చిందే

శ్రీ పి. సన్యాసినాయుడు (యలమంచిలి) :—ఇప్పుడు 25 రూపాయలతో స్పెషల్ దర్శనం చేసుకొంటున్నారు. అది ధనవంతుల సదుపాయం కోసం చేసినదా లేక పేదవారి సదుపాయం కోసం చేసినదా ? పేదవారికి ఆ రేటు తగ్గించే పరిస్థితి ఏమైనా ఉందా ?

శ్రీ పి. వి. చౌదరి : – అందులో వివక్షత లేదు. ఈ విధంగా గడచిన సంవత్సరం 60 లక్షల రూపాయలపైన వచ్చింది. ఆ డబ్బును ఏ విధంగా సద్వినియోగం చేస్తామనేదానికి ఇప్పుడు నేను చెప్పిన వివరాలే చెప్పవలసి ఉంటుంది.

World Bank Assistance for Implementation of Drainage and Protected Water Supply Schemes in Municipalities

18—

*4425 Q.—Sri D. Narsaiah:—Will the Minister for Endowments and Municipal Administration be pleased to state :

(a) whether there is a proposal with the Government to set up a Board to implement drainage and protected water supply schemes in Municipalities with the assistance of World Bank; and

(b) if so, the stage at which the matter stands now?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ పి. వి. చౌదరి) —(ఎ), (బి) భారతదేశ పరిపాలనా సిబ్బంది కళాశాల, నీటి సరఫరా, మురుగు పారుదల వ్యవహారాల గురించి బోర్డుతో సహా సంస్థాపరమైన ఏర్పాట్లకు ప్రత్యామ్నాయంగా ఇతర సావకాశాల గురించి పరిశీలించింది. వారి నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ డి. నరసయ్య :—ప్రపంచ బ్యాంకు సహాయంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అయితే ఒక్కొక్క మునిసిపాలిటీకి ఏ విధంగా బడ్జెటు నిర్ణయిస్తారు ? అది ఎప్పుడు ప్రారంభిస్తారు ?

శ్రీ పి. వి. చౌదరి :—ప్రపంచ బ్యాంకు నిధులు సేకరించి అన్ని మునిసిపాలిటీలకు కావలసినంత సహాయం ఏవిధంగా అందించగలమని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా వారు స్టడీచేసి ఇప్పుడు ప్రిలిమినరీ రిపోర్టు అందించారు. అది మన స్టేట్ అధికారులతో సంప్రదించిన తరువాత పూర్తి అవుతుంది. ఆ తరువాత ఏ ఏ మునిసిపాలిటీలకు ఏవిధంగా చేయాలనే ఆలోచన చేస్తాము.

Supply of X-Ray Units to the Primary Health Centres

19—

*3040 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaraopet) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether all the Hospitals in the State are having X-Ray Units ;

(b) whether there is any proposal to give X-Ray Units to the Primary Health Centres ; and

(c) if not, the reasons therefor ?

ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—

(ఎ) అవునండీ. అన్ని బోధనా ఆసుపత్రులు, జిల్లా కేంద్ర ఆసుపత్రులు, 30 అంతకన్నా ఎక్కువ పడకలు గల కొన్ని తాలూకా కేంద్ర ఆసుపత్రిలలో ఎక్సరే యూనిట్లున్నాయి.

(బి) లేదండీ. 30 పడకలు గల ఆసుపత్రులుగా మార్చబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎక్సరే యూనిట్లు ఉన్నాయి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. వెంకటకృష్ణారెడ్డి:—అన్ని హాస్పిటల్సులోను ఎక్స్‌రే యూనిట్సు ఉన్నాయని మంత్రిగారు చెబుతున్నారు: మంచిదే. కాని అవి చాలాచోట్ల పనిచేయడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మీరు కనీసం మొబైల్ ఎక్సరే యూనిట్సు అయినా పెట్టకపోతే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజల ఆరోగ్యం సక్రమంగా ఉండే స్థితి ఉండదు. ఆ గ్రమీణ ప్రజలు పట్టణాలకు రావడం, అక్కడి డాక్టర్సు వారిని బయట ఎక్స్‌రేలు తీనుకోమని చెప్పడం జరుగుతున్నది: ఆ విధంగా ప్రజలు నష్టపోతున్నారు. కాబట్టి 2, 3 కోట్ల రూపాయలతో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొబైల్ ఎక్స్‌రే యూనిట్సును పెడితే బాగుంటుంది. అది మీరు ఏమైనా చేస్తారా ?

శ్రీ ఎ. మదనమోహన్ :— ఎక్కడెక్కడ ఎక్సరే యూనిట్సు పనిచేయడం లేదో చూసి అవి పని చేసేట్లు చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది, మేము ఆ బాధ్యతను తప్పకుండా నిర్వహిస్తామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహా బాగుంది, గ్రామీణ ప్రాంతాలలో రూరల్ మెడికల్ కేర్‌లో ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకొంటున్నది. వారు చెప్పిన సలహాను ప్రభుత్వం పరిశీలిస్తుంది. 1, 2, 3 కోట్ల రూపాయలు అనే ప్రశ్న కాదు. Sir, depending upon the resources, Government would certainly consider. ఒక మొబైల్ ఎక్సరే యూనిటు కావాలంటే ఒక లక్షరూపాయలు కావాలి వాటిని తెప్పించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుంది. బిల్డింగ్సు మొదలైన సందర్భాలలో మాచింగు గ్రాంటుగా ఏ విధంగా చేస్తున్నామో ఆ విధంగా అప్పటి లోకల్ పీపుల్‌ను ఇన్‌వాల్వు చేసి చేస్తే బాగా ఉంటుంది. గౌరవ సభ్యులందరూ దీనితో సహకరించాలని మనవి చేస్తున్నాను: ఇది చాలా అవసరం. ప్రభుత్వం ఈ విషయం పరిశీలిస్తుంది.

శ్రీ కె. వెంకట కృష్ణారెడ్డి :— నర్సరావుపేట హాస్పిటలులో ఎక్స్‌రే 9-20 a. m.
యూనిట్ చెడిపోయింది, అది 30 పడకల హాస్పిటలు ఆ ఎక్స్‌రే యూనిట్ మార్చడంగాని, బాగుచేయించడంగాని చేయిస్తారా? అటువంటి ప్రతిపాదన ఉన్నదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—చెడిపోయి ఉన్నట్లయితే తప్పకుండా సరిచేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :—ప్రతి తాలూకాలోను ఎక్స్‌రే యూనిట్స్ ఉన్నాయి అన్నారు. కాని మా జగ్గయ్యపేట నందిగామ తాలూకాలలో లేవు. అక్కడ కూడా ఎక్స్‌రే యూనిట్స్ పెట్టించే ఏర్పాటు చేయిస్తారా ?

Sri A. Madan Mohan :—Sir, I made myself very clear. I said : In such of those Taluka Headquarter Hospitals, wherein 30 beds are available, the X-ray plant is there." About Jaggayyapeta and Nandigama Hospitals, the Government is also prepared to cover in the near future.

## NON-COLLECTION OF ELECTRICITY CONSUMPTION CHARGES FROM CONSUMERS

20—

*4374 Q.-Sri B.R. Doraswamy Naidu — Will the Minister for Finance and Power be pleased to state :

(a) whether it is a fact that huge amounts towards electricity consumption stand uncollected from bulk consumers :

(b) if so, total amount that remained un-collected and the reasons for accumulation of such huge arrears ; and

(c) the steps taken by the Government to collect the same ?

(శ్రీ) జి. రాజారామ్ :—సమాధానము సభా సమక్షమున ఉంచబడినది.

### Answer Placed on the Table

(a) and (b) There are 31 cases involving a sum of more than Rs. 1 lakh each, amounting to Rs. 317.48 lakhs outstanding. Out of this a sum of Rs. 166 43 lakhs in 9 cases, is pending realisation, due to stay orders issued by the Court, as the parties challenged the claims Three cases involving Rs. 117.63 lakhs are under correspondence with the Andhra Pradesh State Electricity Board, as the perties who disputed the claims are (1) a Central Government Company, (2) a State Government Undertaking, and (3) a State Joint Sector Undertaking. Two cases involving Rs. 3.35 lakhs, pertain to sick textile mills, taken over by Government of India and so the claims are to be settled by the competent authority in terms of the Act. The remaining cases are at various stages of realisation.

(c) Of the 31 cases, 9 involving Rs 166 43 lakhs, are under stay orders of the Court and the cases are being pursued. In three cases involving Rs. 117.83 laks, the matter is in correspondence between the State Government and the Andhra Pradesh State Electricity Board. In respect of the sick textile mills, claims to the extent of Rs. 3.35 lakhs, have been preferred with the Assistant Commissioner claims, at Bangalore. In one case involving Rs. 2.08 lakhs, the consumer has been permitted to pay the arrears in instalments. In 16 cases services have already been disconnected which involve Rs, 27.99 lakhs dues Of these 16 cases, suits for realisation have been filed in ' cases involving Rs. 9.63 lakhs, in four cases involving Rs 935 lakhs property particulars are being ascertained to file suits in Civil Court and in the remaining 5 cases involving Rs. 9.01 lakhs, preliminary proceedings for realisation have been initiated as to filing suits.

2. A Statement containing full particulars of each case given below:

| Sl. No. | Name of Consumer and place. | Period | Amount of arrears Rs. in lakhs. | Date of Discon-nection | Whether pending in Court. | REMARKS |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | 7 |
| | DISCONNECTED SERVICES : | | | | | |
| 1. | Goldwyn Trades, Vizianagaram. | 9/75 to 11/77 | 1.35 | 2-8-74 | Court | Consumer filed writ in A.P. High Court against the levy of M.M. charges during disconnection. Court directed the consumer to pay Rs. 0.40 lakh before 28-11-78. But the consumer failed to pay the amount Legal Adviser was advised to move the Court in the matter. |
| 2. | M/s. Ex-Servicemen Steel Re-rolling Mills, Dowleswaram. | 5/75 to 6/77 | 1.69 | 3-6-75 | Court | Board filed suit in the Sub-Court, Rajahmundry and the case is pending in the Court. |
| 3. | M/s. Devaraya Wires, Ongole. | 9/76 to 12/78 | 1.53 | 2-11-76 | Court | Suit has been filed in the Sub-Court, Ongole and the same is pending. |
| 4. | M/s. Tulasi Solvent Extractions, Proddatur. | 11/76 to 12/78 | 1.40 | 28-8-76 | Court | Suit filed by Board was decreed in favour of Board and E.P. is being filed. |
| 9. | M/s. J.B. Mangaram & Co., Hyderabad. | 8/74 to 1/79 | 1.18 | 3-9-78 | Court | Suit filed by Board is pending. |

| 1 | 2 | 4 | 5 | | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 6. | M/s. Prabhudayal Ramanad Oil Mills, Hyderabad. | 12-77 to 12/78 | 1.25 | 29-4-78 | Court | As per the Court orders the consumer has to pay Rs 10,000/- sowards minimum chaeges. As the consumer failed to pay the amount service was disconnected. Case is pending in the Court, |
| 1. | M/s. Siddipet Khandasari Sugars, Siddipet. | | 1.25 | 20-2-71 | Court | Consumer filed an appeal in the High Court on the judgement of District Court. |
| 8. | M/s. G.A.R. Re-rolling Mills, Vizianagaram. | 9/75 to 1/79 | 3.21 | 30-7-75 | .. | Property particulars of other partners are being ascertained to file a suit. |
| 9. | M/s. Vinedale Distilleries, Gaganpahad. | 8/76 to 10/78 | 1.10 | 4-10-76 | .. | Property particulars are being obtained for filing suit. |
| 10. | M/s. Dharthimaya Pulwarising Works, Dharur. | 6/75 to 5/78 | 1.07 | 13-8-75 | . | Legal notice issued. Property of the consumer was piedged to S.B.H. |
| 11. | M/s. Hy-Steels Ltd., Mahabubnagar, (Dist.) | 1/76 to 10/78 | 3.97 | 9-3-76 | .. | Legal action is initiated for realisation of dues. |
| 12. | M/s. Ramachandra Spinning Mills, Pandalapaka. | 8/77 to 12/78 | 1.02 | 26-3-77 | .. | Agreement was terminated. Consumer was addressed to pay the balance dues. |
| 13. | M/s. E.E./PWD Godavari Basin Division, Dowleswaram. | 9/76 to 3/77 | 4.77 | Dismentled. | .. | Temporary supply made to E.E./PWD due to breach in Godavari anicut. The C.C. charges bills are yet to be settled by the Executive Engineer. The matter is under correspondence with Chief Engineer M. I. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14. M/s. Golconda WirePro-ducts, Hyderabad. | 9/75 to 9/78 | 1.16 | 29-9-75 | | .. | Pilferage case. Appeal of the consumer is under examination of Chief Engineer Electricity (Operation). Agreement for the service was terminated. |
| 15. M/s. Dattatraya Co-op. Lift Irrigation Society, Revalapalli. | 4/74 to 10/78 | 1.24 | 20-2-75 | | .. | Board allowed time for payment of dues. |
| 16. M/s. E. E./P.w.D. Manjira Water Supply Scheme, San-gareddy. | 4/78 to 9/78 | 1.21 | 1-6-75 | | — | The supply was disconned at the request of the consumer M.W. charges are to be paid during the period of agreement, SE/PWD was addressed for arranging payment. |
| LIVE SERVICES : | | | | | | |
| 17. M/s. Hindustan Zinc Ltd., Visakhapatnam. | 11/76 to 1/79 | 73.09 | .. | | — | Consumer has disputed the tariff rate. The consumer is paying C.C. bills at 15.8 paise instead of at 17.92 paise Per unit. The matter is under correspondence with Gove rnment of Andhra Pradesh. Consumer has paid Rs. 30 lakhs during 3/79. |
| 18. M/s. Andhra Steel Corpora-ration, Visakhapatnam. | 5/72, 9/77 to 1/79 | 21.38 | .. | | Court | Consumer disputed the tariff rate applied to him. Bills are being paid at 12.2 paise only as per the directions of the High Court, Supply not disconnected due to Court orders. |
| 19. M/s. Panyam Cements Ltd. Cementnagar. | 12/71, 3/72 7/72, 1/74 and 4/76. | 8.62 | .. | | Court | Consumer disputed the charges levied during the restriction & control period. Consumer filled an appeal in the Sub-Court |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| | | | | | | Kurnool and High Court which are pending. Supply not disconnected due to Court orders. |
| 20. | M/s. Chlorate India Ltd., Tirupati. | 6/78 to 8/78 & 11/78 & 12/78 | | 5.08 | .. — | Sanctioned 6 instalments and consumer paying accordingly. |
| 21. | M/s. Hyderabad Vanaspathi, Hyderabad. | 4/75 to 1/76 | | 36.22 | .. Court | Pilferage charges. The matter is pending in Court. Supply not disconnected due to Court orders. |
| 22. | M/s. Poddar Steels, Hyderabad. | 8/77 to 12/78 | | 1.10 | Court | Consumer disputed the tariff rate. Consumer filed writ which was allowed by the Court and the Court directed to pay H.T. category-I rate & furnish Bank guarantee for the balance arrears. Supply not disconnected due to Court orders. |
| 23. | M/s. Warner Hindustan, Hyderabad. | 3/75 to 12/78 | | 5.26 | .. Court | Consumer obtained injection orders on segregation of lighting loads. Case is pending. Supply not disconnected due to Court orders. |
| 24. | M/s. Multi Steels Ltd., Hyderabad. | 1/78 to 12/78 | | 27.28 | .. Court | Consumer disputed the tariff rate and filed writ in the High Court. Supply not disconnected due to Court orders. |
| 25. | Hukmichand Bandia, Hyderabad. | 7/74 to 9/74 | | 2.30 | .. Court | Pilferage charges Consumer filed writ in High Court. Supply not disconnected due to Court orders. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 26. | M/s. G. Kishan Rao, Saradana Village. | 12/77 to 7/78 | 1.54 | .. | Court. | Consumer is paying bills as per Court orders and the bills are to be revised. Supply not disconnected due to Court orders. |
| 27. | M/s. Azamjahi Mills, Warangal. | 7/69, 12/69, 1/70 to 3/70, 7/70 to 9/70 3/71 and 4/71 | 1.84 | .. | — | Sick Mills—The mills were taken over by Government of India and the claim has been preferred with the Asst. Commissioner, N.T.C., Bangalore. |
| 28. | M/s. Nataraj Spinning Mills, Nirmal. | 5/70 to 7/72 | 1.51 | .. | | —Do— |
| 29. | M/s. Singareni Collieries, Yellandu. | 7/78 to 10/78 | 2.48 | .. | — | The consumer disputed the correctness of the meter readings & levy of surcharges. The matter is under examination of S.E./Opn/Khammam. |
| 30. | M/s. Navabharath Ferro Alloys Ltd.. Old Paloncha. | 5/77 to 10/78 | 62.73 | .. | Court | Consumer disputed the tariff rate & filed a case in the High Court. The case is pending. Supply not disconnected due to Court orders. |
| 31. | M/s. A.P. Steels Ltd., 132/11 K.V. Old Paloncha. | 11/77 to 10/78 | 42.06 | .. | — | Consumer disputed the tariff and the bills are being paid at Cat.-I H.T. tariff. Board directed the consumer to opt either power intensive tariff of H.T. Category-I tariff. |
| | | Total : | 317.48 | | | |

శ్రీ పూల సుబ్బయ్య:—పాణ్యం సిమెంట్స్ లిమిటెడ్ వారు 71 నుంచి 76 వరకు 8 లక్షల 62 వేలు కట్టాలి. ఇంత డబ్బు వసూలు చేయలేదు. దీనికి కారణం ఏమిటి ? పేద రైతు 14 వ తేదీని కనుక డబ్బు కట్టకపోతే 21వ తేదీ కి డిస్కనెక్టు చేస్తారు కదా మరి ఇక్కడ ఎందుకు కోరుకున్నారు. వాళ్లను కోర్టులకు ఎందుకు పోనిచ్చారు.

Sri G. Rajaram:—Sir, it is pending with the Court. The consumer disputed charges levied during the restriction and control period. The consumer filed both in the Sub-Court, Kurnool & High Court, which are pending. Supply not disconnected because of the Court orders.ఆయన నాలుగు సార్లు కోర్టుకు పోయాడు. లోయరు కోర్టుకి, సబ్ కోర్టుకి హైకోర్టుకి ఆ వివరాలు కూడా దీనిలో ఉన్నాయి.

శ్రీ సి.హెచ్. విఠల రెడ్డి:—మా జిల్లాలో సిద్దిపేట ఖండసారి సుగర్ ఫ్యాక్టరీ ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు కట్టకపోతే అసలు వారికి కనెక్షను ఎట్లా ఇచ్చారు. వెంటనే ఎందుకు వసూలు చేయలేదు. వారు కోర్టుకి పోయేదానికి ఎందుకు అవకాశం ఇచ్చారు ? కోర్టులకు పోని కేసులు ఉన్నాయి అవి వసూలు చేస్తున్నారా ?

శ్రీ జి. రాజారామ్:—ఎవరైతే కోర్టు ఆర్డర్లు తెచ్చుకోరో వారికి ఇమీడియట్‌గా డిస్కనెక్టు చేయడం జరుగుతుంది. వారు దరఖాస్తు పెట్టుకున్నట్లయితే వారికి ఇన్‌స్టాల్‌మెంట్లు ఇవ్వడం జరుగుతుంది. కొందరికి కనెక్షన్ ఇవ్వకుండా చేయడం జరుగుతుంది. కాని వసూలు చేయడం మానడం జరగదు,

శ్రీ పి. సుందరయ్య:—నాకు తెలిసినంతవరకు మొదటి డిమాండు పే చేసి తరువాత దానిని చాలెంజి చేస్తూ కోర్టుకు పోవచ్చును. ముందు కట్టాలి. ఎవరైనా బాకీ పడి ఉంటే డిమాండు ప్రకారం కట్టకుండా ఉంటే వెంటనే డిస్కనెక్టు చేయాలి. మీరు ఇచ్చిన లిస్టు ప్రకారం చాలా బాకీలు ఉన్నాయి. ఖచ్చితంగా వారి దగ్గర వసూలు చేయడానికి వీలుగా చట్టాన్ని మారుస్తారా ?

శ్రీ జి. రాజారామ్:—ఇది కేంద్రచట్టము. దీనిని మార్పు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఇదివరకు అనేక సూచనలు చేశాయి అందులో అటువంటి సూచనలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వము ఇంకా ఏమీ మార్పులు చేయలేదు. కాని ఎక్కడైనా కరెంటు పిల్ ఫరేజి జరిగితే దాంట్లో 1/3 కట్టేవరకు రీకనెక్షను ఇవ్వము బకాయిలగురించి చట్టములో ఇంతవరకు ఏమీ లేదు.

శ్రీ పి. సుందరయ్య :—ఎలక్ట్రిసిటీ ఏక్టు అందరికీ ఒకటే కదా. సెంట్రల్ గవర్నమెంటు అడ్డము వచ్చిందంటున్నారు. అధికారులకు ఒక విధముగాను చిన్న రైతులకు ఒక విధముగాను చేయమని ఏక్టులో ఉన్నదా? అట్లా ఉంటే ఆ ఏక్టు ఎట్లా చెల్లుతుంది ?

శ్రీ జి. రాజారామ్ :—చిన్న చిన్న రైతులు కూడా కోర్టులకు వెళ్లవచ్చును. స్టే ఆర్డరు తీసుకురానివారికి డిస్కనెక్టు చేస్తాము. స్టే ఆర్డర్సు ఉంటే చేయడానికి వీలుండదు.

Starting of Colour Laboratory and Sound Recording Theatre In Twin Cities

21—

*3817 Q.-Sri Nallapareddi Sreenivasulu Reddy (Venkatagiri) :— Will the Minister for Animal Husbandry and Information and Public Relations be pleased to state :

(a) whether there is any proposal to state colour laboratory and sound recording theatre in twin cities for the benefit of the cinema producers ;

(b) if so, when will the proposal materialise ;

(c) whether the Government of Andhra Pradesh have addressed the Government of India to set up a Film Censor Board at Hyderabad ; and

(d) if so, the reply given by the Central Government ?

శ్రీ బి. రామదేవ్ :—(ఎ) అవునండి.

(బి) సుమారు రెండు సంవత్సరాలలో కార్యరూపం ధరించగలదు.

(సి) అవునండి.

(డి) సమాధానం అందవలసి ఉన్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఈ కలర్ లాబొరేటరీ ఎవరు పెడుతున్నారు. ప్రభుత్వ పక్షంగానా, లేక ప్రయివేటు పక్షంగా పెడుతున్నారా? ఫిలిమ్ డెవలప్ మెంటు కార్పొరేషను ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు ఏమి ఉంది?

శ్రీ బి. రామ్‌దేవ్:—ప్రయివేటు వారు కూడా చేస్తున్నారు. ప్రభుత్వము కూడా చేస్తున్నది. దీనియొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి మూడు కమిటీలు ఏర్పడ్డ తరువాత రికమెండేషన్సు వచ్చిన తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏమి అవసరమో అది అంతా చూచి కార్యక్రమం చేపట్టబడుతుంది. తొందరగా దాని కార్యక్రమం చేపడతారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ముఖ్యమంత్రి గారికి ఈ పోర్టుఫోలియో ఉన్నప్పుడు ప్రయివేటుగా ఈ కలర్ లేబొరేటరీ ప్రారంభిస్తారని ఫిలిమ్ డెవలప్ మెంటు కార్పొరేషను ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ఇప్పుడు ఏ స్టేజిలో ఉంది? కార్పొరేషను ఎంత ఇవ్వడానికి సిద్ధపడింది? ఖచ్చితమైన ఇన్‌ఫర్మేషను కావాలి.

Sri B. Ramdev:—Sir, (1) Sri K. Ranjitkumar, for Black & White Laboratory, with Editing rooms ; (2) M.S.G.M. Enterprises, Madras for Recording and Editing Units; and (3) application of Sri Prasad Film Laboratories, Pvt. Ltd., for setting up of colour Laboratories.—

ముగ్గురు వచ్చారు. ఈ అప్లికేషనులు స్టేటుఫైనాన్షియల్ కార్పొరేషను పరిశీలనలో ఉన్నాయి. సబ్ కమిటీల రికమెండేషను ప్రకారము 2.7 క్రోర్స్ అవసరం ఉంది

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ప్రయివేటు సెక్టర్లునుంచి ఎవరు అప్లయి చేశారు ? దీనికి ఎంత ఫైనాన్సు కార్పొరేషను ఇస్తుంది ?

శ్రీ బి రామదేవ్:—స్టేటు ఫైనాన్షియల్ కార్పొరేషనుని డబ్బు అడిగారు. ప్రయివేటు వారిది పరిశీలనలో ఉంది.

## Nomination of Members of Legislature to the Syndicate of various Universities

22—

*3934-A-Q -Sarvasri V. Sivarama Krishna Rao and A. Vasudeva Rao (Kodad) :-Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that recently members of Lelislature were nominated to the Syndicates of various Universities;

(b) if so, whether it is a fact that the elections to the Syndicate will not be conducted; and

(c) if not, when the election to the above said bodies will be conducted?

విద్యాశాఖామంత్రి (శ్రీ బి. వెంకట్రాంరెడ్డి) :—

(ఎ) అవునండి. విశ్వవిద్యాలయాల సెనెటు/సిండికేట్ల 3 సంవత్సరాల కాలంలో సభ్యులుగా పనిచేయడానికి శాసన మండలిలోని కొంతమంది సభ్యులను నామినేటు చేయడం జరిగింది.

(బి) లేదండి. విశ్వవిద్యాలయాల సెనేట్లు / సిండికేట్లను ప్రజాస్వామ్య పద్ధతిలో తిరిగి ఏర్పాటు చేయడానికి చర్య తీసుకోబడుతున్నది. ఇందునిమిత్తం చట్టాలు తగు విధంగా సవరించబడతాయి.

(సి) అవసరమయిన సవరణలు చట్టాలలో చేసిన తరువాత ఎన్నికలు జరుపబడతాయి.

శ్రీ గౌతు లచ్చన్న :—శాసనమండలి నుండి నామినేట్ చేయబడ్డారు అన్నారు. వారి పేర్లు ఏవి ? వారు ఒకే పార్టీకి సంబంధించినవారా లేక ప్రతిపక్షాలకు ఏమైనా ప్రాతినిధ్యం ఉందా ?

శ్రీ బి వెంకట్రామా రెడ్డి :—ప్రతిపక్షానికి కూడా ప్రాతినిధ్యం యివ్వడం జరిగింది. ఐతే అన్ని యూనివర్సిటీలకు సంబంధించిన లిస్టు చదవమంటే చదువుతాను. చాలా పెద్ద లిస్టు వుంది.

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రతిపక్షాలకు ఎంత శాతం ఇచ్చారు ?

శ్రీ బి. వెంకట్రామారెడ్డి :—శాతం ప్రాతిపదిక మీద కాదు కాని, ప్రతిపక్షాలకు కూడా అవకాశం ఇవ్వడం జరిగింది.

శ్రీ గౌతు లచ్చన్న:- ఎవరెవరిని నామినేట్ చేశారు అనే విషయం తెలుసుకునే అవకాశం శాసనసభకు వుంటుందా ?

శ్రీ బి. వెంకటా్రామా రెడ్డి :— నాగార్జున యూనివర్శిటీ సిండికేట్‌కు శ్రీ జి. వి. రత్తయ్యగారిని నామినేట్ చేశారు. శాసనమండలి నుండి ఆంధ్రా యూనివర్శిటీకి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావుగారిని నామినేట్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :—ఆయనది ఏ పార్టీ ?

శ్రీ బి. వెంకటా్రామా రెడ్డి :—హీ ఈజ్ ఇండిపెండెంట్. రూలింగ్ పార్టీ మాత్రంకాదు. 9-30 a. m.

శ్రీ యం. ఓంకార్ :—పేర్ల వివరాలు టేబిల్‌పైన పెడతారా ?

శ్రీ బి. వెంకటా్రామా రెడ్డి :—ప్రతిపక్షాలకు కూడా అవకాశం ప్రొవైడ్ చేయడం జరిగింది. కాకతీయ యూనివర్శిటీకి శ్రీ జంగారెడ్డి గారిని తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఉస్మానియా యూనివర్శిటీలో ఎవరెవరు ఉన్నారు?

మిస్టర్ స్పీకర్ :—(మంత్రిగారినుద్దేశించి) :—తమరు దయవేసి ఆ లిస్టు టేబిల్ మీద పెట్టండి.

శ్రీ బి. వెంకటా్రామా రెడ్డి :—అధ్యక్షా, నామినేట్ చేసిన వాటిలో, మూడు, నాలుగు యూనివర్శిటీస్‌లో కూడా కనీసం ఒక ప్రతిపక్ష సభ్యుడిని వుంచడానికి వీలైనంతవరకు ప్రయత్నం చేయడం జరిగింది. ప్రతిపక్షాలను ఎలిమినేట్ చేయాలనే వుద్దేశం లేదు. కాకతీయ యూనివర్శిటిలో జంగారెడ్డిగారు, నాగార్జున యూనివర్శిటీలో శ్రీ రత్తయ్యగారు, శాసనమండలి నుంచి ఆంధ్రా యూనివర్శిటీలో కొల్లూరి కోటేశ్వరరావుగారు వున్నారని మనవి చేశాను. ఇందులో ప్రతిపక్షాలను ఎవాయిడ్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, సిండికేట్స్‌లో పదవులకు నామినేట్ చేసే విషయంలో ప్రతిపక్షాలకు కూడా ప్రాతినిధ్యం ఇచ్చాము, చాలా ప్రజాస్వామ్యంగా వున్నాము అని చెప్పుకునేకన్నా చట్టానికి అవసరమైన సవరణలు తెచ్చి త్వరలో ఎన్నికలు జరిపే ఏర్పాటు చేయిస్తారా? అది ఎప్పుడు చేయిస్తారు ?

శ్రీ బి. వెంకట్రామా రెడ్డి :—అధ్యక్షా, నామినేట్ చేసినటువంటి వాటిలో ప్రతిపక్ష సభ్యులు కూడా వుండాలనేటటువంటి ప్రయత్నం చేయడం జరిగింది. అందువల్లనే మేము ప్రజాస్వామ్య అబ్జక్టివ్‌తో చేశాము. ఈ ఒక్క విషయంలోనే కాదు. అన్ని విషయాల్లో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో నడుస్తాము. ఈ సెషన్‌లోనే యూనివర్శిటీల్లో డెమొక్రటైజ్‌కు అవసరమైన చట్టం చేసి త్వరలో ఎన్నికలు జరుపబడతాయని మనవిచేస్తున్నాను.

## Relaxation of Condition for Establishing a new Primary School in Tribal Village

23—

*2934 Q Sri M. Omkar and Smt. Mallu Swarajyam (Thungathurthy):— Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Government contemplate to relax the condition of more than 300 population for establishing a new Primary School in a Tribal Village;

(b) if so, when will it come into force; and

(c) if not, the reasons therefor?

విద్యాశాఖా మంత్రి (శ్రీ బి. వెంకటార్రాంరెడ్డి):—(ఎ) అవునండీ.

(బి) పాఠశాలను ప్రారంభించవలసిఉన్న ప్రతి గ్రామం అవసరాలను విడివిడిగా పరిశీలించి ఈ సడలింపు ఇవ్వబడుతుంది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ :—లేటెస్టు ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే మా జిల్లా అధికారులకు ఏవిధమైనటువంటి ఆదేశాలు లేవు. జనాభా 300 మించి వుంటేనే ప్రాథమిక పాఠశాలలు పెట్టాలి. లేకుంటే లేదు అన్నారు. కాని గిరిజనులు వుండబడే పల్లెలు చాలా చిన్న పల్లెలు. సాధారణంగా జనాభా అంత వుండదు. కాబట్టి ఆ దృష్ట్యా ఈ షరతును రిలాక్స్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారా ?

శ్రీ బి. వెంకటార్రాంరెడ్డి:—అధ్యక్షా, ఇది ఒక ఫేజ్‌డ్ ప్రోగ్రాం ప్రకారం జరుగుతుంది. ఐదవ పంచవర్ష ప్రణాళికలో 300 జనాభా తక్కువ లేకుండా వున్న గ్రామాలలో కవర్ చేయడం జరిగింది. ఆరవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించినంతవరకు ఆల్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వే వాళ్లు చేసే దానిని 6,3[illegible] స్కూల్స్‌లో, అవి 200 అంతకన్నా తక్కువ జనాభా వుండే చోట్ల 1.5 కిలోమీటర్లు వుండే చోట్ల—అవి కూడా ఆరవ ప్లాన్ పీరియడ్‌లో కంప్లీట్ చేయాలని పని చేస్తున్నాం. అయితే ఉద్యోగులకు సంబంధించినంతవరకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వడం జరగలేదు. ఒకవేళ తక్కువగా జనాభా వుండే చోట్ల పిల్లలైతే ఐడెంటిఫై చేసి వీలైనంతవరకు స్కూల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ యం. ఓంకార్ :—గిరిజన పల్లెల్లో ఎక్కడైతే జనాభా 300లకు తక్కువగా వుంటుందో అక్కడ స్కూల్స్ పని చేసే విషయంలో మీ యొక్క రూల్స్ రిలాక్స్ చేస్తారా ? గిరిజన వాడల్లో పాపులేషన్ మూడు వందల కంటె తక్కువ వుంటుంది కాబట్టి దాని గురించి స్పెషల్ ఆర్డర్స్ ఏమైనా చేస్తారా ?

శ్రీ బి. వెంకటార్రామారెడ్డి :—గిరిజన ప్రాంతాల్లో జనాభా 300-200 లకు తక్కువగా ఉన్న చోట్ల అవసర ప్రాతిపదికనుబట్టి ఈ ఉత్తర్వును సడలింపు చేసి స్కూల్స్ ఏర్పాటు చేయాలని ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుంద.

Measures to Check Smuggling of Red Sanders and Sandal Wood

24—

*4517 Q. Sri K.P. Siddaiah:— Will the Minister for Forests and Marketing be pleased to state:

(a) whether it is a fact that a conference of the Forests Ministers of the four Southeren States has been organised to work out effective measures to check smuggling of red sanders and sandal wood ; and

(b) if so, the measures that are approved to be taken?

అడవులు, మార్కెటింగుశాఖల మంత్రి ( శ్రీఅగిశం వీరప్ప):-(ఎ) (బి) ఎర్ర చందనం, గంధం చెక్కలు అక్రమంగాను దొంగచాటుగాను రవాణా చేయడాన్ని అరికట్టేందుకు తీసుకోవలసిన కట్టుదిట్టమైన చర్యలు సూచించే నిమిత్తం నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అటవీ శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది.

శ్రీ కె. బి. సిద్దయ్య :—అధ్యక్షా, అటవీ శాఖకు సంబంధించి మన రాష్ట్రానికి సంబంధించిన లక్షలాది రూపాయల విలువగల ఎర్ర చందనం, గంధపు చెక్కలు ఇతర రాష్ట్రాలకు దొంగ రవాణా అవుతున్నాయి. దీనిపైన ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటుంది? ఈ నాలుగు రాష్ట్రాల మంత్రులు ఎప్పుడు సమావేశమౌతారు? ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ అగిశం వీరప్ప :—ఇంకా సమావేశం కావాలి. గట్టి చర్యలు తీసుకునే విషయం ఆలోచించబడుతుంది. గట్టి చర్యలు తీసుకునే విషయంలో యూనిఫారం రూల్స్ వుంటే ఇతర రాష్ట్రాలలో కూడా రవాణా అరికట్టడానికి అవకాశం వుంటుందని ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

## CONDOLENCE MOTION

re: the demise of Smt. Sangam Laxmibai. a former Member of the A.P. Legislative Assembly and a former Deputy Minister.

* డా. ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఈ సభ ముందు శ్రీమతి సంగం లక్ష్మిబాయిగారు దివంగతులైన సందర్భంలో సంతాప తీర్మానం పెట్టడానికి పూనుకుంటున్నాను.

I move:

"That this House plaees on record its deep sence of sorrow at the demise of Smt. Sangam Lakshmi Bai, a former Member of the Andhra Pradesh Legislative Assembly and a former Deputy Minister in the erstwhile Hyderabad State and conveys its deep sense of sympathy for the members of the bereaved family".

Mr. Speaker:—Motion moved.

డా. ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, శ్రీమతి సంగం లక్ష్మిబాయిగారు సుమారు 65 సంవత్సరాల వయస్సులో దివంగతులై వారు చేస్తూ ఉండే మహత్తరమైన

నిర్మాణ కార్యక్రమానికి ఎంతో అంతరాయం కలిగిందని చెప్పడానికి బాధగా వున్నది. వారు చాల సామాన్యమైన కుటుంబంలో జన్మించి ఆ రోజులలో 1930 కన్న పూర్వం హైదరాబాద్ నవాబ్ కాలంలో ఎంతో ధైర్యంగా యిక్కడి నుంచి వెళ్లి గుంటూరులో శారదా నికేతనంలో చదువుకున్న కాలం గుర్తుకు వస్తున్నది. వారు ఉన్నవ లక్ష్మీ నారాయణగారి ఆధ్వర్యంలో చాల పట్టుదలతో, దేశభక్తి పూరితమైన కార్యకర్తగా పేరు పొంది చాల చిన్న వయసులో దుర్గాబాయిదేశముఖ్‌గారు, ఇతర నాయకులతో పాటు అనాడు జైలుకు వెళ్లి స్వతంత్ర పోరాటంలో మహా త్యాగంతో పాటుబడిన నాయకురాలు. ఆ తరువాత హైదరాబాద్ రాజ్య స్వతంత్ర పోరాటంలో గాని తరువాత గాని చాల ప్రముఖమైన పాత్ర వహిస్తూ వస్తున్నది. శాసన సభ్యులుగా ఉండి, హైదరాబాద్ రాష్ట్రంలో ఎడ్యుకేషన్ మినిష్టరుగా కూడా వారు పని చేసే అవకాశం కలిగింది. తదుపరి మూడు టరమ్‌లు వరుసగా పార్లమెంట్‌లో సభ్యురాలుగా ఉండి పార్లమెంట్ కార్యక్రమాలలో కూడ చాల ఉత్సాహంగా పాల్గొని మన రాష్ట్రపు సమస్యలను ముందుకు పెట్టే దానికి వారు ఎంతో కృషి చేసినారు. ఈ విధంగా నిర్మాణాత్మకమైన కార్యక్రమాలే కాకుండా రాజకీయ కార్యక్రమాలు కూడ వారు సాగించినారు. తమ సర్వస్వాన్ని సమర్పించి ఇందిరా సేవా సదనం ఏర్పాటు చేసి తమ ఆస్తులు, భూములు, ఇళ్ళు ఈ సంస్థకు సమర్పించి ఒక రిజిష్టర్డు బాడీగా ఏర్పాటు చేసి అనాధ బాలబాలికలను సంరక్షించి, చదువులు చెప్పించి ఒక మహత్తమైన సంస్థను నిర్మాణం చేశారు. ఏమి ఆశ పెట్టుకోకుండా ఈ విధంగా తమ స్వంత ఆస్తిని, తమకు వచ్చే జీతాన్ని దానికి సమర్పించి సంగం లక్ష్మీబాయిగారు ఎంతో మంచి పేరు సంపాదించుకొని సమాజంలో ఎంతో ప్రతిభావంతంగా ఉన్నారు. వారితో సంబంధం గలిగి ఆ పనులలో భాగస్వాములుగా ఉండేవారు వారి నిరాడంబరతను, వారి సేవా తత్పరతను మరచి పోకుండా ఉన్నారు. అటువంటి అవకాశం కలిగిన వారిలో నేను ఒకడిని. 30 సంవత్సరాల పాటు కలిసి పనిచేసే అవకాశం కలిగింది నాకు. వారి మరణం వల్ల నష్టమే కాకుండా వ్యక్తిగతంగా కూడ ఎంతో బాధగా వున్నదని మనవి చేస్తున్నాను. ఈ సేవ చేస్తూ 8, 9 సంవత్సరాలకు పూర్వమే కాన్సర్‌కు గురై 9 సంవత్సరాలు కాన్సర్‌తో యుద్ధం చేసి చివరి నిమిషం వరకు తమ సంస్థను బాగు చేద్దామనే ఉద్దేశ్యముతో వారు సేవ చేశారు. ఈనాడు ఆ సంస్థను బలపరచే వారు ఉన్నారు. ఆ విధంగా నిరంతరంగా జరిగే కార్యక్రమాలకు తోడ్పడతారని ఆశిస్తున్నాను. ఈ తీర్మానాన్ని సభవారి ముందు తమ అనుమతితో ప్రవేశపెడుతున్నాను.

9-40 a.m. శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారు స్వతంత్ర పోరాట సందర్భంలో అమోఘమైన పాత్ర నిర్వహించిన విషయం గురించి సభానాయకులు వివరాలు తెలియజేశారు. మన ఆంధ్రప్రదేశ్ రాకముందునుంచి వారి పరిచయం కలిగే అవకాశం కలిగింది. ఉన్నవ లక్ష్మీనారాయణగారి ఆశ్రయంలో సమాజ సేవ చేయడం ప్రధాన కార్యక్రమంగా తీసుకొని నిష్కల్మషమైన దేశభక్తితో సాంఘిక సేవా

కార్యక్రమంలో అమోఘంగా కృషిచేసిన కొద్దిమంది వ్యక్తులలో ఆమె ఒకరు అని చెప్పడానికి సందేహం లేదు. సేవాసదనం ఏర్పాటుచేసి అనేకమంది అనాధ బాలికలకు ఆశ్రయం యిచ్చి వారందరిని చక్కని పౌరులుగా తయారుచేయడానికి ప్రత్యేకమైన పాత్ర నిర్వహించిన వ్యక్తి. మహిళా ఉద్యమాలలోగాని సాంఘిక సేవా కార్యక్రమాలకుగాని ఆమె చేసిన సేవకు శాశ్వతమైన స్మారక చిహ్నంగా ఒక కార్యక్రమం రూపొందించడానికి సభానాయకులు ఏర్పాటుచేసి ఉంటారని అనుకుంటున్నాను. ఆమె మరణం తీరని లోటు అని చెప్పక తప్పదు. ఆమెయొక్క ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ, ఆమె మరణంపట్ల సంతాపం సానుభూతి తెలియచేసే తీర్మానమును బలపరచడమే కాకుండా ఆమె యొక్క సేవలు పొందుతూ ఆమె లేని కొరతతో బాధపడుతున్నవారికి నా తరఫున, మా పార్టీ తరపున ప్రగాఢమైన సానుభూతిని అందజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, శ్రీమతి సంగం లక్ష్మిబాయిగారి మరణానికి మా పార్టీ సంతాపాన్ని తెలియజేస్తున్నది. వారు తన జీవితాన్ని అంతా రాజకీయాలలో ప్రజలయొక్క సేవకు అంకితం చేయడం చిరస్మరణీయంగా వున్నది ఏ రాజకీయ పార్టీకి చెందినా నైజామ్ నవాబుకు వ్యతిరేకంగా తెలుగు ప్రజలు, హైదరాబాద్ సంస్థానపు ప్రజలకు, ప్రజా సమస్యలకు ముందు ఉండి పని చేసిన వారిలో ఒకరు. ఆ నాటి పరిస్థితిలో దేశ వ్యాపితంగా ఉద్యమం వెనువెంటనే ఆరంభించలేకపోయినా, భారతదేశంలో ప్రజాతంత్ర కావాలనే ఉద్దేశముతో యిక్కడ ఉద్యమం లేకపోయినా కాంగ్రెస్ యాజమాన్యంలో జరుగుతున్న భారతదేశంలోని యితర ఉద్యమంలో చేరి తమ పాత్ర నిర్వహించేదానికి హైదరాబాద్ సంస్థానం నుంచి అనేక మంది స్వాతంత్ర్య వీరులు వచ్చి పాల్గొన్నారు. అట్లా వీరు కూడ పాల్గొన్నారు. శారదా నికేతన్‌లో ఉండి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు నవాబు క్రింద ఉన్నా, బ్రిటిష్‌వారి క్రింద ఉన్నా తెలుగు ప్రజలకు ఒక సారస్వతాన్ని, విద్యావిధానాన్ని సమగ్రంగా ఉంచే మంచిదని, స్వతంత్ర్య పోరాటంలో తమ కర్తవ్యం నిర్వహించారు. అమె యొక్క జీవితం ఆదర్శప్రాయంగా తీసుకుంటున్నాము. తెలుగు ప్రజలు అంతా ఒకే రీతిగా ఏ మూలనున్నా వారు అభివృద్ధిచెందేదానికోసం, దానిని సాధించేదానికి మనమంతా కృషి చేయడానికి ఆమె యొక్క కార్యక్రమం, ఆమె స్థాపించిన సంస్థను అభివృద్ధిచేసేదానికి ప్రభుత్వం కూడ శ్రద్ధ తీసుకొని నడపాలి. ఆ విధంగానే ఆమె మరణానికి సానుభూతి సంతాపం తెలియచేయగలము. ఆమె మరణానికి మా పార్టీ తరపున సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:—అధ్యక్షా, శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మగారు హైదరాబాదు సంస్థాన ప్రజల పోరాటంలో, చాలామంది మహిళలు యింకా రాజకీయాలలో, సాంఘిక సేవారంగంలో అడుగుపెట్టని రోజుల్లో, చాలా ధైర్యంతో సాహసంతో అనేక సందర్భాలలో ఒంటరిగా కూడా, అనేక రాజకీయ సాంఘిక కార్యక్రమాలలో ధైర్యంతో, సాహసంతో పాల్గొన్నటువంటి వనిత.

అధ్యక్షా, ఆమెతో 30–40 సంవత్సరాల పరిచయానుభవం నేను గమనించేదేమంటే - ఆమెకుగల సద్గుణాలలో ప్రధానమైనది ఒంటరిగానయినా సరే ధైర్యంగా, సాహసంతో పని చేసే శక్తి ఆమెకు వున్నది అనేక సందర్భాలలో ఆమె పార్టీ వారే ఆమెకు దగ్గర వారే ఆమె కార్యక్రమాలకు వ్యతిరేకిస్తే, ఆమె ధైర్యంగా చెప్పించి ఒప్పించి తన పని సాధించుకొనే నేర్పరితనం గల వనిత. ఆ శక్తితో హైదరాబాదులో, తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో అనే రాజకీయ సాంఘిక ఉద్యమాలలో చాలా ప్రముఖ స్త్రీ ఆమె, అనేక కష్టాలకు ఓర్చి, అనేక త్యాగాలు చేసి, ఒక దుర్మార్గమైన జబ్బుకు గురై, పోరాడి ఆమె తనువు చాలించడం నిజంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక పెద్దలోటు మహిళాలోకానికి తీరని లోటు అని మనవి జేస్తూ, యీ సందర్భంగా సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో సంపూర్ణంగా సభా నాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో సంపూర్ణంగా ఏకీభవిస్తూ, మా పార్టీ తరఫున ఆమెకు జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) :— جناب اسپیکر صاحب ایوان میں شریمتی سنگم لکشمی بائی کے انتقال پر جو قرارداد تعزیت پیش ہوئی ہے میں اپنی اور اپنی پارٹی کی جانب سے اسکی پوری تائید کرتا ہوں - ان کی قومی خدمات سراہنے کے قابل ہیں - خصوصاً انھوں نے عورتوں کے تعلق سے جو خدمات انجام دی ہیں وہ قابل تعریف ہیں - میں اس قرارداد کی پوری تائید کرتا ہوں -

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి — అధ్యక్షా, సంగం లక్ష్మిబాయమ్మగారి గురించి అనేక సంవత్సరాలుగా వినడం జరిగినది ఆమె చేసిన త్యాగాల గురించి, సమాజములో వున్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని యీ ప్రాంతంలో ఆమె చేసిన పోరాటాత్మకమైన కార్యక్రమాల గురించి కథలుగా వినడం జరిగింది. అటువంటి మహోన్నీయురాలు చనిపోయినందుకు యీ సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరఫున బలపరుస్తూ, మా ప్రగాఢమైన ఆవేదనను బాధను తెలియజేస్తున్నాను. ముందు రోజుల్లో, యీ రాష్ట్రంలో మహిళా లోకంలో ముందుకు వచ్చే వారికి వారి మనస్సులలో ఆమె ఒక గీటురాయిగా మారి, వారికి ఉత్సాహం, ఉత్తేజం కలిగించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. నాగారెడ్డి :—అధ్యక్షా, సంగం లక్ష్మిబాయమ్మగారు మా జిల్లా నుంచి మూడుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనారు. వారు సామాన్యంగా, పార్లమెంటు సమావేశాలు జరగని రోజులో, ప్రతి సంవత్సరం ఒకసారయినా సరే మొత్తం నియోజకవర్గం తిరిగి, అందరిని కలుసుకుని, కేంద్ర ప్రభుత్వంతో సంబంధంగా అక్కడి సమస్యలన్నీ తెలుసుకుని, వాటి తీర్చడానికి వారు ప్రయత్నం చేస్తూ వుండేవారు ఢిల్లీ ఎప్పుడయినా, ఎవరయినా సరే, యీ నియోజకవర్గంవారేగాక, యీ రాష్ట్రం నుంచి ఎవరు పోయినప్పటికి, ఆమె ఇల్లు అందరికీ ఓపెన్‌గా వుండేది

ఎప్పుడు చూసినా, ఆంధ్ర రాష్ట్రం నుండి పోయిన వారితో ఆమె ఇల్లు నిండిపోయి వుండేది. ఆమె అందరికి మాతృమూర్తిగా వుండి, అందరికి స్నానాలు, భోజనం మొదలయిన ఏర్పాట్లు అన్నీ చూడడమేగాక, ఆమె కారు లో కన్సర్న్డ్ మినిస్టర్సు, ఆఫీషియల్సు దగ్గరకు తీసుకుపోయి, రిటర్న్ వచ్చేటప్పుడు టికెట్స్ రిజర్వ్ చేయించి యిచ్చి, ఆ ఏర్పాట్లు అన్నీ చేసి, పోయిన వారికి ఎంతో సంతోషాన్ని కలిగించే వ్యక్తి ఆమె. ఆమె దివంగతురాలు కావడం సమాజ సేవా రంగానికి, వుమెన్ వెల్ఫేర్ కు సంబంధించి చాలా లోటు. అన్నింటికంటే పెద్ద లోటు—దిక్కులేని వందలాది పిల్లలకు, స్త్రీలకు అని మనవి జేస్తున్నాను ఒక విషయం, యీ సందర్భంలో నేను మనవిజేయదలచుకున్నాను, ఆమెకు దగ్గర, దూరపు బంధువులు కొంతమంది వున్నారు. ఆమె చనిపోయే ముందు వ్రాసిన ప్రకారం ఆమె అంతిమ కార్యక్రమం ఆమె దగ్గర, దూరపు బంధువులు, చుట్టాలు గాక, ఒక చిన్న పిల్లవాడు, నా నియోజకవర్గంలో, నేను చిన్నప్పుడు తీసుకుపోయి అక్కడ ఎడ్మిట్ చేసిన పిల్లవాడు, అతని ద్వారా చేయించాలనడం జరిగింది ఆ పిల్లవాడు అప్పుడు దగ్గరలో లేకపోయి నప్పటికి, అతనని పిలిపించి చేయించడం జరిగింది. అది ఆమె గొప్పతనం. ఆమె పెంచిన వందలాది పిల్లలే ఆమె బంధువులు. ఆమె వద్ద ఆ పిల్లలందరూ తమ తలిదండ్రులను మరచిపోయేవారు. తల్లి పోయి తండ్రి వున్న పిల్లలు కూడ అక్కడ వున్నారు. అందరూ వారు తమ కన్నతల్లిగా ప్రేమించేవారు. ఆమె వారినందరినీ తన పిల్లలుగా చూసుకునేది. అటువంటి వ్యక్తి దివంగతురాలు కావడం మన రాష్ట్రానికి, తలిదండ్రులులేని పిల్లలకు ఎంతో లోటు అని మనవిజేస్తూ, సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, భగవంతుని ఆమె ఆత్మకు శాంతి చేకూర్చ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఒయరాములు (వనపర్తి) :—అధ్యక్షా, సంగం లక్ష్మీబాయమ్మగారు యాదవ వంశానికి చెందిన వారు, యాదవులకు సంబంధించి, మహిళాలోకంలోగాని, 9-50 a. m. రాజకీయ, సాంఘిక రంగాలలో ఆమె ఎంతో సేవ చేశారు. పార్లమెంటు సభ్యులుగా చాలా కాలం వున్నారు. ముఖ్యంగా, యాదవులను చాలా దగ్గరకు తీసి, ఆదరించిన వ్యక్తులలో ఆమె ప్రముఖురాలు. మహిళ అయినప్పటికి, ఎంతో ధైర్యంతో ముందుకువచ్చి అనేక ఉద్యమాలలో పాల్గొన్న వ్యక్తి, కొండా వెంకట రంగారెడ్డి గారితోబాటు, స్వాతంత్ర్య పోరాటంలో మేము పాల్గొన్నప్పుడు ఆమెను కలిస్తే ఆమె అప్పుడు—మీరు ధైర్యంగా నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం సాగించండి, సత్ఫలితాలు వస్తాయి, ఇండియాలో ఎట్లా స్వరాజ్యం వచ్చిందో, అట్లానే మనకు కూడ వస్తుంది నైజాం నవాబు లొంగిపోతాడు అని ధైర్యం చెప్పింది. అటువంటి ఆమె పోవడంవలన యీనాడు చాలా లోటు ఏర్పడింది, ముఖ్యంగా మా యాదవజాతికి చాలా లోటు ఏర్పడిందని మనవిజేస్తున్నాను. ఆమె చేసిన సేవ గురించి చెప్పాలంటే- చాలా పెద్ద యెత్తున చరిత్రగా చెప్పుకోవలసి వస్తుందని, యాదవులకు ఆమె చేసిన సేవ చాలా అపారమైనదని మనవిజేస్తున్నాను. యాదవులలో విద్యావంతులు, అవిద్యావంతులు, బాలురు, బాలికలు అందరినీ చేరదీసి ఎంతో ప్రేమతో ఆదరించేది,

అటువంటి ఆమె పోవడంవలన యాదవ కులానికి చాలా లోటు ఏర్పడింది. ఆమె మరణానికి సంతాపాన్ని తెలియజేస్తున్నారు, జోహార్లు అర్పిస్తున్నాను. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆమె గురించి స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామదేవ్ :—అధ్యక్షా, పూజ్యులు, సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మగారు 68 సంవత్సరాల వయస్సులో పరమపదించినారు. వారు మా బంధువులలో ఒకరు చిన్న వయస్సులోనే వారి పతి కాలధర్మం చెందినారు. వారు గుంటూరులో శాంతి నికేతన్‌లో విద్యను అభ్యసించి తరువాత విశ్వవిద్యాలయములో బి.ఏ. పరీక్ష చేసి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు కూడా పోయినారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. హైదరాబాదు విమోచనోద్యమంలో పాల్గొన్నారు. అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 1952 నుండి 1957 వరకు శాసన సభలో ఉన్నారు ఇక్కడ. ఎడ్యుకేషనుకు డిప్యూటీ మినిస్టరుగా ఉన్నారు. మూడు పర్యాయాలు లోక్‌సభ సభ్యురాలిగా ఉన్నారు. పేదలకు, అనాథలకు, అనాశ్రితులకు, స్త్రీలకు ఎంతో సహాయం చేసి వారిని ముందుకు తెచ్చే ప్రయత్నం చేశారు. వారు ఇందిరా సేవా సదన్ సంస్థను ఏర్పాటు చేసి బాలబాలికలకు సహాయం కల్పించినారు. తమకున్న చరచరాస్తులన్నింటిని, కోరుమల్లిలో ఉండే వెట్ ల్యాండ్స్‌తో సహా, సేవాసదన్‌కు డొనేట్ చేసి ట్రస్టు క్రియేట్ చేసినారు. అంతా ఇందిరా సేవాసదన్‌కు పోవాలని ట్రిస్టురి రిజిష్టర్ చేశారు. చాలా ఉత్సాహంగా పని చేసేవారు. అటువంటి వారు మరణించడం రాష్ట్రానికి తీరని లోటుగా భావిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని పరమాత్ముణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. దాసు :—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సంగం లక్ష్మీబాయి గారిని గురించి కొంచెం చెబుతాను. నేను 1961-67 కాలంలో లోక్‌సభలో సభ్యునిగా ఉన్నప్పుడు ఆమె అక్కడ లోక్‌సభలో నా సహచరురాలుగా ఉండడం తటస్థించింది. ప్రధాన మంత్రులుగా ఉండిన జవహర్లాలునెహ్రూ, లాల్ బహదూరు శాస్త్రి, ఇందిరా గాంధీ గార్ల అభిమానం, మన్నన చూరగొన్న మహా నాయకురాలు. మన రాష్ట్రంలోనే కాక లోక్ సభలో పెద్ద పెద్ద నాయకుల సానుభూతిని అభిమానాన్ని ఆమె పొందినారు. లోక్ సభలో మాట్లాడడానికి అనుమతి కోరగానే ఆమెకు అనుమతి లభించేది. ఆమె దళిత వర్గానికి చెందిన వారు. అనాథ శరణాలయాన్ని నెలకొల్పి బాలబాలికలకు ఎంతో సేవ చేసినటువంటి మహానుభావురాలు. ఆమె సేవలను గురించి మనం ఎల్లప్పుడూ తలచుకునే అవకాశం కల్పించారు ఆమె మన మధ్య లేకపోవడం తీరని లోటు ఆమె ఆదర్శాలను
10-00 a.m. మనం తలచుకుని వాటిని మనం అనుసరించవలసి ఉంది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మదనమోహన్:—అధ్యక్షా, సభా నాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీమతి సంగం లక్ష్మిబాయమ్మ గారు 1948వ సంవత్సరంలో మహాత్మా గాంధీ చనిపోయిన తరువాత, వారి ఆశీస్సులతో ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న చెన్నారెడ్డి గారితో వరంగల్లు వచ్చినప్పుడు నాకు మొదటి పరిచయం కలిగింది. ఆ రోజులలో జాతీయ విద్యార్థి సంఘానికి వరంగల్లులో ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తుండేవాణ్ని. ఆంధ్ర మహాసభ ద్వారా, తరువాత హైదరాబాదు స్టేటు కాంగ్రెసు ద్వారా, నైజాం వ్యతిరేక పోరాటం సాగిస్తున్న రోజులలో వారు ముఖ్యమంత్రిగారితోపాటు, స్వర్గీయులైన కె. వి. రంగారెడ్డిగారు, బి. రామకృష్ణరావు గార్లతోపాటు చాలా త్యాగం, సేవలు చేసిన వారు. ఆ రోజులలో హైదరాబాదు రాష్ట్రంలో మహిళలు ముందుకు రావడం చాలా కష్టంగా ఉండేది. ఆమె ముందుకు రావడమేకాకుండా ఎంతో ధైర్యంతో స్థయిర్యంతో ఆనాటి పరిస్థితులను ఎదుర్కోవడం చాలా ముదావహమని మనవి చేస్తున్నాను. పార్లమెంటు సభ్యురాలిగా ప్రజా కార్యకర్తగా సాంఘిక నిర్మాణ కార్యకర్తగా ప్రజా జీవితంలో అన్ని రంగాలలోను ఆమె పనిచేస్తూ వచ్చారు. వారి మాతృ వాత్సల్యం మరువరానిది. 1948 లో నాకు మొదటి పరిచయమైన తరువాత పది సంవత్సరాల తరువాత వారిని కలుసుకున్నప్పుడు పేరుతో సహా వారు గుర్తించి పరిచయం చేసుకున్నారు. ప్రజా జీవితంలో పనిచేస్తున్న యువకులతోను కార్యకర్తలతోను ఆమె అవినాభావ సంబంధం కల్పించుకునేది. త్యాగం, శీలం అనేవి ప్రజా జీవితంలో క్షీణిస్తున్న ఈ రోజులలో వారు మనకు ఎంతగానో గుర్తుకు వస్తారు. నిర్మాణ కార్యక్రమాలకు రాష్ట్రంలోను, ముఖ్యంగా ఈ ప్రాంతంలో, ఎంతో కొరత ఏర్పడిన మాట వాస్తవం. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. సైపుల్లా బేగ్ :—అధ్యక్షా, పూజ్యులు, సభా నాయకులు చెన్నారెడ్డి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీమతి సంగం లక్ష్మిబాయమ్మగారి అంతిమ యాత్రలో పాల్గొనే అవకాశం నాకు కలిగింది. అక్కడ ఎవరి నోట విన్నప్పటికి ఆమెను గురించి ఎంతో బ్రహ్మాండంగా చెబుతూ వచ్చారు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఆమె మంచి కార్యక్రమాలకు ఎన్నో సంస్థలు స్థాపించి తాడిత పీడిత ప్రజానీకాన్ని పైకి తేవాలని ప్రయత్నం చేశారు. ఆ సంస్థలు ఏవీ కుంటుపడకుండా ముందుకు సాగేట్లు మనం చూడవలసి ఉంది. అవి సదా, సర్వకాలం బాగా సాగేట్లు మనం చూడవలసి ఉంది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :— అధ్యక్షా, పెద్దలందరూ కీర్తిశేషులైన శ్రీమతి సంగం లక్ష్మిబాయమ్మగారి గురించి మాట్లాడారు. 1947 వ సంవత్సరంలో హైదరాబాదు ప్రజా ఉద్యమం ముమ్మరంగా జరిగే రోజులలో మధిర దగ్గర గ్రామాలలో కొంతమంది స్త్రీలను మానభంగం చేసినట్లు తెలిసిన మీదట ప్రొఫెసరు

భన్సాలీ వార్ధానుంచి విజయవాడ కాంపుకు వచ్చారు. వారు ఏ గ్రామాలకు వెళ్ల కూడదని వెళ్లినట్లయితే వారిని అరెస్టు చేస్తారని వారించడం జరిగినప్పటికి వారు వెళ్లడానికి సిద్ధపడ్డారు. వారి వెంబడి లక్ష్మీబాయమ్మగారు ముఖ్యమంత్రి గారి భార్య సావిత్రమ్మ గారు విజయవాడ నుంచి ప్రయాణం చేసి ఆ గ్రామాలు తిరిగి వచ్చారు. అది చాలా సాహసమైన పని. అంతటి సాహసం మొదటి నుంచి ఆమెకు ఉండేది. స్త్రీలకు అన్యాయం జరుగుతోందంటే ఏమీ లక్ష్యపెట్టకుండా ఆమె ముందుకు వచ్చేది. స్వతంత్రం వచ్చిన తరువాత భూదాన ఉద్యమ సందర్భంలో వినోబాభావే గారితో తెలంగాణా గ్రామాలన్నింటిని ఆమె తిరిగి వచ్చింది. ఆమెకు కాలి నొప్పి ఐనప్పటికి ఆమె కాలి నడకను తిరిగి వచ్చింది, అనేక కార్యక్రమాలతోబాటు ఇందిరా సేవా సదన్‌ను స్థాపించారు. ఆ సంస్థ ఆమెకు స్మారక చిహ్నంగా ఉండిపోయింది. రెండు మూడు సార్లు నాతో చెబుతూ వచ్చింది.

గరల్స్‌కి హైస్కూలు నడుస్తున్నది. వారికి వొకేషనల్ ట్రెయినింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని 2, 3 సార్లు ఆమె నాతో చెప్పారు. దానివల్ల బాలికలకు ఉపాధి కల్పనకు అవకాశము వుంటుందనే కోరేవారు. అటువంటిది ఏర్పాటు చేస్తే అది వారి స్మారక చిహ్నముగా వుంటుంది. ఆమె ఆత్మకు శాంతి కల్గాలని భగవంతుని ప్రార్థిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానము బలపరుస్తున్నాను.

10-10 a. m. *శ్రీ జి. వెంకటస్వామి :— కీ. శే. శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారి సంతాప తీర్మానముపైన చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. నేను ఆమె వెంబడి 32 సంవత్సరాలుగా పని చేసే అవకాశము కల్గినది. అనాథ బాలికలకు చదువు చెప్పించి వారిని ఎట్లా పైకి తీసుకొనిరావాలనేదానికి కృషి చేశారు. రాజకీయాలలో, కాంగ్రెసు ఉద్యమాలలో ఆమె చాలవరకు కొండా వెంకట రంగారెడ్డిగారి వెంబడి, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి వెంబడి వుండి, సత్యాగ్రహాలలో పాల్గొని, జైళ్లకు వెళ్లి, సేవ చేసిన ఆదర్శ వనిత. 1950 లో నేను పిల్లవాణ్ణి. హైదరాబాదు జిల్లా నుంచి డెలిగేట్‌గా ఆమెతో పోటీ చేసే అవకాశం నాకు వున్నది. అది వేరు అనుకోండి. ఆమె ఎంతో త్యాగము చేసి స్త్రీలకోసము సర్వీస్ చేసినది. మన సంతాపమును వ్యక్తము చేస్తూ తీర్మానమును ఆమె కుటుంబ సభ్యులకు తెలియచేయాలని ఎంతోమంది మాట్లాడినారు. ఆమె కుటుంబం ఎక్కడ వుంది ? ఆమె కుటుంబము ఆశ్రమమే, ఆశ్రమములో వున్న పిల్లలే ఆమె కుటుంబ సభ్యులు. వారికి నా సానుభూతిని తెలియచేస్తూ ఈ సంతాప తీర్మానమును బలపరుస్తున్నాను.

శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు (కొత్తపేట) :— నేను మొదటిసారిగా ఇక్కడ 1953 లో జరిగిన కాంగ్రెసు సభకు ప్రతినిధిగా వచ్చినప్పుడు శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారిని కలిసే భాగ్యము నాకు కల్గినది. బూర్గుల రామకృష్ణ రావుగారు ముఖ్యమంత్రిగా, రామానందతీర్థ, హైదరాబాదు సంస్థానం కాంగ్రెసు

అధ్యక్షులుగా వున్న రోజులలో కళా వెంకటరావుగారు, పళ్లంరాజుగారు, తిరుమలరావుగార్లతో నేను కూడ యిక్కడకు వచ్చినపుడు మేము సాలార్‌జంగ్ మ్యూజియం చూడడానికి మాకు కారు ప్రొవైడ్ చేయించి సంగతి నాకు జ్ఞాపకము వస్తున్నది 1956 లో మనము యిక్కడకు వచ్చినతరువాత ఆమె జీవితం మన ముందు వుంది. పొలిటికల్ లాయల్టీస్‌కి కొరత ఏర్పడుతున్న ఈ దశలో ఆమె జీవితమంతా చెక్కుచెదరకుండా చివరివరకు వున్న విషయాన్ని గుర్తుకు తెచ్చుకొనవలసిన అవసరం వుంది. సంఘ సేవకురాలుగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకొనవలసివుంటుంది. ఆమె మరణముపట్ల నా సంతాపమును వ్యక్తము చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కల్గాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :—కీ.శే. శ్రీమతి సంగం లక్ష్మిబాయిగారితో నాకు పరిచయం 1950 నుంచి వుండి.ఆమె ప్రముఖ రాజకీయ నాయకురాలు.స్వాతంత్ర్య పోరాటములో నిజాముతో జరిగిన పోరాటములో పాల్గొని వీరవనితగా రాణింపుకు వచ్చినవారు. సంఘసేవలో నిమగ్నమై, నిరంతర కృషి చేసిన పుణ్యవతి ఇంత త్వరగా దివంగతురాలు కావడం మన సంఘానికి తీరని లోటుగా భావిస్తున్నాను. గౌరవ సభ్యులు, సభానాయకులు వెలిబుచ్చిన సెంటిమెంట్సుతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి కల్గాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియ చేస్తున్నాను. ఆమెపట్ల గౌరవసూచకముగా సభ అంతా రెండు నిమిషాలు లేచి నిలబడి మౌనమును పాటించాలని కోరుతున్నాను.

The question is:

"This House places on record its deep sense of sorrow at the demise of Smt. Sangam Laxmi Bai, a former member of the Andhra Pradesh Legislative Assembly and a former Deputy Minister in the erstwhile Hyderabad State and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The Motion was adopted nem con all members standing in silence for two minutes.

Mr. Speaker :—Now Papers to be laid on the Table....

## PAPERS LAID ON THE TABLE

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మార్చి 27న శాసన సభను అడర్న్ చేసిన తరువాత 28, 29 తేదీలలో సభను ప్రోరోగ్ చేసి, 30, 31 తేదీలలో వరుసగా 8 ఆర్డినెన్సులు జారీ చేసే పద్ధతి మన పార్లమెంటరీ సాంప్రదాయానికి మంచిది కాదు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు, శాసన సభను పిలువడం సాధ్యంకాకపోయినపుడు గవర్నరుగారిచేత ఆర్డినెన్సులు జారీ చేయించే అధికారం రాజ్యాంగంలో పొందుపరచబడివుంది. ఈ రోజున శాసన సభను ప్రక్కకు నెట్టి, అధికార పార్టీకి ఎట్లాగూ మెజారిటీ వుంటుంది కాబట్టి మంత్రివర్గము యిష్టము వచ్చిన విధంగా ఆర్డినెన్సుల ద్వారా పరిపాలించే పద్ధతి ద్యోతకమవుతున్నది. ఒక ఆర్డినెన్సు కాదు, 8 ఆర్డినెన్సులను జారీ చేశారు. వీటికి 6 మాసాలలోగా ముద్ర వేయాలి.

మిష్టర్ స్పీకర్ :—తమరు చెప్పేది ఏమైనప్పటికి అది రూలు ప్రకారము జరిగింది.

శ్రీ పి. సుందరయ్య :—పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం లేదు.

మిష్టర్ స్పీకర్ :—మీ సెంటిమెంట్స్‌ని మీరు ఎప్పుడైనా ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు.

శ్రీ పి. సుందరయ్య :—సభా సాంప్రదాయాలను అగౌరవ పరిచే విధంగా ఆర్డినెన్సులను జారీ చేస్తూ పాలన సాగిస్తున్నారు. తమరు శాసన సభను సైనిడై అడ్జర్న్ చేయకుండా వుంటే అధికారం మీ చేతులలో వుండేది. శాసన సభ హక్కులను రక్షించే అధికారం మీ చేతులలో వుంది. మీరు సైనిడై అడ్జర్న్ చేయకుండా వుంటే ప్రభుత్వం ఆర్డినెన్సులు జారీ చేయలేదు. ఆ పరిస్థితులలో ఆ స్పీకరుగారిని తొలగించి వారు చెప్పినట్లు నడుచుకునే స్పీకరును తీసుకువచ్చే చేసే పద్ధతి వస్తుందనుకోండి మిమ్ములను ప్రక్కకు నెట్టి, వున్న వాస్తవాలను చెప్పకుండా శాసన సభను సైనిడై అడ్జర్న్ చేసిన తరువాత అసెంబ్లీని ప్రోరోగ్ చేసి ఉన్నత సంప్రదాయాలను భగ్నము చేసే విధంగా ఆర్డినెన్సులను జారీ చేసే పద్ధతి జరుగుతున్నది. ఇకముందైనా ఇటువంటివి రాకుండా చేయాలి. శాసన సభను పిలిచి పాస్ చేసే పద్ధతి చూడాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker: I have to work within the four corners of the Constitution.

)-20 a.m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, శాసన సభ సమావేశాలను పిలిచి ఇక్కడ ఆవసరమైన చట్టాలు, వాటికి సవరణలు చేసుకునే పద్ధతి జరగడం పార్లమెంటరీ సాంప్రదాయం. శాసన సభ సైనిడై అడ్జర్న్ అయిన తరువాత ప్రోరోగ్ చేసి ఆర్డినెన్సులు యిస్యూ చేసి, తరువాత పోస్టుమార్టం లాగ వాటిని శాసన సభ ముందుకు తీసుకురావడం పార్లమెంటరీ సాంప్రదాయాల ఉద్దేశానికి ఎంతమాత్రము సరిపడేదికాదు. శాసనసభ యొక్క బాధ్యతకు, శాసనసభయొక్క సాంప్రదాయాలకు భిన్నమైన అలవాటును ప్రవేశపెడుతున్నారు. దీనిని ఎవరో ఒకరు ప్రవేశపెట్టారని కాదు. ఇది ప్రభుత్వాలకు అలవాటు అయినది. దీనిని ఖచ్చితమైన సాంప్రదాయంగా, పద్ధతిగా. ఈ ప్రభుత్వం నిర్వహించడం ఏమాత్రం న్యాయం కాదు. అధ్యక్షులుగా మీరు శాసనసభ్యుల యొక్క హక్కులను రక్షించవలసివుంది, బాధ్యతగల వ్యక్తిగా మీరు చొరవ తీసుకుని శాసనసభా సమావేశాలు పిలచిన తరువాత చట్టాలు తేవాలి కాని ఆర్డినెన్స్‌ను తెచ్చే పద్ధతిని సాధ్యమయినంతవరకూ తగ్గించి శాసనసభా ప్రయోజనాలను కాపాడాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ :—కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ వున్నప్పుడు మనం ఏమి చేయగలము? కాన్‌స్టిట్యూషన్ ఎమెండ్ చేస్తే ఫరవాలేదు. Unless the Constitution is amended, there is no other way.

Sri S. Jaipal Reddy:—We want the spirit of the Constitution.

Mr. Speaker :—Within the four corners of the Constitution....

Sri Ch. Rajeswara Rao ;—Within the four corners of the Constitution also it has got the spirit and content of the Constitution.

Sri S. Jaipal Reddy : – Even the letter of the Constitution says that the House is not in Session. మార్చి ఆఖరు వరకూ సెషన్ వున్నప్పుడు బిజినెస్ లేదని సెషన్‌ను ఎడ్జరన్ చేసి వెంటనే ప్రొరోగ్ చేసి —Even the letter of the Constitution has not been confirmed to.

మిస్టర్ స్పీకర్:—కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్‌లో హౌస్ సెషన్‌లో లేనప్పుడు ఆర్డినెన్స్ తీసుకురావచ్చునని వుంది. అప్పుడు సెషన్‌లో లేదు కనుక ఆర్డినెన్స్‌లు తెచ్చారు.

శ్రీ గౌతు లచ్చన్న :—టెక్నికల్‌గా మాట్లాడటం కాదు అధ్యక్షా, శాసన సభా సాంప్రదాయం, గౌరవం దీనివల్ల కాపాడబడుతుందా లేదా అన్న సమస్య మీ ముందుకు తీసుకురాబడింది. టెక్నికల్‌గా ఇది సరిగా వున్నదా లేదా అనేది చెప్ప టానికి మీరు శ్రమ పడనక్కర లేదు.

మిస్టర్ స్పీకర్ :—ఎంత శ్రమపడినా విథిన్ ది ఫోర్ కార్నర్స్....

శ్రీ గౌతు లచ్చన్న :—దాని గురించి మీరు బాధపడవలసిన పనిలేదు. మార్చి 30వ తేదీ నుండి మే 18వ తేదిలోగా 8 ఆర్డినెన్సులు తీసుకువచ్చారు. శాసనసభ వాటిని రాటిఫై చేసే బాడీగా రూపొందించడం సవ్యమని మీరు చెబుతున్నారా ? ఈ సాంప్రదాయం రోజురోజుకు పెరుగుతున్నది. అది సత్‌సాంప్రదాయమని మీరు భావించగలరా ? ఆర్డినెన్స్ జారి చేసే అధికారం వారికి లేదని ఎవరూ చెప్పడంలేదు. కాని దానికీ ఒక సాంప్రదాయం వుంది. కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ వుంది కదా అని చేయడం నోరు వుంది కదా అని దొరికిందంతా తింటే అజీర్తి చేసి డాక్టరు దగ్గరకు పోవలసివస్తుంది. ముఖ్యమంత్రిగారు ఇకముందు యిటువంటివి జరగకుండా చూడటానికి హామీ ఇచ్చేందుకు తమరు ఏమైనా అలోచించగలరా అని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇకముందు అటువంటి సాంప్రదాయం లేకుండా చూస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—సాంప్రదాయం వున్నా కాన్‌స్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఏమీ చేయలేము కదా.

శ్రీ పి. సుబ్బయ్య :—కాన్‌స్టిట్యూషన్‌లో వున్నది చూడండి.

మిస్టర్ స్పీకర్ :—నేను ఎవరికి అవకాశం ఇవ్వను. బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో మాట్లాడాము....

శ్రీ ఎం. ఓంకార్ :—బిజినెస్ ఎడ్వైజరీ కమిటీకి, దీనికి సంబంధం లేదు. దీనిపై ఇదివరకు స్పీకర్స్ ఇచ్చిన రూలింగ్స్ వున్నాయి. ఆర్డినెన్స్‌లు తేవడం మంచిదికాదు అని ఇచ్చిన రూలింగ్స్ వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—ఆ రూలింగ్స్ నాకు పంపండి, నేను చూస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను ఇవ్వనక్కరలేదు. సెక్రెటరీగారిని అడగండి. ఇదివరకు దశరథరామిరెడ్డిగారు యిచ్చింది. Legally the Government may be competent to issue Ordinances but the question is propriety. ఇలా చేయడం మంచిదికాదు, హౌస్‌ను అగౌరవపరచినట్లు అవుతుంది అని వారు స్పష్టంగా చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—అటువంటి రూలింగ్స్ వున్నాయేమో నేను చూస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య :—మనం ఆర్డినెన్సులు పాస్ చేయటమా లేక చట్టాలను రూపొందించటమా అనేది ముందు తేల్చుకోవాలి. ఇకముందు అయినా ఇటువంటివి జరుగకుండా చూస్తామని తమరు హామీ ఇవ్వాలి.

* డా. ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఆర్డినెన్సులకు సంబంధించి బిజినెస్ ఎడ్వైజరీ కమిటీలో సుందరయ్యగారు ప్రస్తావించారు. అక్కడ నేను మనవి చేశాను. విధిగా ఆర్డినెన్సులు తేవాలని మా ఉద్దేశము కాదు. గ్రామ పంచాయతీలకు సంబంధించి టెక్నికల్ లెకూనాను భర్తీ చేయడానికి తెచ్చాము. నేను గౌరవ సభ్యుల ఫీలింగ్‌ను అర్థం చేసుకున్నాను. గౌరవిస్తున్నాను ఇదివరకు రూలింగ్స్ వున్నాయని ఓంకార్ గారు చెప్పారు, వాటిని పరిశీలించండి. మీరు ఆదేశించినట్లు చేస్తాము. కాని అప్పుడప్పుడు తప్పనిసరిగా తేవలసివస్తే దానిని ప్రతిపక్ష సభ్యులు, ప్రతిపక్ష నాయకులు గమనించి, అర్థం చేసుకుని సహకరిస్తారని ఆశిస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### A.P. Gram Panchayats (Amendment) Ordinance, 1979

Sri M. Baga Reddy: - Sir, I beg to lay on the Table:

"A copy of the A.P. Gram Panchayats (Amendment) Ordinance 1979 (A.P. Ordinance No 5 of 1979) as required under sub-clause [a[ of clause [2] of Article 213 of the Constitution of India".

### A.P. Gram Panchaayats and Panchahat Samithis and Zilla Parishads (Amendment) Amending Ordinance, 1979.

Sri M. Baga Reddy:-Sir, I beg to lay on the Table:

"A copy of the A.P. Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Amending Ordinance, 1979 (A.P. Ordinance No. 6 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India".

Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 3 of 1979.)

Sri P. V. Chowdary :—Sir, I beg to lay on the Table a copy of the Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 3 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1979.

Sri P. V Chowdary :—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 4 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Ordinance, 1979.

Sri P. V. Chowdary :—Sir, I beg to lay on the Table a copy of 10-30 a.m. the Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 7 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Visakhapatnam Municipal Corporation Ordinance, 1979.

Sri P. V. Chowdary :—Sir, I beg to lay on the Table a copy of the Visakhapatnam Municipal Corporation Ordinance. 1979 (Andhra Pradesh Ordinance No. 8 of 1970) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Hyderabad Municipal Corporation (Amendment) Ordinance, 1979.

Sri P.V. Chowdary :—Sir. I beg to lay on the Table a copy of the Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 9 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Tirumala Tirupathi Devasthanams Ordinance, 1979.

Sri P. V. Chowdary :—Sir, I beg to lay on the Table a copy of the Tirumala Tirupathi Devasthanams Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 10 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

Mr. Speaker :—Papers laid on the Table.

## PAPER PLACED ON THE TABLE

re : Report on the decision of the Business Advisory Committee.

Dr. M. Channa Reddy :—Sir, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committeee taken at its meeting held on 14th June, 1977.

Mr Speaker :—Paper laid on the Table.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker —Now Mr. Chowdary to move the Bill for introduction.

శ్రీ గౌతు లచ్చన్న :--అధ్యక్షా, 329 క్రింద ఒక నోటీసు ఇచ్చాను ఐ.డి.ఎల్‌లో స్ట్రైకు జరిగిపోతున్నది. ఈవేళ 12వ రోజు. దాని ఇంపార్టెన్సును మీరు గుర్తించాలి. ఇది చాలా సీరియస్ మాటర్. నిన్న వారందరూ మీ దగ్గరకు రావాలని అనుకున్నారు. నిన్న మన హౌసు అడ్జెర్న్ అవడం వల్ల సెక్రటేరియట్‌కు వెళ్ళారు ముఖ్యమంత్రిగారిని ఛాంబర్‌లో కలుసుకొని తెలియజేసాము. వారు కార్మిక మంత్రిగారితో మాట్లాడతామని అన్నారు. అప్పట పరిస్థితి ఎలాగ పరిణమిస్తుందో తెలియదు, అందుచేత ఈవేళ ఈ 329ను ఎలా చేస్తే బాగుండేది. దానిని గురించి ముఖ్యమంత్రిగారు, కార్మిక మంత్రిగారు ఏదైనా ఒక మాట చెబితే బాగుంటుంది.

* శ్రీ జి. వెంకటస్వామి :— అధ్యక్షా, ఐ.డి.ఎల్‌లో యూనియన్‌వారు చేసుకున్న ఎగ్రిమెంటు కాలం 3 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత క్రొత్త డిమాండ్సును యూనియన్ తరపునుంచి పెట్టుకున్నారు. దానిమీద నోటీసు ఇచ్చారు. యూనియన్ నాయకులు కమీషనరుగారికి, జాయింటు కమీషనరుగారికి మనవి చేసుకున్నారు తరువాత కమీషనరు లెవెల్‌లో కావడం లేదని, నన్ను చూడమని అన్నారు. అప్పుడు మేనేజిమెంటును, యూనియన్ నాయకులను పిలిపించడం జరిగింది. మేము చాలాసార్లు కూర్చున్నాము. రాత్రి 2, 3 గంటలవరకు కూడా మాట్లాడడం జరిగింది. వేజెస్ ఇంక్రీజు విషయంలో మేము తయారుగా లేము, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు డెసిషను తీసుకున్నారు అని మేనేజిమెంటువారు అన్నారు. కాని ఇన్‌సెంటివ్‌లో ఇంక్రీజు చేస్తామని మేనేజిమెంటువారు అన్నారు. కాస్టు ఆఫ్ ఇండెక్సు పెరిగింది. దీనివల్ల మొత్తం పబ్లికు సెక్టారువారు కాని ప్రయివేటు సెక్టారు వారు కాని అందరూ వేజెస్ ఇంక్రీజు చేసుకొంటూ పోతున్నారు, వేరే ఇండస్ట్రీస్‌కు, ఈ ఇండస్ట్రీకి డిస్‌పారిటీ ఉంటే ఇండస్ట్రియల్ పీస్ ఉండదు, వేజెస్ పెంచాలని నేను

అన్నాను. అందులోను మీది ప్రాఫిట్ వచ్చే ఇండస్ట్రీ కూడా అని చెప్పాను, దానికి వరదరాజన్ అనే అయన మేనేజింగు డైరెక్టరుగా ఉన్నారు. అప్పుడు అయన ఇది బోర్డు డెసిషను అని చెప్పారు. మీ దగ్గర మినిమం వేజ్ 411 రూపాయలు ఉంటే వేరే ఇండస్ట్రీస్‌లో 600 పైన ఉంది, ఇంత డిస్పారిటీ ఉంటే బాగుండదు, మీ డైరెక్టర్స్‌తో మాట్లాడి చేయమని చెప్పాను. వారు 15 రోజులు టైము కావాలంటే ఇచ్చాము. వారు పోయి మాట్లాడి 70 రూపాయలవరకు వచ్చారు. ఇండోనిప్పన్ లాంటి చిన్న ఇండస్ట్రీలో 530 రూపాయలవరకు ఉంది, ప్రయివేటు సెక్టారులో 600 రూపాయలవరకు పోయారు, కనీసం మీరు 500 రూపాయలకు అయినా తీసుకొని రావాలని చెప్పాను ఇప్పుడు 411 రూపాయలు ఉంది, ఇంకా 89 రూపాయలు పెంచమని అన్నాను. దానిని వారు ఒప్పుకొనడం జరిగింది. లేబరు కమీషనరు దగ్గర డ్రాఫ్ట్ ఎగ్రిమెంటు అయింది. సంతకాలు అయినాయి. ఆ రోజున హంగర్ స్ట్రయిక్ జరుగుతూ ఉంటే అది లేపి వేసాను. ఇది మేము ఏమైతే చేసామో అది ఫైనల్ సెటిల్‌మెంటు కాక ముందే మేనేజిమెంటు కావాలని దానిని బైట పబ్లిష్ చేసారు. ఫైనల్‌గా సంతకాలు పెట్టే వరకు దీనిని బైట పెట్టవద్దని చెబితే మేనేజిమెంటు బైట పెట్టి వేసింది. ఇందులో మేనేజిమెంటువారు పాలిటిక్సు ప్లే చేశారు. వేరే గ్రూప్‌వారు ఈ గ్రూపు వారిని నెత్తులు పగుల గొడితే నా దగ్గరకు వచ్చారు ఫైనల్‌గా సంతకాలు కాకుండా దానిని బయట ఎందుకు పెట్టాలని అంటే మేము బయట పెట్టాము మీరు ఏమైనా చేయండని మేనేజిమెంటు వారు అన్నారు. ఇప్పుడు యూనియన్ వారు 89 రూపాయలు విత్ డి.ఎ. కావాలని అన్నారు. మీరు ఆ విధంగా ఇవ్వాలని అంటే ఇప్పుడు మేనేజిమెంటు వెనుకకు పోతున్నది. దానికి ప్రెసిడెంటు నరేంద్ర. అయన ఫాస్టింగు చేస్తున్నారు. గవర్నమెంటుకు, వర్కర్సుకు ఇంటిమేషన్ లేకుండా మేనేజిమెంటు వారు లాకవుట్ చేసారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కూడా వారిని అడిగారు. మేనేజిమెంటు వారు ఇంటిమేట్ చేయకుండా లాకవుట్ చేయడం అన్యాయం. నేను ఇప్పుడే రిపోర్టు ఫైలు అంతా చూసి వచ్చాను. లాకవుట్‌ను ప్రొహిబిట్ చేసే ఆర్డర్లు ఇస్యూ చేస్తున్నాము. వారి ఇతర చిన్న డిమాండ్సును కోర్టుకు రిఫర్ చేయడం జరిగింది, ప్రొహిబిట్ ఆర్డర్లు ఇస్యూ చేసిన తరువాత ఏమి పొజిషను ఉంటుందో రేపు కాని ఎల్లుండి కాని మనవి చేస్తాము.

శ్రీ పి. సుందరయ్య :—ఐ.డి.ఎల్. గురించి హిందూలో పత్రికటించారు. బేసిక్ 10-40 a.m.
వేజి స్ట్రక్చరులో 89 రూపాయలు చేస్తామని ఎగ్రిమెంటు కుదిరిందని ఉంది. బేసిక్ వేజస్ అని పెట్టినప్పుడు డి.ఏ. కూడా ఆటోమేటిక్‌గా ఇవ్వవలసి వస్తుంది. వారు ప్రకటించిన ఎగ్రిమెంటులోనే ఉంది. తరువాత కుంటి కారణం చెబుతున్నారు. ఇప్పుడు నువ్వు ఇంత మినిమం ప్రొడ్యూస్ చేస్తేనే తప్ప ఇవ్వము అంటున్నారు. ఇది మొదట ఎగ్రిమెంటులో లేదు. నెగోషియేషన్సు పోవలసిందే తప్ప, 89 రూపాయలు మేము ఒప్పుకున్నాము అన్న తరువాత మరల పేచీ పెట్టడం బాగా లేదు. గవర్నమెంటు పర్మిషను లేకుండా లాకౌటు చేయడానికి వారికి హక్కులేదు. దీనికి ప్రొసిక్యూషను చేస్తామని మీరు అంటున్నారు. అంతేకాదు, ప్రివెంటివ్ డిటెన్షన్ ఏక్టు క్రింద యజమానులను చర్య తీసుకోవచ్చు. ఆ ఫేక్టరీ గవర్నమెంటు స్వాధీనం చేసుకోవచ్చు.

శ్రీ జి. వెంకటస్వామి:—వారికి ప్రాసిక్యూషను నోటీసులు కూడా ఇచ్చినాము.

శ్రీ పి. సుందరయ్య:—అయితేనేమి, వారు ఏదో ఒక బెయిల్ తెచ్చుకుంటారు. మీరు ఆ మేనేజిమెంటును తీసుకుంటే వారికి బుద్ధి వస్తుంది. ఆ రకంగా చర్య తీసుకుంటామని గవర్నమెంటు చెబితే, గవర్నమెంటు మువ్ అయింది, మేమంతా పట్టించుకుంటున్నాము అని చెప్పి ఆ నరేంద్రగారిని దీక్ష విరమింపచేస్తాము ఆ మేనేజిమెంటును తీసుకోమని కోరుతున్నాను.

* శ్రీ జి. వెంకటస్వామి:—నేను ఈవేళే ఏక్షను మొదలుపెట్టాము ఈవేళే పూర్తి చేయాలి అంటే బాగుండదు. రెండు రోజులు మాకు సమయం ఇవ్వండి ప్రభుత్వము చాల ఆలోచనలు చేసి అడుగు వేస్తున్నాము. పోలీసు కమిషనరుగారితో మాట్లాడి రేపో ఎల్లుండో ఏదైనా దారి కుదరవచ్చు అనే విశ్వాసం నాకు ఉంది అని శ్రీ సుందరయ్యగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—ఈలోగా మేము తప్పకుండా 89 రూపాయలు బేసిక్ వేజిలో ఇన్క్లూడు అయ్యేట్లుగా ప్రభుత్వం తగిన న్యాయమైన చర్య తీసుకుంటుంది అని ప్రభుత్వం హామీ ఇస్తే మేము నరేంద్రగారితో ఉపవాసము విరమించమని కోరడానికి వీలుంటుంది. మంత్రిగారు దీనికి తమ ఆమోదాన్ని తెలియజేస్తారా?

శ్రీ జి వెంకటస్వామి:—ఇప్పుడే బయట నాయకులతో బంగారు లక్ష్మన్, రామారావుగార్లతో మాట్లాడినాను. వారు మీతో కూడా మాట్లాడవచ్చు.

శ్రీ గౌతు లచ్చన్న:—మాట్లాడారా లేదా అని కాదు నేను ఇన్ఫర్మేషను అడిగింది. ఈ 89 రూపాయలు బేసిక్ వేజిలో కలపడం అనేది అది న్యాయమైన సమస్య అమలు అయ్యేట్లుగా అవసరమైన చర్య ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తారా?

*శ్రీ జి. వెంకటస్వామి:—తమకు తెలిసిన విషయమే మేనేజిమెంటు బ్రేక్ అయింది. దానిని మళ్లీ లెవెల్కి మెయిన్టెయిన్ చేయాలి. మేము మా తరఫునుంచి ఏమి చేయాలో అందరికి తెలుసును. మేము చేస్తూ ఉన్నాము. ఎగ్రిమెంటు కుదిరించాలి. ఇండస్ట్రీ ఓపెను కావాలి. ప్రొడక్షను లోనికి రావాలి. ఇవి అన్నీ ఉన్నాయి కాబట్టి దీనిపైన ప్రభుత్వము తరపున చేయించిన ఎగ్రిమెంటుకి పూర్తిగా ప్రభుత్వము అనుకూలంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

## GOVERNMENT BILLS

re: The Tirumala Tirupathi Devasthanams Bill, 1979

Sri P. V. Chowdary:—I beg to move for leave to introduce the Tirumala Tirupathi Devasthanams Bill, 1979.

Mr. Speaker:—Motion moved.

శ్రీ గౌతు లచ్చన్న:—తిరుమల తిరుపతి దేవస్థానము యొక్క బిల్లుయొక్క వివరాల లోనికి నేను వెళ్ళడం లేదు. సంప్రదాయానికి విరుద్ధముగా వారు పర్మిషను అడుగుతున్నారు కాబట్టి మా ప్రొటెస్టును తెలియజేస్తున్నాము. వారికి మెజారిటీ ఉంది

పర్మిషను తీసుకుంటారు. కాని సాంప్రదాయం రీత్యా మేము పర్మిషను ఇవ్వము ఇది తప్పుడు సాంప్రదాయం.

శ్రీ పి. సుందరయ్య:—శాసన సభను ఒక పర్యాయం ప్రోరోగు చేసినతరువాత రెండవ సారి పిలిచేదానికి మధ్య 6 మాసాలు ఉండాలి అని కాన్‌స్టిట్యూషనులో ఉంది అది అంతా ఎందుకు అని ఆర్డినెన్సు తెచ్చి పరిపాలన చేసుకోవడం జరుగుతోంది, ఆర్డినెన్సు రూపంగా వచ్చిన ఏ బిల్లు కూడా మేము పర్మిషను ఇవ్వకూడదు అనుకుంటు న్నాము. అధ్యక్షా, ఆ రోజున మీరు హవుసుని సైనడై అనకుండా 6 వ తేదికి ఎడ్జార్న్ చేస్తున్నాను అని అన్నట్లయితే——

Mr. Speaker:—With the permission of the House, usually the House would be adjourned sine die. How can I anticipate things ?

శ్రీ పి. సుందరయ్య:—మీరు చేసినది తప్పు అని మేము అనలేము ఎందు కంటే గవర్నమెంటు మీకు కూడా చెప్పకుండా మీ వెనకాల చేస్తున్నది అని మాకు అర్థము అయింది. మేము ఇట్లా ఆర్డినెన్సు తేబోతున్నాము అని మీకు కూడా చెప్ప కుండా చేశారు కాబట్టి ఇది ఫ్రాడ్ ఆన్ ది కాన్‌స్టిట్యూషన్ అని నా పాయింటు. ఈ ఆర్డినెన్సు పద్ధతి అనేది ఎక్స్‌ట్రార్డినరి పరిస్థితులలో మాత్రమే ఉండేది ఇప్పుడు ఇది నార్మల్ ప్రాక్టీసు అవుతున్నది కాబట్టి శాసన సభా సంప్రదాయంలో ఏదో కాంట్ర వర్షియల్ బిల్లు అయితే తప్ప ఇంట్రడక్షన్ స్టేజిలో వ్యతిరేకించ కూడదు అని ఉన్నా అర్జన్సీ లేకపోయినా ఆర్డినెన్సుగా వచ్చిన దానిని లీగల్ చేయడానికి తెచ్చిన బిల్లు కాబట్టి దీనిని ఇంట్రడక్షన్ స్టేజి లోనే అపోజు చేస్తున్నానని నా ప్రొటెస్టు తెలియ జేస్తున్నాను. ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—ఎమర్జన్సీకి సంబంధించిన అత్యవసర పరిస్థితి దీనికి ఉన్నట్లయితే ఆలోచించవలసిన అవకాశం ఉంది, ఇంతకుముందు చట్టంలో కూడా ముఖ్యమంత్రిగారు శాసన సభా సాంప్రదాయము ఇది వరకు ఉన్న అనుభవాలు రూలింగ్సు దృష్టిలో పెట్టుకొని మేము కూడా ఈ వైఖరి మార్చుకుంటాము అని వాగ్దానం కూడా చేశారు. ఈ బిల్లును ఇప్పుడు ప్రవేశ పెట్టవలసిన అర్జన్సీ లేదు. దీనిని ఉపసంహరించుకోవాలని, దీనికి ఇలాగే మేము సపోర్టు ఇవ్వడం న్యాయం కాదని వీలు కాదని మనవి చేస్తున్నాను.

Sri E. Ayyapu Reddy (Panyam)—When the Ordinance has been converted into the Bill, atleast the concerned Minister should explain the circumstances under which the Government had to bring this Bill Even at the stage of introduction he must explain the reason which compelled to issue and pass that Ordinance. If the Hon'ble Minister is not going to explain it is not good.

This Motion requires discussion.

Sri E. Ayyupu Reddy :—We are entitled to express our opinion on that. It is not as if it is a routine matter.

10-50 a.m. మిస్టర్ స్పీకర్ :-ఇంట్రడక్టరీ స్టేజిలో వారు ఎక్స్ప్లెయిన్ చేసే పరిస్థితిలో....

Sri E. Ayyapu Reddy :—The usual rule is that permission will be granted. That does not mean the Government has no duty or responsibility to explain as to why they are introducing that bill at this stage. Is the Chair aware under what circumstances the Ordinance was brought I don't know and everybody are not aware. We read in the press that an Ordinance has been issued' Even in the Press they did not reveal the circumstances, the situation which compelled the Government to issue an Ordinance. Even now it is not known.

మిస్టర్ స్పీకర్ :—ఎనాక్టుమెంట్, ఆబ్జక్టివ్‌లో వుంది

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి:—ఏ పరిస్థితిలో ఆర్డినెన్స్ వచ్చింది. కాజెస్ ఎక్స్ప్లెయిన్ చేయవచ్చు కదా.

మిస్టర్ స్పీకర్ :—ఇది కొత్త సంప్రదాయం, అ సంప్రదాయం మనకు లేదు, ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు ..... ....

శ్రీ ఇ. అయ్యప్పరెడ్డి:—ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు ఆర్డినరిగా ఎక్స్ప్లెయిన్ చేయాలి.

Mr. Speaker : –I don't see there is any point of order in this.

The question is .

That leave be granted to introduce the Tirumala Tirupathi Devasthanams Bill, 1979.

(The members from Opposition pressed for a division)

The House divided thus :

Ayes ...112

Noes... 52

Neutrals : Nil

The motion was adopted and the Bill was introduced.

re: The Visakhapatnam Municipal Corporation Bill, 1979.

Sri P. V. Chowdary :-Sir, I beg to move for leave to introduce the Visakhapatnam Municipal Corporation Bill, 1979.

Mr. Speaker :-Motion moved.

శ్రీ పి. సుందరయ్య :—రేపు గుంటూరు, విజయవాడకు కూడా కార్పొరేషను అంటారు. కార్పొరేషన్స్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. కాని ఇది ఆర్డినెన్స్ ద్వారా చేయవలసిన పని కాదు. కాబట్టి డిలే చేయవలసింది.

ఏప్రిల్‌లో ఎమర్జెన్సీ ఏమీ లేదు కన్‌సర్న్‌డ్ ఆఫీసర్స్‌కి తెలియదా ఈ బిల్స్ తేవాలని. గవర్నమెంటుకు మెజారిటీ వుంది కాబట్టి ఆర్డినెన్స్ తెస్తే అసెంబ్లీలో ఎట్లాగూ ఆమోదింపబడుతుంది కాబట్టి నిర్లక్ష్యవైఖరి. ఇది ఆర్డినెన్స్‌ను క్లారిఫై చేసే బిల్లు కాబట్టి దీనిని ఇంట్రొడక్టరీ స్టేజ్‌లో కూడా మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—మున్సిపల్ కార్పొరేషన్ బిల్లు చాలా అవసరం కావచ్చు దానికి అవసరమైన అత్యవసర పరిస్థితి లేనందున ఆర్డినెన్స్‌ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానానికి నిరసన తెలుపడానికి మేము వ్యతిరేకత తెలియజేస్తున్నాం.

శ్రీ గౌతులచ్చన్న :—విశాఖపట్టణం మునిసిపాలిటీని కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసే విషయంపైన వ్యతిరేకత కాదు. అది కార్పొరేషన్‌గా డిక్లేర్ చేసినప్పుడు దానికి కావలసిన రక్షణలు వగైరా ఆర్డినెన్స్‌లో కూడా వారు ఇష్టం వచ్చినట్లు వ్రాసుకున్నారు. శాసన సభముందు బిల్లు లేకుండా ఆర్డినెన్స్ రూపంగా తెచ్చారు. శాసన సభ్యులకు తమ అభిప్రాయాలను చెప్పే అవకాశం వుండవద్దా? కార్పొరేషన్‌గా అభివృద్ధి చేయడం అనేదానికి వ్యతిరేకత కాదు. ఆర్డినెన్స్ తీసుకువచ్చినపుడు సభ్యులు తమ అభిప్రాయాలను ముందుగా చెప్పే అవకాశం ఇవ్వలేకపోయినందుకు వ్యతిరేకంగా మేము ఈ లీవ్‌ను నిరాకరిస్తున్నాము.

Sri S. Alwar Dass (Visakhapatnam I) :—Point of order. A Member should give prior notice to object for the introduction of any Bill. Whether our friends have given prior notice ?

Sri P. Sundariah :—The rule itself is unconstitutional.

Sri E. Ayypu Reddy :-- Whenever a motion is moved, every Member is entitled to speak. If a motion can be opposed or accepted without a discussion, we will oppose such a rule. That is not the spirit of the rule.

Sri S. Alwar Dass : - They should have given prior notice.

Mr. Speaker:— You are quite in order.

శ్రీ పి. సుందరయ్య :—అసలు పాయింట్ ఏమిటంటే నిన్నసాయంకాలం ఈ రోజు మూవ్ చేస్తున్నాము అని పేపర్స్ డిస్ట్రిబ్యూట్ అయ్యాయి. ఎప్పుడు నోటీస్ ఇవ్వాలి? మాకు తెలిసిన తర్వాత 24 గంటల టైము మాకు వుండాలి. నిన్న బి.ఏ.సి.లో చర్చించిన దాకా, ఈరోజు ఇక్కడికి వచ్చినదాకా ఈరోజు పెడతారని మాకు తెలియదు. అది తెలిసిన తర్వాత 24 గంటల టైము వుండాలి. మేము అపోజ్ చేయదలచుకున్నాం.

మిస్టర్ స్పీకర్ :—మీరు తెలుసుకున్న తర్వాత నాకు రిటన్‌గా ఇవ్వవచ్చు కదా.

శ్రీ పి. సుందరయ్య :—రూల్ కానిస్టిట్యూషనల్ కాదు.

మిస్టర్ స్పీకర్ .—కానిస్టిట్యూషన్‌కు వ్యతిరేకంగా ఏముంది? యూ రీడ్ ది రూల్.

శ్రీ పి సుందరయ్య : — ఒక మోషన్ తెచ్చినప్పుడు దానిని వ్యతిరేకించడానికి నోటీస్ ఇవ్వాలంటే నోటీస్ రూల్స్ వున్నాయి.

మిస్టర్ స్పీకర్ —మిమ్ములను వ్యతిరేకించవద్దు అనే రూల్స్ లేవు. కాని ఇంట్రొడక్టరీ స్టేజిలో అపోజ్ చేయదలచుకున్నప్పుడు మీరు వ్రాతపూర్వకంగా యివ్వాలి.

The rules were passed by the House and you want an amendment to the rules.

Sri P. Sundaraiah: You can't make rules which go contrary to the Constitution itself.

మాకు ఇచ్చిన తర్వాత 24 గంటల టైము వుండాలా లేదా ?

11-00 a.m. మిస్టర్ స్పీకర్:—బిఫోర్ కమెన్స్‌మెంట్ అఫ్ ది సిట్టింగ్ అంటే కనీసం ఒక నిమిషం ముందైనా యివ్వవచ్చు.

Provided that the member who wishes to oppose shall write in advance before the commencement of the sitting

You have got every right to do it. Nobody is barred from doing it.

శ్రీ పి. సుందరయ్య: —అట్లయితే ఇది అవుట్ అఫ్ ఆర్డర్. మొదట బిల్లు మేము అపోజ్ చేశాం మేము నోటీసు ఇచ్చాం.

మిస్టర్ స్పీకర్:—మీరు ఇవ్వలేదు. ఏదో ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నారు. I never said I will give you permission to do it. తాము ఇంట్రొడక్టరీ స్టేజిలో అపోజ్ చేయలేరన్నాను కాని.

శ్రీ యం. ఓంకార్ —నిన్న మీ దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాం

Sri Poola Subbaiah:—Point of order.

మిస్టర్ స్పీకర్:—బి.ఏ.సి లో ఏమి జరిగింది ఇప్పుడు దానిగురించి అనవసరం.

శ్రీ యం. ఓంకార్:—బి.ఏ.సి గురించి చెప్పడం లేదు. స్పీకర్‌గా మీ దృష్టికి తీసుకువచ్చాము. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. అంటే టెక్నికల్‌గా, అడ్వాన్స్‌గా నోటీస్ ఇచ్చాం

మిస్టర్ స్పీకర్:—రూల్స్ ప్రకారం వ్రాతపూర్వకంగా నాకు యివ్వాలి.

Sri E. Ayyapu Reddy:—May I just draw your attention to the wording. The interpretation which you are trying to place that without prior notice no Member shall Oppose the leave to introduce the motion is incorrect. See rule 96 (2) . If a motion for leave to introduce a Bill is opposed by a Member who has given prior notice, the Speaker after permitting, if he thinks fit, a brief explanatory statement from the member who moves and from the member who opposes motion, may, without further debate put the question. It your interpretation is to be accepted the wording must be. No motion for interducing a Bill shall be opposed by a member unless he has given prior notice. That must be the wording The wording is different. Kindly see this. If a motion for leave to introduce a Bill is opposed by a member who has given prior notice. If I want to oppose it or if I give a prior notice then that is a question of debate. There is no bar for a member to discuss.

Mr. Speaker:—I don't accept your interpretation.

Sri E. Ayypu Reddy:—Let me read so that the members may understand. If a motion for leave to introduce a Bill is opposed by a Member who has given prior notice, the Speaker after permitting, if he thinks fit, a brief explanatory statement from the member who moves and from the member who opposed the motion, may without further debate put the question. That is not a situation which arises here. If your interpretation is to be accepted the wording must be "No motion to introduce a Bill shall be opposed by a member unless he has given a prior notice." Suppose if the wording were to that effect I would be barred from participating in the debate. There is no such thing. It does not prohibit a member from discussing without any prior intimation or prior notice. Kindly take the sense of it. It does not mean that a member forfeits this right to speak. You are trying to say that a prior notice has to be given otherwise he shall be barred from participating in the debate.

Mr. Speaker:—There is no debate.

Sri E. Ayyapu Reddy:—I will participate in the motion wherever there is a motion before the House. I have every right to participate. That is a fundamental right. If you want to take away that fundamental right, the rule must be specific.

మిస్టర్ స్పీకర్ :—డిబేట్‌లో మెంబర్ పాల్గొనకుండా నిషేధించే ప్రశ్న ఉదయించదు. ఇంట్రడక్షన్ స్టేజ్‌లోనైనా, స్టేజ్ ఏదైనా మెంబరు అపోజ్ చేయదలుచుకొన్నా ప్రయర్ నోటీస్ యివ్వవలె.

(శ్రీ) ఇ. అయ్యపు రెడ్డి :—ఏ మెంబరు అయినా ప్రయర్ నోటీసు యిచ్చి

అపోజ్ చేయదలుచుకుంటే ఈ ప్రొవిజన్ అప్లయి అవుతుందా? తమరు అన్నట్లు ఏ స్టేజ్‌లో కూడా అది లేదు.

మిస్టర్ స్పీకర్ :— దానిలో యంబిగ్యుయిటి ఏమి లేదు.

Provided that the member who wishes to oppose shall write in advance before the sitting to the Secretary and if two or more members write the Speaker shall call those members and other members also if necessary : .

Those members అని కూడా అన్నారు. ఎంతమంది వ్రాసి యిచ్చినా కూడ. .

Sri E. Ayyapu Reddy :—Is there any wording which says no member shall oppose a bill unless he has given prior notice

మిస్టర్ స్పీకర్ :—ఎలా ఉంటుంది?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—అలా లేకపోతే ఎట్లా అపోజ్ చేస్తారు?

Mr. Speaker :—I can't think your interpretation is correct.

డా. ఎమ్. చెన్నారెడ్డి : గౌరవనీయులైన సుందరయ్యగారు చెప్పారు విజయవాడ, గుంటూరు గురించి ఇది సరైనది కాదు విశాఖపట్టణం అయి పోయింది. ఇకముందుకు ఎప్పుడైనా వచ్చినప్పుడు పెద్ద పట్టణాలు ఆంధ్రలో ఉంచి అని చెప్పాను. వాటిని ఆలోచిస్తాను అని అనలేదు. ఆర్డినెన్స్ సందర్భం వచ్చి నప్పుడు ఏ చర్చ వచ్చినదో-నేను మనవి చేశాను. ఆ రూలింగ్స్ అన్నీ చూడండి. మీరు ఆదేశం యిచ్చినప్పుడు నేను కూడ అందరం కలిసి మాట్లాడుకోవచ్చు. ఇంట్రడక్షన్ స్టేజ్‌లో అపోజ్ చేయకూడదు అని అపోజిషన్ నాయకులను అర్థిస్తున్నాను.

Mr. Speaker —If the motion for leave to introduce a Bill is sought to be opposed by several members, the Chair may direct one member to make a statement. The Chair may call any one of them. For example on 30th April 1963 when Minister for Home Affairs (Shri Lal Bahadur Sastri) moved for leave to introduce the Official Languages Bill, several members rose to oppose the motion, Speaker informed the House that Shri S.M. Banerjee, who had given advance notice to oppose the introduction of the Bill, would be called to make a statement. Speaker further observed that it was open to the opposition to choose one member as their spokesman to oppose the motion but if no such selection is made then the Chair would call one member of his own choice. Therefore advance notice has to be given at this stage.

Now The question is :

Now the Question is :—

That leave be granted to introduce the Visakhapatnam Municipal Corporation Bill, 1979.

Sri P. Sundaraiah pressed for division. The House divided thus :

Ayes : 112
Noes : 43
Neutrals : Nil.

The motion was adopted and the Bill was introduced.

శ్రీ గౌతు లచ్చన్న :—తమరు చదివి వినిపించిన పొజిషన్, తమరు సెలవు యిచ్చిన రూలింగ్ లీవ్ ఫర్ మోషన్‌కు కూడా 24 గంటల టైమ్ యిచ్చేటట్లు సాంప్రదాయం ప్రవేశ పెడుతారా?

మిస్టర్ స్పీకర్ :—రూల్స్‌లో ప్రొవైడ్ చెయాలి.

శ్రీ గౌతు లచ్చన్న :—ఒక రూల్‌గా బ్లాక్ అండ్ వైట్‌గా వ్రాయాలంటే రూల్స్ కమిటి చేయాలి. మీకు పవర్స్ ఉన్నాయి. ఆ పవర్ ద్వారా చెయడానికి అవకాశం ఉంటుందని మనవి. రూల్ కాదు. ఒక పొజిషన్.

Mr. Speaker :—We will discuss later on.

## MOTION

re : Extension of time limit for the presentation of the Report of the House Commmittee.

Sri N. Ganapahti Rao (Nagaram) : —Sir, I beg to move :

"That the time limit for the presentation of the report of the House Committee to enquire into the allegations of Sri M. Eranna, M L A regarding his entry into Mantralayam Mutt be extended till the last day of the present meeting of the Assembly.'

శ్రీ పి. సుందరయ్య :—టెక్నికల్‌గా వెడుతున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రయర్ నోటీసు లేకుండా మూవ్ చేయకూడదు అంటారు గదా? మీరు చెప్పిన రూలే గదా? రేపు వ్రాయండి. రేపు ఆలోచిస్తాము. రేపటికి కొంప మునిగిపోదుగదా?

Mr. Speaker:— All right.

Discussion on Cyclone.

Dr. M. Channa Reddy:—Sir I beg to move that the note on the recent cyclone in Andhra Peadesh be taken into consideration 11-10 a.m.

Mr. Speaker :—The Motion moved.

డాక్టరు ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, మన రాష్ట్రంలో, గత మాసంలో పది జిల్లాలలో పూర్తిగా, ఎనిమిది జిల్లాలలో అక్కడక్కడ జరిగిన భీభత్సం గురించి వివరాలు క్లుప్తంగా యీ హౌస్‌లో ఒక నోట్ ద్వారా మీ ముందు పెట్టడం జరిగింది. మీరు దయతో అందుకు అంగీకరించినందుకు నా కృతజ్ఞతలు. 1977 లో ఒకసారి రెండున్నర సంవత్సరాలు కాకముందే మరొకసారి హఠాత్తుగా మన రాష్ట్రంలో యిటువంటి భీభత్సం జరగడం నిజంగా చాలా దురదృష్టకరం దీనికిగల కారణాలు, ఈకాలములో వస్తున్న మార్పులు యిటువంటి గంభీరమైన విషయాలు గురించి శాస్త్రజ్ఞులు మరింత ఎక్కువ శ్రద్ధ చూపించవలసిన అవసరం యీనాడు ఏర్పడింది. రిసెర్చిని. అధికం చేయవలసిన అవసరం ఏర్పడింది. ఇది కేవలం ఒక్క మన రాష్ట్రానికి సంబంధించిన విషయం కాదు. మిగతా రాష్ట్రాలకు కూడా సంబంధించిన విషయం కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయమై ఆ విధంగా ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడిందని నేను మనవిజేస్తున్నాను.

ఏమైనప్పటికి, యీ నివేదికలో చెప్పినట్లుగా, సైక్లోన్ వార్నింగ్స్ వచ్చిన వెంటనే మేము వాటిని చాలా జాగ్రత్తగా తీసుకుని. వెంటనే కృషిచేసి. సముద్రానికి లోతట్టున వుండే ప్రాంతాల నుండి సుమారు మూడులక్షలమందిని అక్కడ నుండి ఖాళీ చేయించడంవలన కొంతప్రమాదం నివారించగలిగాము,ఆ పని జరిగినందుకు నాకు సంతోషంగా వుంది. ఆ విధంగా చేయడంలో ప్రత్యేకంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధికారులు శ్రద్ధ తీసుకొని, డెడికేషన్‌తో యీ పని చేసినందుకు నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. లేకపోతే కాజువాలిటీ ఆఫ్ లైవ్స్ చాలా పెద్దయెత్తున జరిగేదనేది స్పష్టంగా కనబడుతున్నది. గతసారి పదివేలమంది చనిపోతే, ఇప్పుడు విస్తీర్ణం ఎక్కువ కాబట్టి సుమారు 60,70 వేల వరకు చనిపోతారేమోనని భయపడడం జరిగింది. కాని 600 వందలకు పైగా చనిపోవడం జరిగింది. అది కూడా చాలా దురదృష్టకరమైన విషయం. అంతకంటే దానిని తగ్గించడం సాధ్యంకాని పరిస్థితులు ఏర్పడినవని మనవిజేస్తున్నాను.

అధ్యక్షా, మీరు స్వయంగా చూసిన ఒంగోలు, ప్రకాశం జిల్లాలలో చిన్నచిన్న టాంక్సు, మార్కాపురం వద్ద పెద్ద టాంకు లకు ప్రమాదం జరిగింది. 350-450 మైళ్ళ వేగంతో గాలి, వర్షం వలన చెరువులు తెగిపోవడం వల్ల యీ ప్రాణ నష్టం జరిగింది. లేకపోతే యింత పెద్ద సంఖ్యలో జరిగేది కాదు. నెల్లూరు జిల్లాలో ప్రాణ నష్టం ఎక్కువ కావడానికి యిదొక కారణంగా కనబడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తాత్కాలిక చర్యలు తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. తినడానికి తిండి, వుండడానికి ఇల్లు కూడా లేకుండా పోయిన వారికి ఆహారం సప్లయ్ చేయడంలో మిలటరీ, ఎయిర్‌ఫోర్స్ వారి సహాయంతో హెలికాప్టర్ల ద్వారా ఫుడ్ పాకెట్స్ పంచడం జరిగింది. ఆ విధంగా అయిదారు రోజులు జరిగింది. మిగతా వారిని జిల్లా తాలూకా హెడ్‌క్వార్టర్సుకు తీసుకువచ్చి భోజనం పెట్టి, పది కిలోల బియ్యం యివ్వడం జరిగింది. వారంరోజుల పాటు, పరిస్థితులు యింకా అలాగే వుండడంవలన మరొక పది కిలోలు కూడా యివ్వడం జరిగింది. తాత్కాలికంగా చేసిన సహాయం గురించి యీ నోట్‌లో ఆరవ పేజీలో తెలియజేయడం జరిగింది. హాండ్‌లూమ్ వీవర్స్, ఫిషర్‌మెన్ గురించి శ్రద్ధ తీసుకోవడం జరిగింది. అలాగే

యీ సమయంలో రైతులు కూడా చాలా దెబ్బతిన్నారు. చిన్న రైతులకు 25 పర్సెంటు సబ్సిడీ యిచ్చేట్లు, మార్జినల్ ఫార్మర్స్‌కు 33న్నర సహాయం చేసేట్లు, కోఆపరేటివ్ తదితర బ్యాంకుస్, అగ్రికల్చర్ డిపార్టుమెంటు వీటి ద్వారా యీ సహాయం అందజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీటితోపాటు, చనిపోయిన వారి కుటుంబాలకు రెండు వేల రూపాయలు యివ్వాలని కొందరు చెప్పారు. ఇది వరకు ఇచ్చినట్లుగానే వెయ్యి రూపాయలు యిచ్చే పద్ధతి ప్రకారం చేశామని మనవి జేస్తున్నాము. ఇళ్ళకు సంబంధించి 150 రూపాయలు సరిపోవు అధికంగా కావాలన్నారు. దీనికి ఎంత యిచ్చినప్పటికి అది న్యాయమేననే విషయం చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు. సుమారు ఆరు లక్షల గుడిసెలు దెబ్బతిన్నాయి. ఇంకా ఎక్కువ డబ్బు యిచ్చినంతమాత్రం చేత యీ సమస్య పరిష్కారం కాదు. పర్మ నెంటు హౌసెస్ కట్టాలని ఆలోచన వుంది. అందువలన గతసారివలెనే యీ మొత్తం యివ్వబడిందని మనవిచేస్తున్నాను. గతసారి కేంద్రప్రభుత్వం దీనిని కష్టం గానే ఒప్పుకున్నది యీసారి కూడా వారి ధోరణి అదే. అందువలననే రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా చేయవలసి వచ్చిందని మనవిచేస్తున్నాను. ఈ సమయంలో రైతులకు అపారమైన నష్టం జరిగింది. ఈ ప్రాంతాలలో వుండే రైతులు చాలా వరకు పంటలు తీసినారు. కాని, ఇళ్ళ దగ్గర పెట్టుకున్న పంట దెబ్బతిన్నది, అలాగే పొగాకు వంటి పంటలు దెబ్బతిన్నవి. అందువలన, యీ కొలంబద్దల ద్వారా వారికి సహాయం చేయ్యడం న్యాయం కాదనే ఆలోచన ప్రభుత్వానికి వున్నదని మనవిజేస్తు న్నాను అందువలన, మిగతా ఆర్టిజాన్స్‌కు మాదిరిగా వీరికి ఏవిధంగా సహాయం చేయగలమనే విషయం నేను తరువాత మనవిజేస్తాను. సాధారణంగా ఇటువంటి పరిస్థితులలో రోడ్లకు చాలాఆటంకాలు జరుగుతూ ఉంటాయి పడిపోయిన చెట్లు తీయించి రోడ్లకు ఆటంకాలు తొలగించే కార్యక్రమం మేము చాలా పట్టుదలతో చేయవలసివచ్చింది. అలాగే కళేబరాలు తొలగించే పని చాలా కష్టంతో యిబ్బందితో కూడిన పని. దీనికి సింగరేణి కాలరీస్ వారిని పిలిచాము. పోలీస్ వారికి యీ పని అప్పగించాము. మిగతావారందరూ కూడా దీనికి సహాయపడ్డారు. వీరందరి సహాయ సహకారాలతో కళేబరాలు తొలగించి అనారోగ్య పరిస్థితులు ఏర్పడ కుండా నివారించగలిగినందుకు నాకు సంతోషంగా వుంది. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. ఒక పోలీసు ఆఫీసర్, అసిస్టెంట్ కమాండెంట్, హైదరాబాద్ సిటీలో వుండేవారు. ఆయన ప్రకాశం జిల్లా — చిట్రగుంటలో పశువుల కళేబరాలు తొలగించే కార్యక్రమంతో ఎంతో శ్రద్ధ తీసుకొని పనిచేశారు. ఎంతో పట్టుదలతో పనిచేసి అక్కడ ప్రజల, అధికారుల మన్ననలకు పాత్రుడైనాడు. అటువంటి అధికా రిని నేను ప్రత్యేకంగా ప్రశంశిస్తున్నాను. పదిహేను రోజులలో ఉద్యోగం నుండి రిటైర్ కాబోతూ కూడా ఆయన ఎంతో పట్టుదలతో అక్కడ పనిచేశారు. అందుకు వారిని నేను ప్రశంశిస్తూ, దానికి గాను వారి ఉద్యోగ కాలపరిమితి మరొక రెండు సంవ త్సరాలు పొడిగించబడిందని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, ఫిషర్‌మెన్‌కు, ఆర్టిజాన్స్‌కు సబ్సిడీ యిచ్చే పద్ధతి, ఆ విషయం గురించి కూడా యిందులో చెప్పబడింది. ఫిషర్‌మన్‌కు 50 పర్సెంట్ సబ్సిడీ, 50 పర్సెంట్ లోన్ యిచ్చే విషయం మనవిచేయబడింది. ఈ రెండు ప్రాంతాలలో పెద్దగా 11-20 a.m

ఇండస్ట్రీస్ లేవుగాని, వున్నంతవరకు 25 వేల రూ.ల వరకు నష్టాన్ని భరించి, రెండు పర్సెంట్ ఇంటరెస్టుతో అప్పులు యివ్వడానికి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు బ్యాంకు వారు ముందుకు రావడం చాలా సంతోషం. దీనితోబాటుగా 25 వేల కంటే ఎక్కువ వుంటే,6పర్సెంట్ పై ఇంటరెస్ట్ యిచ్చేవిధంగా కూడా చేయబడిందని మనవిచేస్తున్నాను. డిక్లరేషన్ అవ్ సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాస్ గురించి ఒక మాట చెప్పవలసి ఉంది. నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలను మాత్రమే ఇందులో చెప్పారు కాని మిగతా జిల్లాలలో నష్టం లేదా అన్న మాట కొంతమంది సభ్యులు ఇక్కడ బైటా కూడా చెప్పారు. జిల్లాల వారీగా చెప్పినప్పుడు ఈ రెండు జిల్లాలను చెప్పాం. మిగతా ప్రాంతాలలో ఎక్కడెక్కడ దెబ్బ తగిలిందో ఫిర్కా వారీగా తీసుకోడం జరిగింది. అక్కడ కూడా ప్రత్యేకించి ఇక్కడ ఇచ్చిన సౌకర్యాలు దెబ్బతిన్న వారికి ఇవ్వడం జరుగుతుందని స్పష్ట పరుస్తున్నాను. ఈ కార్యక్రమాలలో అందరి సహకారం తీసుకోడం అవసరం అనే విషయంలో ఎవరికి ఎట్టి భేదాభిప్రాయం లేదు. 15న మొదటిసారిగా నెల్లూరు వెళ్ళడానికి సాధ్యమైనప్పుడు అక్కడకు వెళ్ళి అనుక్షణం చర్చించిన తరువాత 17న అన్ని పార్టీల నాయకులను అనేకమైన సంస్థలను బాంకులను పిలిపించి ఈ కార్యక్రమాలు గురించి ఒక సమీక్ష వారికి ఇచ్చి ఏ విధంగా కార్యక్రమాలు రూపొందించాలో చర్చించామని చెబుతున్నాను. తరువాత స్టేటు లెవలులో ఒక కమిటీని ఏర్పాటు చేసాము. అనేక సాంఘిక సంక్షేమ సంస్థలకు చెందిన ప్రతినిధులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసాము. ఆ సమావేశం ఈ మాసంలో 5వ తేదీన రాష్ట్ర కాపిటలులో చేయబడిందని చెబుతున్నాను. జిల్లాలలో ఏవిధంగా చేయాలనే విషయంలో మాన్యుయల్‌లో ఉండేది శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు చేర్చి కలెక్టరు అధ్యక్షతతో జరిపితే సరిపోతుంది. మాన్యువల్‌లో ఏమి ఉన్నప్పటికి రాజకీయ పార్టీలన్నింటికి ప్రాతినిధ్యం ఉండాలన్నప్పుడు శాసన సభలోను పార్లమెంటులోను ప్రాతినిధ్యం ఉన్నంతవరకు సరిపోతుంది అనుకున్నాం. కాని స్టేటు లెవెలు కమిటీలో ఈ విషయం వచ్చినప్పుడు శాసన సభలో ప్రాతినిధ్యంతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పార్టీల వారిని పిలవాలని అనుకున్నప్పుడు ఆ విధమైన ఉత్తరువులు ఇవ్వబడ్డాయి. ఈ కార్యక్రమాలు జిల్లా స్థాయిలో సమీక్ష చేస్తే సరిపోదని నేను అనుకున్నాను, ప్రభుత్వం కూడా ఆ విధంగానే అనుకున్నది. జిల్లా స్థాయిలోనే కాకుండా తాలూకా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి, పది మందికి మించకుండా ఉండే పద్ధతిలో అందరిని సంక్షేమ సంస్థలన్నింటిని పిలిపించి చేయాలి అనుకున్నాం. ఈ సందర్భంలోనే గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసిన విషయం చెప్పవలసి ఉంది. సర్పంచ్, గ్రామ కరణం, గ్రామ మునసబ్, ఒక హరిజన నాయకుడు, వెనుకబడిన తరగతులకు చెందిన నాయకుడు ఒకరు వీరు అక్కడ కలిగిన నష్టం గురించి చెప్పగలిగే సమర్థులని అనుకుని ఐదుగురితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది బైట నుంచి పెద్ద సంఖ్యలో అధికారులను రప్పించడం జరిగింది. కలెక్టరు లెవెలులోని ఆఫీసర్లు కమిషనరు లెవెలు ఆఫీసర్లను పిలిపించి గ్రామా గ్రామాన జరిగే ఈ కార్యక్రమం చూస్తున్నప్పుడు ఇదంతా వారి నిగరాణిని జరిసేట్లు చేయబడింది. ప్రభుత్వాధికారులు ఈ కమిటీల ద్వారానే సహాయ కార్యక్రమాలు రూపొందించారని మనవి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయిలోను జిల్లా స్థాయిలోను తాలూకా స్థాయిలోను ఉత్తరువులు

ఇవ్వబడ్డాయి. ఆ జివోలు ఈ వివరణలో పొందుపరచబడ్డాయి. ఏవిధంగా నష్టం జరిగిందనే వివరాలు సేకరించడానికి ప్రయత్నం చేయవలసి ఉంది. వీలైనంత తొందరలో సేకరించాలనే ప్రయత్నం చేసాం. పది రోజుల లోపల అంచనాలు తయారు చేయడంలో 12వ పేజీలో ఉన్న సమగ్రమైన చిత్రం ఏర్పాటు చేయబడింది. కేంద్ర కమిటీ వారు, కేంద్ర ప్రభుత్వం వారు కూడా, ఇదివరకు ఉండే కన్వెన్షన్స్‌కు వ్యతిరేకంగా ఇటువంటి వాటిపై నివేదికలు ప్రభుత్వానికి అందిన తరువాత పరిశీలన చేసిన తరువాత స్టడీ టీం రావడమనేది అలవాటుగా ఉండేది— ఈ సారి వారు చాలా తొందరపాటు, ఉత్సాహం, పట్టుదల చూపించారు. సానుభూతి చూపించారు. స్టడీ టీంను తొందరలోనే పంపినందుకు నేను కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వారు ఇక్కడి వివరాలు ఇచ్చి సమగ్రమైన రిపోర్టు ఇచ్చారు. ఇంకా అన్ని అంకెలు పూర్తి కాలేదు. వివరాలు చూడవలసి ఉంది. ఆ ఉద్దేశంతోనే వారితో సంప్రదించిన తరువాత రివిజను చేసినప్పుడు అంకెలన్నీ సిద్ధంగా ఉన్నప్పుడు వారు వస్తామనే మాట చెప్పారు, ఆ విధంగా ఒప్పుకున్నారు. ప్రధాన మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. ఈ సందర్భంలోనే మన రాష్ట్రంలో నష్టం కలిగిన ప్రాంతాలను రాష్ట్రపతిగారు ప్రధాన మంత్రిగారు స్వయంగా చూసారు. అనేకమైన రాజకీయ పార్టీలకు చెందనవారు, మా పార్టీకి సంబంధించిన శ్రీమతి ఇందిరా గాంధీగారు కూడా రావడం సంతోషించవలసిన విషయం వీరందరు ఎన్నో విధాల సానుభూతి చూపించారు. ప్రధాన మంత్రి వెంటనే చర్చలు కూడా జరిపారు. అన్ని అంశాలపైన ఇప్పుడే నిర్ణయం తీసుకోకూడదనే చెప్పాం వారు కూడా సానుభూతి చూపించారు. ఫైనల్ ఫిగ్చర్ వచ్చిన తరువాత నిర్ణయం తృప్తికరంగా జరుగుతుందనే ఆశ మాకు ఉంది. మేము కోరిన సహాయం సరిపోదని ఇంకా ఎక్కువగా కోరవలసి ఉందని కనీసం 400 కోట్లు ఐనా కోరాలని కొన్ని రాజకీయ పార్టీలవారు చెప్పారు, నేను ప్రధాన మంత్రి గారితో చెప్పాను—అయ్యా, మమ్మల్ని కొన్ని రాజకీయ పార్టీలు తక్కువ కోరామని ఎక్యూజ్ చేస్తున్నాయి అని. ఏమి కోరినప్పటికి ఫాక్ట్స్, ఫిగర్సు మీద కోరవలసి ఉంది. ఇది కాంపెన్సేషను కాదు, రిలీఫ్ అన్నప్పుడు ఆ కొలత బద్దను దృష్టిలో పెట్టుకోకుండా అంతకంటె అడగడం సాధ్యం కాలేదు. ఇంకా వివరాలు తీసుకున్నప్పటికి ఆ కొలత బద్దను దృష్టిలో పెట్టుకునే చేయాలి కాని అదనంగా జరగలేదని కాదు. సైక్లొన్స్‌కు సంబంధించి ఒక నేషనల్ పాలసీ పెద్ద ఎత్తున చేయవలసి ఉందని నేను, నా ప్రభుత్వం సంపూర్ణంగా అంగీకరిస్తున్నది. కాంపెన్సేషను ఇవ్వడం లేదు, కొద్ది ఎత్తున సహాయం మాత్రం చేస్తున్నప్పుడు, మరల మరల ఈ విధంగా వస్తుంటే పేదవారైన రైతులు ఏ విధంగా దెబ్బ తింటున్నారనేది గుర్తించి దీనికి ఒక ప్రత్యేకమైన పద్ధతి ఏదైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నారు బ్యాంకులు చేసే దానికి సంబంధించి నేను తరువాత మనవిచేస్తాను. అనేకమైన నూతనమైన పద్ధతులలో రిజర్వు బ్యాంకు వారు కూడా ఒక హద్దు వరకు ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా అదనంగా చేసుకోడానికి సాధ్యపడితే బాగుంటుంది. రిలీఫ్ క్రింద కాకుండా వేరే కార్యక్రమాలు కూడా ఉన్నాయి. పక్కా ఇండ్లు కట్టాలనే ఒక నిర్ణయానికి వచ్చాము. మా లెక్క ప్రకారం ఆరు లక్షల ఇండ్లు దెబ్బ తిన్నాయి. సముద్ర కోస్తా లోపల 20 కి.మీ లోపల 11 లక్షల ఇండ్లు ఉన్నాయని అంచనా. గుడిసెల

ఇండ్లు కాని బలహీనంగా ఉండే ఇండ్లు కాని కాకుండా ఆర్‌సిసి రూఫ్‌తో పిల్లర్లతో పెద్దవో చిన్నవో కట్టడం అవసరమని భావించాము. నూతనంగా అనుకున్న ఈ పాలసీ ప్రకారంగా చేయడానికి మేము తయారుగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వానికి చెప్పాము ప్రధాన మంత్రిగారు కూడా దీనిని ప్రత్యేకించి పరిశీలన చేస్తామని సానుభూతిగా చెప్పారు ఇది మంచిదని స్పష్టంగా చెప్పారు ఇటువంటిది లేనినాడు, ప్రతిసారి ప్రజలు దెబ్బతింటుంటే వారి సఫరింగ్ మిటిగేట్ కావడానికి సహాయపడుతున్నాం తప్ప, అంతవరకు సంతోషం. వారు క్రమ క్రమంగా నష్టపోవడం జరుగుతున్నది కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన అంకెల ప్రకారం వారు ఒప్పుకున్నదాని ప్రకారం 13వ పేజీలో ఇచ్చాము. 25 97 కోట్లు వుంది అది కాకుండా ఎడిషనల్ ఎలకేషన్ ఆఫ్ రైస్ 11 కోట్లు రుపాయలు ఉంది. అది కాకుండా 17 కోట్ల వరకు షార్టుటరం లోన్సుకై అడిగాము. 15 కోట్లకు వారు ఒప్పుకుంటామని అన్నారు. ఈ రకంగా మాకు దొరికాయి. ఇవి కాకుండా టెక్స్‌టైల్ హేండ్‌లూమ్ వీవర్స్‌కు 3 కోట్ల రూపాయలు నష్టం అంచనా వేసాము. హేండ్‌లూం కమిషనరును పంపి వివరాలు చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి ఏర్పాటు జరిగింది, లోకాస్టు పర్మనెంట్ ఇండ్లు నాలుగు లక్షలు కట్టడానికి నిర్ణయం తీసుకున్నప్పుడు ఏ విధంగా ఉండాలనే దానిపై సెంట్రల్ బిల్డింగ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్, రూర్కి వారితో సంప్రదించి ఇంకా ఎక్స్‌పర్టుతో సంప్రదించి ఒకే గది రు 2500ల ఖర్చుతో ఆర్.సి.సి రూఫ్, పిల్లర్లతో కట్టాలని అంచనా వేయబడింది,

11 30 a. m. ఇది సరిపోదని చాలమంది అన్నారు. ఏరియా పెద్దది కావాలన్నారు. దానిలో భేదాభిప్రాయం లేదు పెద్ద ఏరియాలతో కొద్దిమందికే పరిమితం చేసుకోమందామా లేక మొదలు ఒక పక్కా గది అయినా పెర్మనెంటుగా వుండేటట్లు యిచ్చి ఎక్కువ మందికి యిచ్చిన తరువాత అదనముగా సౌకర్యాలు కలుగచేసుకొనడానికి సాధ్యమైనపుడు చేసుకొనడానికి వీలుగా ఓపెన్ స్పేస్‌ని కలుగచేసి చేయడం మంచిదా అనేది చర్చించి, ఆలోచించి, కనీసం ఒక గది యిల్లు అయినా యివ్వడం మంచిది అని, ఆ ప్రకారం లక్షల యిండ్లకు 100 కోట్లు కావాలని అంచనా వేశాము దానికోసము కేంద్రప్రభుత్వాన్ని 25 కోట్లు అడిగాము మొత్తంవారే యివ్వాలంటే సాధ్యముకాదు మిగతా 75 కోట్లు మన బడ్జెటులో వుంటుంది అని కాదు. వారి గుడ్ ఆఫీసెస్ ఉపయోగించుకుని బ్యాంక్స్‌ద్వారా యిప్పించాలనే మాట దానిలో యిమిడి వుంది. మిగతా దానిలో వచ్చే 10 సంవత్సరాలలో అప్పులను తీర్చుకొనడానికి వీలుగా మన బడ్జెటులో పెట్టుకొనడానికి సిద్దముగా వున్నాము బలహీన వర్గాల ఇళ్ళకోసము ఇదివరకు 5,6కోట్లు వుండేది ఇపుడు 11కోట్లు పెట్టాము. ఇపుడు ఇళ్ల స్థలాల కార్యక్రమము పెద్ద ఎత్తున జరిగింది. ఇంత పాటుపడితే ఈవిధంగా కట్టేఇళ్ల ఋణాలను తీర్చుకొనే అవకాశం వుంటుంది ఇంకా అవసరమైతే మరికొంత డబ్బు పెట్టడానికి ఆలోచించడానికి సాధ్యమవుతుంది. 25 కోట్లు కేంద్రప్రభుత్వం యివ్వడానికి ఆలోచన చేయాలి. ఇది నేషనల్ పాలసీకి సంబంధించిన సమస్య కోపరేటివ్స్ ద్వారా మేము వేసిన అంచనా ప్రకారం 81 కోట్ల 36 లక్షలు పరిపోతుందనుకున్నాము బ్యాంకింగ్ సంస్థలు, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ వారు కలిసి ఒక బ్యాంకింగ్ టీమ్‌ని పంపించారు వారు అన్ని వివరాలను చూశారు. వారు నిన్ననే వచ్చి నాతో మా అధికారులతో మా తోటి మంత్రులతో చర్చలు జరిపారు. ఆ చర్చల పర్యవసానంగా

సానంగా మన పరిస్థితి మెరుగుపడిందని చెప్పడానికి సంతోషముగా వుంది. వారు ఒప్పుకున్నట్లు 29. 25 కోట్లు కో ఆపరేటివ్ సెక్టారునుంచి అప్పు వచ్చే అవకాశము వుంటుంది. కమర్షియల్ బ్యాంక్స్ నుంచి 35 కోట్లు 57 లక్షలు. ఈ అప్పు ఏ బ్యాంక్ నుంచి, ఎంత యివ్వాలనేది వచ్చే వారం రోజులలో వివరాలు తెలుపుతామని అన్నారు. మొత్తము 65 కోట్ల 30 లక్షలు యిచ్చే ఏర్పాటు చేయడానికి సాధ్యమయినందుకు సంతోషముగా వుంది. రైతులకు యిబ్బంది లేకుండా యివ్వాలనేది. షార్ట్ టరమ్ లోన్స్‌ని మీడియం టరమ్ లోన్స్ క్రింద రీషెడ్యూల్ చేయవలసివస్తుంది మీడియం టరమ్ లోన్ బరువు బాధ్యత పెరిగిపోతున్నది. ఈ విధంగా చేయడంవల్ల సమస్య పరిష్కారం చేయడానికి వీలుపడదు అనే ఆలోచన బ్యాంకర్ల సంస్థలతో మాట్లాడడం జరిగింది. వాటి కష్టసుఖాలను, యిబ్బందులను అర్థము చేసుకున్నారు.

కొత్త మార్గాలు ఆలోచన చేయడానికి అంగీకరించారు. 6000 అప్పు వుంటే అంతకంటే ఎక్కువ యివ్వకూడదు, చివరి బాకీ తీరకపోతే మరల అప్పు యివ్వకూడదు అనే అనేక షరతులను సడలించే విధంగా చేయడానికి మార్గము సిద్ధము చేశారు.

Both cooperative institutions and commercial banks have agreed to and are re-phasing all short term loans into medium and long-term loans. This applies not only to Rabi this year but also Kharif of 1978-79. The Reserve Bank also agreed to provide loans to State Government towards redeemable share capital of State Co-operative Apex Bank to enable adequate credit loan consequent on the conversions. This is a new innovation made in the context of the present circumstances.

1978-79 లో తీసుకున్న అప్పులు మార్చితో యివ్వవలసివుంటే దానిని రీషెడ్యూల్ చేయడానికి అంగీకరించారు. ఆనరరీ సర్వీసెస్ వుంటే యిస్తాము లేకపోతే లేదు అని చెప్పే రూలు కూడ విత్‌డ్రా చేసుకొనడానికి అంగీకరించారు. దానికి ఏ విధమైన సర్టిఫికెట్ కావాలనే దానిలో ప్రోఫార్మాను తయారుచేస్తున్నారు. ప్రభుత్వ అధికారులతో సంప్రదించి, యిబ్బంది లేకుండా. యిచ్చిన సౌకర్యాలను అమలు చేయడానికి అవకాశం వుండేవిధంగా చేయబడింది. లాంగ్ టరమ్ ఆవరేషన్ ఫండ్ అనేది బ్యాడ్లీ మేనేజ్డ్ ఆఫ్ నాన్ వయబుల్ అపెక్స్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఉపయోగించుకునే అవకాశము వుండేది. మొదటిసారి వీరు ఒప్పుకున్నట్లు నేచురల్ కెలామిటీస్ యాజ్ రెడీమబుల్ షేర్ కేపిటల్ ఇదివరకు వుండేదాన్ని ఇప్పుడు 5 సంవత్సరాలకు కూడ ఒప్పుకుంటారనే ఆశ వుంది. నేషనల్ స్టెబిలైజేషన్ ఫండ్ అనేది వుంది. ఇది 3 సంవత్సరాలకు వుండేదానికి బదులు ఇప్పుడు 4,5 సంవత్సరాలకు వుంటుంది. ఇది కూడ ఖరీఫ్ పంటకు ఉపయోగపడుతుంది.

The Credit Guarantee Corporation has agreed to extend to credit guarantee for old loans and the current crop loans after an enhancement to Rs. 10,000/-. In respect of long-term loans re-phasing of arrears to provide for fresh medium term and long term loans has been agreed by both the commercial banks and the land Development Bank. The A.R.D.C. and Reserve Bank have also agreed to the speial debentures. A.R.D.C. also agreed to provide additional re-finance

facility to the Land Development Banks for giving additional loan without insisting on additional security. The farmers will also be enabled to purchase livestock and milch cattle, etc.

శ్రీ గౌతు లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు చదివిన వివరాలు వారిచ్చిన పుస్తకంలో లేవు కాబట్టి వాటి కాపీలను కూడ మాకు సర్క్యులేట్ చేయిస్తే బాగుంటుంది.

డా. యం. చెన్నారెడ్డి :—టేబుల్ మీద పెడతాము.

లైవ్‌స్టాక్ మరియు మిల్చ్ కాటిల్ కొనుక్కోనడానికి అవకాశము కలుగజేయడానికి ఒప్పుకున్నారు. ప్రైవేట్ లోన్స్ విషయం. మారిటోరియం కొంత కాలము పాటించాలనే విషయంలో కొన్ని రాష్ట్రాలలో వున్న విషయాలను దృష్టిలో పెట్టుకుని పరిశీలన చేస్తున్నాము, దానిని కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచన వుంది. పరిశ్రమల విషయం మనవిచేశాను. The General Insurance Corporation has agreed to expedite the settlement of claims in respect of tobacco barns, etc. The total credit requirements in the context of cyclone is Rs. 65.33 crores of which commercial banks are expected to cover about Rs. 35·57 crores and co-operative banks about Rs. 29.25 crores. రైతులకు ఏమీ చేయడంలేదనే బాధ చాలమందికి వుంది. వీలైనంతవరకు ఆర్థికముగా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.
11-40 a.m. సబ్సిడిస్ గురించి, మార్జినల్ ఫార్మర్స్ గురించి చెప్పాను. ప్రత్యేకంగా టొబాకో ఖ్యారన్స్ 15,600 మా అంచనాల ప్రకారం లెక్కకు తేలాయి. మొదటి 25 వేలు అనుకున్న చివరకు కుదిస్తే ఆ అంకె 15,600 లకు వచ్చింది. 10000 ఖర్చు అవుతుంది, చుట్టు పడివున్న సామాను ఉపయోగించుకుంటే 7,000 సరిపోతుంది, 7,000 మాకు ఇవ్వండి. అని రైతులు అడిగారు. మేము ఆలోచించాము. చివరకు బ్యాంకు వారు ఫుల్ డ్యామేజి అయితే 6,000 పార్షలీ డ్యామేజ్ అయితే 3 వేలు ఇవ్వటానికి ఒప్పుకున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలి. ఇదివరకు దెబ్బతిన్న రైతులకు ప్రతి బ్యాంకు 5 వేలు రూపాయలు ఇచ్చారు. ఇప్పుడు అట్లా కాకుండా వరుసగా దెబ్బతిన్న ప్రాంతాలలో 30 పర్సెంటు సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశాము. వారితో చర్చించి తుది నిర్ణయం తీసుకోవలసి వుంది. భూమిపై ఇసుక, మేట వేసి భూమి బాగా దెబ్బతిన్నది. కొన్నిచోట్ల మూడు నాలుగైదు అడుగుల వరకు దెబ్బతిన్న ప్రాంతాలు వున్నాయి. వారికి ఏ విధంగా బాగుచేయాలో పరిశీలిస్తున్నాము. ఒకటి రెండు అడుగులవి చాలా వున్నవి. మాన్యువల్ లేబర్ చేసినా, స్క్రేపర్స్, బుల్ డోజర్స్ ఉపయోగించిన ఒక అడుగు అయితే ఒక వేయి, రెండు అడుగులయితే రెండువేల రూపాయలు అవుతుందని అంచనా వేస్తున్నాము. మహబూబ్‌నగర్‌లో కొన్ని లోన్స్ వేరే సంస్థల నుండి తాత్కాలికంగా ఇప్పించి, సబ్జెక్టు టు ఎడ్జస్టుమెంట్ లేటరాన్ అని పెట్టి ఎన్ని ఎకరాలలో శ్యాండ్ వున్నదో అక్కడ దానిని తీసివేయడం జరిగింది. నేను 12వ తేదీన స్వయంగా మహబూబ్‌నగర్ వెళ్ళినప్పుడు చూశాను. 50 పర్సెంటు సబ్సిడి 50 పర్సెంటు లోను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం వున్నది.

ఏ: రేజ్‌తో నిమిత్తం లేకుండా చూస్తున్నాం. రైతుల ప్రమేయం లేకుండా సహాయ కార్యక్రమాలు వున్నాయన్న ధోరణిలో వున్న పెద్దలు ప్రజలందరు ఈ విధంగా ప్రయత్నించడం జరుగుతుందని విషయం గమనించాలని కోరుతున్నాను. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం 4 లక్షల ఇండ్లకు ఇవ్వటానికి ఆలస్యం అవుతుందనుకొంటే. 2 సంవత్సరాలు పట్టవచ్చునని అనుకొన్నప్పుడు ఏ పరిస్థితులలోనైనా సరే లక్ష ఇండ్లు కట్టాలని అనుకొంటున్నాము. లక్ష ఇండ్లుకట్టాలంటే 25 కోట్ల రూపాయలు కావాలి. 25 కోట్లతో కష్టం కాదుకాని ఆ డబ్బు ఎలా తేవాలి ? బ్యాంకు వారు కొందరు ఒప్పు కున్నారు. నిన్న మాట్లాడాను. దానికి ప్రెయారిటీ లేదు. అవసరంవుందదని మేము ఒప్పుకుంటాము అన్నారు. ఏవిధంగా చేద్దామనే ప్రశ్న వచ్చినప్పుడు మేము రెండు మూడు ఆల్టర్నేటివ్స్ ఆలోచించాము. అందులో ఒకటి హాడ్కోకు సంబంధించినది. హాడ్కో బాధ్యతగల సంస్థ కాబట్టి వారిని ప్రోత్సహించి, బాండ్స్ ఫ్లోట్ చేస్తే బాగుంటుంది. మొబలైజ్ డబ్బుగా వుంటుంది, అనేది సబబుగా కన్పించింది.

It is for the State and also the HUDCO should be pursuaded to accept any changes in the designs or its standards. వారి స్టాండర్డు 200 అడుగులకన్నా తక్కువ వుండకూడదని వుంది. సాధారణంగా అది మంచిదే. ఆదర్శం మంచిదే. కాని పెద్ద ఎత్తున ఇండ్లు కట్టె కార్యక్రమం జరుగుతున్నప్పుడు కొన్ని సడలింపులు కావాలి. వాటిని మేము చర్చిస్తున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వ, బ్యాంకుల్ సహాయ, సహాకారాలు పొందవలసి వుంది. కేంద్రప్రభుత్వం ఫైనల్‌గా ఏ ధోరణి అవలంభిస్తుందో చూడవలసి వుంది. లక్ష ఇండ్లు కట్టడానికి మిగిలిన ఏర్పాట్లు చేసుకొన్నాము. అయిదారు చోట్ల ఫైబ్రికేషన్ యూనిట్స్ పెట్టి సామానులన్నీ సిద్ధం చేసుకుంటే అతి తొందరగా ఇండ్లు కట్టటం సాధ్య అవుతుంది. ఈ మధ్యనే హౌసింగ్ కార్పొరేషను ప్రత్యేకంగా ఏర్పాటు చేశాము. దానికి 2 కోట్ల రూపాయలు ఇచ్చాము. ఈ కార్యక్రమం వారు తీసికోటానికి సన్నాహాలు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం చర్చలు జరిగినప్పుడు ఈ ఇండ్లను మీరు ఎప్పటికి సిద్ధం చేయ కల్గుతారు అని అడిగినప్పుడు ఫస్టు బ్యాచ్ ఆగస్టు 15కి సాధ్యం అవుతుందనే ఆశాభా వాన్ని వారు వ్యక్తం చేశారు. నాకు సంతోషంగా వుంది. ఈ కార్యక్రమం త్వరిత గతిని చేయించటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—విలేజ్ ఆర్టిజోన్స్‌కు సహాయ చర్యలు ఏమి తీసుకొన్నారు ? ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ప్రభుత్వానికి కొన్ని ప్రపోజల్స్ పంపింది. వాటి గురించి చెప్పండి.

డా. ఎం. చెన్నారెడ్డి :—ఆ వివరాలు నా దగ్గర వున్నాయి, 2 కోట్ల రూపా యలు ఖాదీ బోర్డు నుండి ప్రత్యేకంగా కేటాయించి తుఫాను వచ్చిన ప్రాంతాలలో ఆర్టి జోన్సును ఆదుకొనే స్కీములు వున్నాయి. వాటిని అచ్చువేయించాము. ఆ కాపీలు టేబుల్ మీద పెట్టిసాను వాటితో ఏదైలా మార్పులు అవసరమైతే, వాటిని చేస్తే

ఆర్టిజోన్స్‌కు సక్రమంగా సహాయం చేయటం సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను. కేంద్రం నుండి, వేరే జిల్లాలనుండి అధికారులు వచ్చారు. చాకచక్యంతో, పట్టుదలగా వార్ఫుటింగ్‌గా పనిచేశారు. అధ్యక్ష, మీరు స్వయంగా నీటిలో వుండి కష్టం అనుభవించారు. ఆ జిల్లా పరిస్థితిని మీరు చూశారు. ఆ ప్రాంతాలను చాలా మంది శాసన సభ్యులు బయట నుండి వచ్చినవారూ చూశారు. వారందరూనూ నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను నా మంత్రివర్గ సహచరులు అక్కడ వుండి పనులు చూశారు ప్రతిపక్ష నాయకత్వం పర్యటించారు. డబ్బు పంచటంలో లోపాలు వున్నాయని కొందరు అంటున్నారు. 75 రూపాయలు ఇవ్వవలసి వుంటే 50 రూపాయలే ఇచ్చి 75 రూపాయలకు రసీదులు తీసికొన్న కేసులు వున్నాయని చెప్పారు కేసులు లేవని నేను అనను. వీలైనంతవరకూ కట్టుదిట్టాలు చేశాము. విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశాము. జిల్లా అధికారులు చూస్తున్నారు. అధ్యక్షా, మీ జిల్లాలో కలెక్టరు దృష్టికి కొన్ని కేసులు వస్తే వారు కఠినమైనచర్యలు తీసికొన్నారు. ఎక్కడైనా జరిగితే ప్రభుత్వం వారిని పీల్డ్ చేయదనీ మనవి చేస్తున్నాను. రోడ్లరిపేర్స్, చెరువుల రిపేర్స్ కోసం కావలసిన డబ్బు వెంట వెంటనే ఇచ్చాము. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొన్నా, ఒప్పుకోక పోయినా వాటిని ప్రక్కకు పెట్టి తరువాత వారితో లెక్కలు తేల్చుకొంటాము కాని ముందుగా పనులకు ఆటంకము కలుగకుండా వీలైనంతవరకూ వచ్చే వర్షాకాలపు ఉపయోగం రైతులకు కరీఫ్ క్రాపుకు దొరికే అధను పోగొట్టకుండా పనులు చేయాలని ఆదేశాలు ఇచ్చాము ప్రతి చోటా చీఫ్ ఇంజనీర్లు స్వయంగా వెళ్ళి చూస్తున్నారు. ఒంగోలులో కావలసిన సిబ్బందిని ఏర్పాటు చేశాము. నామినేషన్సుతో కార్యక్రమాలు చేయవచ్చునని శాసన సభ్యులు కొందరు చెప్పారు. అది అవసరమైతే చేసుకోవచ్చు అనేకచోట్ల కంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. షార్టు నోటీసు టెండరుతో వారం రోజుల నోటీసుతో పనులు జరుగుతున్నాయి పని ఎలా జరుగుతున్నదో స్వయంగా చూడటానికి నాకు మహబూబ్ నగర్‌లో అవకాశం కల్గింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాలు కూడా చూశాను. ప్రతి చోటా రోడ్లు, చెరువులు బాగుచేసే పనులు బాగా జరుగుతున్నాయి ఎలక్ట్రిసిటీకి సంబంధించి తాత్కాలికంగా రిపేరు చేశాము. పర్మినెంటుగా చేయాలంటే 14 కోట్ల రూపాయలు కావాలని అంచనా వేయబడింది. దానికి సెంట్రల్ టీమ్ వారు 13 కోట్లు 46 లక్షలు అవుతుందన్నారు. ఇంచుమించుగా మేమిచ్చిన లెక్కలు ఒప్పుకొన్నారు. పంచాయతీల రోడ్లు విషయంలో టెలిప్రింటరు, రిపోర్టు పంపటంలో పొరబాట్లు జరిగాయి. పంచాయతీ రోడ్లకు 12 కోట్లు అని మేము అంటే 2 కోట్లకు వారు ఒప్పుకొన్నారు. అంత తేడాలు వున్నాయి. మేము కరెక్టు లెక్కలు పంపిస్తున్నాము. తిరిగి అందరం కూర్చొని చర్చించుకొన్నప్పుడు వివరంగా మాట్లాడతాము. 65 కోట్లతో మేము 31 కోట్లు అంచనాగా పెట్టుకొన్నదానిని పెంచి ఇప్పటికి వారు రిలీజ్ చేసింది, 51 కోట్ల వరకూ ఉంది. 3వ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు బట్టి ఏ డబ్బు ఖర్చు అయినా అది తాత్కాలికంగా లోన్ క్రింద వుంటుంది. ఎడ్వాన్స్‌డ్ ప్లాన్ ఎసిస్టెన్స్ వుండాలనే మాట చెప్పారు. 7వ ఫైనాన్స్ కమీషన్ రికమెండేషన్ ప్రకారం ఇటువంటి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడానికి మన రాష్ట్రానికి 8 కోట్ల 58 లక్షల రూపాయలు వుంది. ముందు అది ఖర్చు పెట్టుకొని తరువాత అదనంగా ఖర్చు అయ్యే దానిలో వారిని ఎలా భాగస్వాములుగా చేయాలో అప్పుడు

చూద్దాము, ఈ రిపోర్టులో వున్న అంశాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 11-50 a.m.
16వ పేజి చివరలో చెప్పాము. ఫారమ్యులా ఆఫ్ ది సెంట్రల్ అసిస్టెన్సు అనేది చెప్పాము. ఆ పేజీలో ఉన్నటువంటి 3, 4 పేరాలు మాత్రం నేచురల్ కెలామిటీస్ ఆఫ్ ఫ్లడ్స్ అండ్ సైక్లోన్ కొరకు ఉపయోగపడతాయి. దీని ప్రకారంగా 8 కోట్ల 50 లక్షలు పోగా ఏ డబ్బు అయితే ఖర్చు అవుతుందో అది నూటికి 75 పాళ్ల కేంద్రం, మనం 25 పాళ్ల చేయవలసి ఉంటుందని చెప్పారు. దాని క్రింద ఇంకొక మాట అన్నారు. "Where a calamity is of rare severity it may be necessary for the Central Government to extend assistance to the States concerned even beyond the schemes suggested above." ఒకవేళ సివియర్‌గా ఉంటే ఆ మొత్తం నూటికి నూరు పాళ్ల అదనంగా అయ్యే ఖర్చు అంతా వారే ఇవ్వాలని వేరే సిఫార్సు ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని మేము వారిని కోరుతున్నాము. ఇది సివియర్. సివియర్ అవునో, కాదో అనేది మీరు ఎపెండిక్సు 14 చూస్తే కనిపిస్తుంది. మేము రిపోర్టు తెప్పించాము దానిని వారు స్పష్టంగా ఒప్పుకున్నారు, పేజి 48 లో ఉన్నది చదువుతాను.

"Regarding the May 1979 storm, its central pressure can only be estimated as no ship passed through the 'eye' of the storm, nor the barometric pressure of the storm when it struck the coast is available. But on the basis of available weather reports of Ongole, Nellore and Vijayawada Airport, the central pressure could be estimated to be around 975–980 Mbs, i.e., a pressure defect of 35-30 Mbs. which is by no means a rare occurrence for severe cyclonic storms. However a peculiar circumstance of the storm track appears to have caused extensive havoc which is greater than that of the November 1977 cyclone. On 12th May, 79, the storm struck coast near Kavali, and then proceeded along the coast with little weakening for a distance of about 80 km.. causing widespread damage all along this length. This circumstance of the storm. probably makes it a twin of the November 77 cyclone although judged by the meteorological parameters alone, it was not as severe as that of November 1977." హైదరాబాద్‌లో వున్న మెటలార్జికల్ [సెంట్రల్] అధికారి శ్రీ పి. వెంకటేశ్వర్లు మా కమీషనర్‌గారు వ్రాసిన ఉత్తరానికి ప్రత్యుత్తరంగా వ్రాసిన సమాచారం. దీనిని బట్టి కేంద్రం ఇది ఎక్స్‌ట్రీమ్‌లీ సివియర్ అనే మాటను అంగీకరిస్తారని నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. అప్పుడు మాకు 25% బాధ్యత పడదు. ఒకవేళ పడితే 20, 25 కోట్లవరకు బాధ్యత పడవచ్చు. ఆ బాధ్యతను మనం భరించలేము. పే రివిజను కమిషనువల్ల కాని ఇతర అవసరాలనుబట్టి కాని ఏ అధికమైన బాధ్యతలను ప్లానుకాకుండా చేసుకోవలసి ఉండడంవల్ల ఇది చాలా అవసరమని మనవిచేస్తున్నాను. సైక్లోన్ గురించి నేను ఈ నివేదికను హౌస్‌కు సమర్పిస్తూ దానిపైన చర్చలో పాల్గొన దానికి గౌరవసభ్యులను ఆహ్వానిస్తున్నాను.

## NON-OFFICIAL RESOLUTION.

### re: Eradication of Rural Indebtedness.

Sri K. Sathyanarayana (Repalle) :—Sir, I move :

"This House recommens to the Government to take the following steps to eradicate rural indebtedness :

(i) Writing off all loan arrears to be paid by Agricultural labourers, rural poor artisans, and marginal farmers.

(ii) Conversion of the existing loans to be paid by other peasantry (excluding the marginal farmers) having land upto 5 acres wet or 10 acres dry, into long term and medium term loans payable 10 years and 5 years respectively with simple interest of 6%.

(iii) For, the rest of the peasantry having land more that 5 acres wet or 10 acres dry, the interest on the loans not to exceen 9%.

(iv) No penal interest to be charged in respect of any category of peasantry; and the penal interest collected so far, to be credited to the accounts of the ryots concerned and debited to their arrears to be paid."

Mr. Speaker :—Resolution moved.

(Sri K. Govind Rao in the Chair)

శ్రీ కొరటాల సత్యానారాయణ (రేపల్లె):—అధ్యక్షా, గ్రామీణ ఋణగ్రస్తతను నిర్మూలించడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఈ రోజున ఈ అనధికార తీర్మానమును మేము ప్రవేశపెడుతున్నాము. మన రాష్ట్రంలో ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం మహబూబ్‌నగర్ జిల్లాలలో వచ్చినటువంటి తుపాను యొక్క నష్టాలను, మొత్తం ఆర్థిక వ్యవస్థను అక్కడ ఏలాగ విచ్ఛిత్తి చేసింది ఇంతవరకు ముందు మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రభుత్వంయొక్క ఇప్పటి అంచనాల ప్రకారం 580 కోట్ల రూపాయల నష్టం సంభవించిందని, తిరిగి ఈ లెక్కలను మనం పరిశీలించవలసిన అవసరం ఉందని, అది ఇంకా అదనంగా కావచ్చునని ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. అధ్యక్షా, మీకు తెలియనిది కాదు. ఈ తుపాను అనేది ఈనాడు ఒక ముఖ్యమైన ప్రాంతంలో సంభవించేంది. 1977 లో ఇలాంటి తుపాను ప్రధానంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలోని కొంత భాగంలో వచ్చింది, అలాగే 1976 లో ఇంకొక తుపాను ఆంధ్రప్రాంతంలోని కోస్తా ప్రాంతంలో ముఖ్యంగా కృష్ణా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సంభవించింది, ఈ విషయం కూడా మనకందరికి తెలుసు. వరుసగా 1976 నుంచి ఈ ప్రకృతి పైపరీత్యాలవల్ల ఆంధ్ర దేశంలో ఒక ప్రధానమైన ప్రాంతం విపరీతంగా నష్టపడడం జరుగుతున్నది దానివల్ల పంటలు దెబ్బతినడం. రైతాంగం ఆర్థిక వ్యవస్థ చితికి పోవడం, రైతాంగం విపరీతమైన బాధలకు లోను కావడం, పంటలు నష్టమై పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక విపరీతమైన అప్పుల భారంతో కృంగిపోతున్న పరిస్థితి మనం చూస్తున్నాము గత సంవత్సరం వరదలవల్ల ముఖ్యంగా గోదావరి, కృష్ణా, గుంటూరు ప్రాంతాలలో నష్టాలను మనం అనుభవించవలసి వచ్చింది. ఇవన్నీ మనకు తెలుసు, ఇదేకాదు.

రాష్ట్రంలో ఒక వైపు తుపానులవల్ల, వరదలవల్ల ఒక ప్రాంతం విపరీతమైన నష్టాలను భరిస్తూ ఉంటే ఇంకొక వైపు రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని మెట్ట ప్రాంతాలలో అత్యధికభాగం గత 2,3, సంవత్సరాలుగా వర్షాభావంవల్ల పంటలు దెబ్బ తినడం నష్టపడడం మనం చూస్తూనే ఉన్నాము. ఈ సంవత్సరం కూడా రాయలసీమ, తెలంగాణా జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో వర్షాభావం వల్ల విపరీతమైన నష్టం సంభవించింది. ఈ విధంగా ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతాంగం అప్పుల భారంతో కృంగిపోతున్న విషయం కనిపిస్తున్నది. మనం గత శాసన సభలో అనేక సందర్భాలలో చర్చించాము రైతాంగం పండించిన పంటలకు ధరలు రాక ఒక ప్రక్క ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ధాన్యం ధరలు మనకు తెలుసు. ధరలు తగ్గుతాయని అనుకున్నాము. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులు అమ్ముకోలేక క్వింటాలుకు 10, 15 రూపాయలు తక్కువకు రైతు అమ్ముకోవలసిన పరిస్థితి ఉంది అసలు కొంత ధాన్యం అమ్ముకోలేని పరిస్థితి వుంది. పుగాకులాంటి పంటల పరిస్థితికి చూస్తే రైతు డిస్ట్రెస్ సేల్ చేసుకోవలసి వస్తున్నది. గతసంవత్సరం, ఈ సంవత్సరం వరుసగా రెండు సంవత్సరాలు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక తక్కువ ధరలకు ఈ పుగాకు వ్యాపారులకు, గుత్త సంస్థలకు డిస్ట్రెస్ సేల్సు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈనాడు దనియాలు ఉన్నాయి. అది కొద్ది పంటే కావచ్చు. కాని వాటిని అమ్ముకోలేని పరిస్థితి ఉంది. ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే ఈనాడు వేల క్వింటాల్సు మిగిలి ఉంది. ఈ విధంగా రైతు పండించిన పంటకు ఒక ప్రక్క గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడుతున్నాడు. అగ్రికల్చరల్ ప్రయిసెస్ కమిషను పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా తక్కువ ధరలను నిర్ణయించడం, ఆ ధరలకు కూడా రైతు అమ్ముకోలేని పరిస్థితి గత సంవత్సరం, ఈ సంవత్సరం వరుసగా రెండు సంవత్సరాలుగా ఉంది. వ్యవసాయ పంటలను సరైన ధరలకు ఒక ప్రక్క అమ్ముకోలేక రెండవ ప్రక్క వర్షాభావంవల్ల తుఫానులవల్ల మొత్తం గ్రామీణ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నది. గ్రామీణ ప్రాంతాల 12-00 noon అభివృద్ధే మన రాష్ట్రం అభివృద్ధి. మన గ్రామాలే మన రాష్ట్రానికి మూలం. ఇటువంటి రాష్ట్రంలో మన ఆర్థికవ్యవస్థ తలక్రిందులైంది రైతాంగం ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నది, మన గ్రామీణ ప్రజలు రైతాంగం మీద బ్రతుకుతున్నారు. వ్యవసాయ కార్మికులు, చిన్నవృత్తిదారులు, ఆర్టిజాన్సు మొదలైనవారికి నేడు కొనుగోలు శక్తి లేకుండా పోయింది. ఈనాడు మొత్తం గ్రామీణ ప్రాంతంలో అప్పుల భయంకరంగా ఉంది. ఈనాడు ఒక్క గుంటూరు జిల్లాలోనే ప్రభుత్వం ఇచ్చిన ఐ. ఎమ్. ఎస్. లోన్సు కాని, క్రెడిట్ సొసైటీలు, క్రెడిట్ ఇనిస్టిట్యూషన్సు ఇచ్చిన అప్పులు కాని ప్రభుత్వం యొక్క లాండు రెవిన్యూ, డ్రెయినేజి సెస్ ఇటువంటి వస్సులు కాని మొత్తం 100 కోట్లవరకు అప్పుల భారం రైతాంగంమీద ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్ర మొత్తంగా అంచనాలు మనం చెప్పలేము ఆ రకమైన వివరాలు, లెక్కలు మా దగ్గర లేవు. మొత్తంగా పరిస్థితి చూస్తే, ఈనాడు ప్రయివేటు అప్పులు మినహాయించి ఒక్క జిల్లాలోనే వంద కోట్ల రూపాయలు ఉంది. ప్రయివేటు అప్పు ఎంతో ఈనాటికి తెలియదు రైతు దగ్గర ఉన్న కాస్తో కూస్తో బంగారము కుదువ పెట్టి క్రెడిట్ ఇన్‌స్టిట్యూషన్సులోనూ, బ్యాంకులలోనూ అప్పులు చేశారు.

ప్రభుత్వానికి బాకీ, షెడ్యూల్డ్ బ్యాంకులలో బాకీ ఇట్లు పుట్టిన చోటల్లా అప్పులు చేశారు. వారికి రుణభారం ఎక్కువ అయి తలమునకలుగా ఉన్నారు రూరల్ రైతాంగం. ఈ ప్రకృతి వైపరీత్యంవారి రుణభారం అప్పీ చూస్తే అసలు రైతాంగం ఎలా చితికి పోయారు అనేది స్పష్టంగా తెలుస్తుంది. వరుసగా కలుగుతున్న ప్రకృతి వైపరీత్యాల వల్ల గ్రామీణ ప్రాంతంలో రైతులు ఎలా చితికి పోతున్నారు వారి లెక్కల వల్లనే తెలుస్తుంది. ధనిక రైతు మధ్య తరగతి రైతుగాని, పెద్ద రైతు చిన్న రైతుగాను, చిన్న రైతు వ్యవసాయ కార్మికుడుగాను మారిపోతున్నారు. మొన్న 6వ ప్లానుకి సేకరించిన వివరాలను బట్టి అంత ముందు ఉన్న అగ్రికల్చరల్ లేబర్ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టును బట్టి రి క్రెడిట్ సర్వే రిపోర్టును బట్టి మనకు ఇది స్పష్టంగా కనబడుతూ ఉం . వ్యవసాయ కార్మికుల సంఖ్య దేశం మొత్తంగా చూసినప్పటికీ వీరి సంఖ్య కలదు The number of landless workers has increased by two crores in 14 years at the rate of nearly fifteen lakhs a year 1064-65వ సంవత్సరంలో వ్యవసాయ కార్మికుల సంఖ్య 310 లక్షలు ఉంటే అది 74-75 వచ్చేప్పటికి 4 కోట్ల 60 లక్షలకి పెరిగింది. 77-78 వచ్చేప్పటికి 5 కోట్ల 30 లక్షలకు వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరిగింది. వారి రోజు ఆదాయం తల ఒక్కొంటికి రూపాయగా ఉన్నది 88 పైసలకు వచ్చినది. అంతేకాదు The total rural labour force has been raising at the rate of 30 per cent i.e., 25 lakhs a year and has gone from 740 lakhs to 2,2[illegible]0 lakhs. 75 శాతం వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరిగింది. గ్రామీణ ప్రాంతంలో కష్టపడి ప్రజల యొక్క సంఖ్య కూడా ఈ కాలంలో 17 కోట్ల 40 లక్షలనుంచి 22 కోట్ల 30 లక్షలకు పెరిగింది. అంటే 30 పర్సెంటు పెరుగుదల కనబడుతూ ఉంది. దీనికి ప్రత్యేకమైన కారణం ఏమిటి? వారి లెక్కలలోనే చెప్పబడి ఉంది. This means that the farmers have been swelling the labour force by losing their land because of bad debts. క్రమేణా గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతాంగం ఋణ భారంతో కృంగి పోతూ తనకు ఉన్న చారెడు భూమిని, తనకు ఉన్న కాండ్రిను అమ్ముకొని మధ్య తరగతి రైతు చిన్న రైతుగాను చిన్నరైతు వ్యవసాయ కార్మికుడుగాను మారుతున్నారు, అందువల్లనే గ్రామీణ ప్రాంతంలో రూరల్ లేబర్ ఫోర్సుకి విపరీతంగా పెరుగుతోంది. నూటికి 61 మంది మార్జినల్ ఫార్మర్స్ నుంచి వ్యవసాయ కార్మికుడుగా మారుతున్నారు. వారి జీవన పరిస్థితి బిలో పావర్టి పరిస్థితిగా ఉంది. ఈ నాడు దరిద్ర రేఖకు క్రింద ఉన్న అతి దుర్భరమైన జీవితాన్ని నూటికి 61 మంది గ్రామీణ ప్రాంతాలలో గడుపుతున్నారు అందువల్ల ఈనాడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వరుసగా వచ్చిన పకృతి వైపరీత్యాలవల్ల, ధరలు లేకపోవడంవల్ల, వారు పండిస్తున్న పంటలు సరిగా ధరలు లేక డిస్ట్రెస్సుడు సేల్సుగా అమ్ముకోవలసిన స్థితివల్ల మొత్తం గ్రామీణ ప్రాంతంలో ఋణ భారం అనేది అంతు లేకుండా పెరిగింది. ఒక్క గుంటూరు జిల్లాలో వంద కోట్లు ఉంటే రాష్ట్రం మొత్తంలో ఎన్ని కోట్లు ఉందో ప్రభుత్వమే చెప్పాలి ప్రయివేటు వ్యాపారస్తులనుంచి వ్యక్తులు తీసుకున్న ఋణం కాకుండానే షెడ్యూల్డు బ్యాంకులు, కోపరేటివ్ బ్యాంకులు, ఐ. ఎం. ఎస్, తక్కావి లోన్సు ఇవి అన్ని కలిపి ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఎంతో అధికంగా ఉన్నది. ఇది సామాన్య

పరిస్థితి కాదు. ఇవి ఎప్పుడో ఒకసారి ఏదో సందర్భంలో ఎప్పుడో వచ్చిన తుఫానులు కాదు. వరుసగా రిపీటెడ్‌గా తుఫానులు రావడం ధరలు పడిపోవడం వాటి ఫలితంగా రైతాంగం అప్పుల భారంతో చితికి పోయిన పరిస్థితి ఉంది. అందు చేత ఈనాడు సామాన్యమైన పద్ధతిలో ఆలోచించి వ్యవహరించడం చాలదు. ఈ ఉన్న అప్పుల భారంనుంచి రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ఈ సమయంలో రైతాంగాన్ని రక్షించడానికి ఆ పార్టీ ఈ పార్టీ అని పార్టీలతో ప్రమేయం లేకుండా అన్ని పార్టీలు కలిసి ఆందోళన జరపవలసిన అవసరం ఏర్పడింది. ఆ ఆందోళనలో రైతాంగం అంతా పాల్గొనడం అవసరం అయింది. ఇటువంటి తప్పని సరి అయిన పరిస్థితులలో రాష్ట్రంలో ఆందోళన చేసింది. కాని మన ప్రభుత్వము మేము నిర్బంధంగా వసూలు చేయము అని చెప్పడం తప్ప 12-10 p.m.
ఈ భారాన్ని తగ్గించడానికి ఎలాంటి చర్యలు ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం తీసుకోలేదు అంటే ఈనాటి ఈ రైతాంగం యొక్క ఋణగ్రస్తమైన పరిస్థితిని. ఈ దుస్థితిని ప్రభుత్వం సీరియస్‌గా నోటు చేయడం లేదు అనేది నా చార్జి. అందుకోసం ఈ ఋణ భారాన్నుంచి రైతాంగాన్ని విముక్తి చేయకుండా మేము రాష్ట్రాన్ని పాలిస్తాము అని అంటే మొత్తం వ్యవసాయం దెబ్బ తింటుంది. రైతాంగం ఆర్థిక పరిస్థితి దెబ్బ తిని భవిష్యత్తులో ఆటంక పరిస్థితులు వస్తాయి. మన ప్రక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రంలో రైతాంగం ఆందోళన సాగించింది. తీవ్రమైన స్థాయికి వెళ్ళింది, జైళ్లు నింపారు. రైతాంగం అవస్థలు పడ్డారు. శ్రీకాకుళము, నెల్లూరు జిల్లాలలో ఈ తుపాను వచ్చిన ప్రాంతాలలో బ్యాంకులను ఎప్రోచ్ అయ్యాయి అన్నారు. సీరియస్‌గా మేము దీని విషయం చూస్తున్నాను అని అన్నారు. మొన్న తుఫాను వచ్చిన ప్రాంతాలలోనే కాదు. మొత్తం రాష్ట్రంలోనే రైతాంగం స్థితి దురదృష్టకరంగా, ఋణ గ్రస్తమయిన పరిస్థితి వున్నది. దీనిని గమనించే ప్రక్క రాష్ట్రాలుకూడా ఈ రైతాంగం యొక్క ఋణ భారాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. కొన్ని ప్రధానమైన చర్యలు ప్రక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రము తీసుకుంది.

కొన్ని ప్రధానమైన చర్యలను ఆ ప్రభుత్వం తీసుకుంది. ఈ నాడు మనం చేసింది తమకు తెలుసు. సైక్లోన్ వచ్చినప్పుడు కన్వర్షన్ చేసాం. షార్ట్ టర్మ్ లోన్సను మీడియం టర్మ్‌లోన్స్‌గా, మీడియం టర్మ్ లోన్స్‌ను లాంగ్‌టర్మ్ లోన్స్‌గా కన్వర్టుగా చేసాం అయితే వడ్డీ, పీనల్ ఇంట్రెస్టును మొత్తం జూన్‌వరకు కూడా మేము వైవ్ చేస్తున్నాం అన్నారు. రైతు కట్టకలిగిన స్థితిలో వున్నాడా? ఈ సంవత్సరం తుఫాను తర్వాత తీసుకున్న బాకీ-గత సంవత్సరం బాకీ, ఇంట్రెస్టుతో సహా-ఒక వేళ పీనల్ ఇంట్రెస్ట్ రద్దు చేసినప్పటికీ కట్టగలిగే స్థితి ఈనాడు మన రైతాంగానికి లేదు. మన రాష్ట్రంలో ఋణాలు 20, 25,30 శాతానికి మించి వసూలు కాని పరిస్థితి ఈనాడు ఉంది. మన బ్యాంకింగ్ ఇనిస్టిట్యూషన్స్ గాని, క్రెడిట్ ఇనిస్టిట్యూషన్ కాని, సెంట్రల్ బ్యాంక్స్‌గాని మామూలుగా తాము వసూలు చేయ వలసిన 70/75 శాతం వసూలు చేయాలనే నిబంధన రిజర్వు బ్యాంకు విధించింది. తిరిగి బారోయింగ్‌కి అలాంటి లిమిట్స్ విధించింది. అలాంటి లిమిట్స్ చేరగలిగిన స్థితిలో సెంట్రల్ బ్యాంక్ లేదు. సెంట్రల్ బ్యాంక్‌లో ఆ పరిస్థితి లేనప్పుడు తిరిగి అప్పు యివ్వగలిగిన పరిస్థితి లేదు. శ్రీకాకుళం నెల్లూరు జిల్లాలలో వసూలు చేయగా

మిగిలినది కన్వర్షన్ చేసి బారోయింగ్ కెపాసిటీ మేము యిస్తున్నాం అని బే కర్స్ చెబుతున్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో పరిస్థితి చూసినప్పటికీ ఈ క్రెడిట్ ఇనిస్టిట్యూషన్స్ 30, 35 పర్సెంట్ కంటే మించి బాకీలు వసూలు చేసే స్థితిలో లేవు అది ఎపెక్స్ బ్యాంకు కాని, ఎగ్రికల్చరల్ ల్యాండు డెవలప్‌మెంట్ బ్యాంక్ కాని రైతులవద్ద నుంచి నూటికి 30, 35 వంతులకంటె ఎక్కువ వసూలుగాని పరిస్థితులు వున్నాయి. తిరిగి రైతులు అప్పులు పొందలేని స్థితి ఈనాడు వుంది. ఈ వసూళ్లు వాయిదా వేసినప్పటికీ రాబడి లేక అప్పులు కట్టలేని పరిస్థితి వుంది. వడ్డీ, ఈ సంవత్సరం తీసుకున్న అప్పు అప్పు అన్నీ తడిసి మోపెడై తెచ్చేటప్పటికి రైతు కట్టలేని పరిస్థితి వుంది. అలాగే షెడ్యూల్డ్ బేంక్ నుంచి తీసుకున్న షార్టు టర్మ్, మీడియం టర్మ్ లాంగ్ టర్మ్ లోన్స్‌కు నెక్ట్స్ ఇనిస్టాల్‌మెంట్ వచ్చినప్పుడు ఆఇంటరెస్టు పేచేయాలి. ఈసంవత్సరం తీసుకున్నది పేచేయాలి. ఇవన్నీ వచ్చేసరికి కట్టలేని దయనీయపరిస్థితిలో ఈనాడు రైతాంగం వుంది. రైతాంగంతీవ్రమైన ఆందోళన చెందుతున్నదనేది ముఖ్యమైన విషయం. ఈ పరిస్థితినుంచి బయట పడాలంటే కొన్ని ప్రధానమైన చర్యలు - ఏవిధంగా తుపాను ప్రాంతాలలో కొన్ని నిర్దిష్టమైన చర్యలను తీసుకున్నారో - అదే విధంగా కొన్ని రాయితీలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలి ఋణగ్రస్థులైన రైతాంగం యొక్క ఆర్థిక వ్యవస్థను క్రమేణా మెరుగుపరచడానికి, తిరిగి రైతు తన వ్యవసాయాన్ని కొనసాగించడానికి ప్రభుత్వం కొన్ని ప్రధానమైన నిర్దిష్టమైన చర్యలను తీసుకోవాలి.

మన ప్రక్క రాష్ట్రాలు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నాయో చూడాలి అని నేను మనవి చేస్తున్నాను. ఈ నాడు తమిళనాడు రాష్ట్రంలో కన్వర్షన్ చేసిన లోన్స్ అన్నింటిమీదా పీనల్ ఇంటెరెస్ట్ కాదు. "All interest due as on June 30th, on conversion of short term loans into medium, or medium term loans into long term loans will be written of."
అనేది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. అలాగే వ్యవసాయానికి ఎరువులు, మొదలైన వాటికోసం యిచ్చిన అప్పుల విషయంలో "In respect of others, the first Rs. 500 will be written off."
500 రూపాయలలోపు వున్నట్లయితే మొత్తంగా రద్దు చేసారు. 5000 రూపాయల వరకు వున్నటువంటి అప్పులకు (హాఫ్) చెల్లిస్తే చాలు అన్నారు. వ్యవసాయంకోసం విత్తనాలు, తెగుళ్ళమందులకై యిచ్చిన అప్పులమీద తమిళనాడు ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

"In respect of loans given under agricultural Loans Act and Land improvement And Taccavi loans, they will be treated as fully settled if the amount so far paid equals to the loan amount."
తీసుకున్న అప్పుతో సమానంగా చెల్లించినట్లయితే పై చెప్పిన అప్పులన్నింటిని మేము రద్దు చేస్తాము అని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. మన రాష్ట్రంలో గత శాసనసభలో చర్చకు వచ్చింది.

అనేక మెట్ట ప్రాంతాలలో వ్యవసాయానికి బావులు త్రవ్వుకొనడానికి ప్రభుత్వం అప్పులు యిచ్చింది. అప్పులు యిచ్చినచోట్ల నూటికి యిరవై వంతులు బావులు త్రవ్వినప్పటికీ వాటిలో నీరుపడక తీసుకున్న అప్పులు నిరుపయోగమయ్యాయి. అయితే

అప్పులు యిచ్చారు కాబట్టి ఆ అప్పులను పీనల్ ఇంటరెస్టుతోసహా తీర్చవలసిన పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో వుంది. ఎంతమొత్తం అనే వివరాలు నేను చెప్పలేక పోవచ్చు. నూటికి 15, 20 వంతుల బావులలో నీరు పడకపోయినప్పటికి, 12-20 p.m
ప్రభుత్వం వద్దనుంచి, అగ్రికల్చరల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్ నుంచి తీసుకున్న అప్పులను ఇంటరెస్టు, పీనల్ ఇంటరెస్టుతో సహా రైతు ఇన్‌స్టాల్‌మెంట్స్ ప్రకారం చెల్లించవలసిన దుస్థితి ఈనాడు మన రాష్ట్రంలో వుంది. ఇక తమిళనాడు ప్రభుత్వాన్ని ఈ విషయంలో చూస్తే "Loans granted to tube wells and o en wells will be treated as written off if the amount equal to twice to the loan has been paid either as principal or interest or as both. నీళ్లు పడని వాటికి కాదు, నీళ్లు పడినవాటికి, వ్యవసాయం చేసుకుంటుంటే అలాంటప్పుడు ప్రిన్సిపల్, ఇంటరెస్టు కలిపి రెండు రెట్లు అయినప్పుడు మొత్తం రైటాఫ్ చేసారు. 'Where the well has failed they will be written off upto Rs. 10,000"— ఎక్కడైతే ప్రభుత్వం వద్ద అప్పులు తీసుకుని బావులు త్రవ్వినా నీరు పడలేదో అలాంటి చోట్ల పదివేల రూపాయల వరకు రైతు తీసుకున్న అప్పులను either interest or penal interest or principal, the total written off up to Rs. 10,000/—" అనేది తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న చర్య. ఆ రాష్ట్రంలో తుఫాను వస్తేనో, పెద్ద భీభత్సం జరిగితేనో, జాతీయ విపత్తులాంటి విపత్తు వస్తేనో తీసుకున్న చర్యలు కావు. మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ రైతాంగం యొక్క ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్న పరిస్థితిలో వాళ్లు ఆందోళన చేస్తున్నారు. ఆందోళన చేసిన తర్వాత తమిళనాడు ప్రభుత్వం రైతాంగానికి 40 కోట్ల రూపాయల వరకు రాయితీ యిచ్చిన పరిస్థితులు ఈనాడు చూస్తున్నాం. అలాగే కర్ణాటక ప్రభుత్వం కూడా కొన్ని చర్యలను తీసుకొంది ఆ వివరాలలోకి నేను పోవడం లేదు. వ్యవసాయం ప్రధాన వృత్తిగా కలిగినటువంటి మన రాష్ట్రంలో రైతాంగం ఋణగ్రస్తులై, అప్పులలో మునిగిపోతున్న పరిస్థితులలో ఈ సమస్య యొక్క తీవ్రతను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా సభ ముందు ఉంచుతున్నాను. వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రాంతాలలో వుండబడే ఆర్టిజాన్స్, చిన్న రైతులు, రెండున్నర ఎకరాల మాగాణీ, ఐదు ఎకరాల మెట్ట కలిగినటువంటి వారియొక్క ఋణాలను రద్దు చేయడం తప్ప మరొకటి లేదు. ఇప్పుడు కట్టింది కట్టారు, మిగిలినది రద్దు చేయాలి. మన రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, అర్టిజాన్, చిన్న రైతులు రెండున్నర ఎకరాల మాగాణీ, ఐదు ఎకరాల మెట్ట గలిగినటువంటి వారు నూటికి 61 మంది వున్నారు నూటికి 61 మంది గ్రామ ప్రాంతాలలో వుండే ఈ ప్రజలను ఋణగ్రస్తులైన పరిస్థితి నుంచి విముక్తి చేయాలంటే వారు చెల్లించవలసిన ఇతర బాకీలన్నింటినీ రద్దు చేయాలని నేను మనవి చేస్తున్నాను. మరొక విషయం ఏమిటంటే తుఫాను వల్లనో, వర్షాభావం వల్లనో, వరదల వల్లనో ఈనాడు మనం లోన్స్‌ను కన్వర్షన్ చేస్తున్నాం. ఇప్పుడు విపత్తు వచ్చినప్పుడు కన్వర్షన్ చేసారు కాబట్టి లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, షెడ్యూల్ బ్యాంక్ అనే సమస్య లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు [illegible]

కన్వర్షన్ చేసిన లోన్స్ మీద వడ్డీ, పీనల్ ఇంట్రెస్ట్ అనే వాటిని రద్దు చేయాలని నేను కోరుతున్నాను. చిన్న రైతులు, మధ్య తరగతి రైతాంగం, అంటే రెండున్నర నుంచి 5 ఎకరాలు మాగాణీ, 10 ఎకరాలు మెట్ట గలిగినటువంటి రైతాంగానికి ఈనాడు ఉన్న బాకీలన్నింటిని 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు ఒక దీర్ఘకాలిక సమయం ఇస్తే తప్ప వాళ్ళు కట్టగలిగే పరిస్థితి ఈనాడు లేదు. ఒక సంవత్సరం వాయిదా వేసి, అంటే ఈ సంవత్సరం కట్టవలసిన దానిని నెక్స్ట్ యియర్ కట్టమన్నా చెల్లించగలిగే పరిస్థితి లేదు నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని వారు తప్ప రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల వారు చెల్లించవలసిందే కాని వారు కూడా చెల్లించగలిగే పరిస్థితిలో ఈనాడు లేరు, తుఫాను వచ్చినటువంటి ప్రాంతాలలో, ఇంకా అలాంటి చోట్ల ఈ బాకీలన్నింటినీ 5 సంవత్సరాలు లేక 10 సంవత్సరాల దీర్ఘకాలిక లోన్స్‌గా చేసే విషయం చర్చించి, ఆ విధంగా వసూలు చేయవలసిన అవసరం వుంది. ఆ రకమైన వాయిదాలను యిచ్చి యివ్వాళ యిచ్చిన బాకీలను వచ్చే సంవత్సరం వసూలు చేసుకోవచ్చు. గత సంవత్సరాలలో యిచ్చిన వాటికి పీనల్ యింటరెస్టు లేకుండా 5 సంవత్సరాలు ఎక్స్టెండ్ చేస్తున్నాము అనండి ఈ సంవత్సరం ఇచ్చిన బాకి యింటరెస్టుతో వసూలు చేస్తూ పాత బాకీ మీద యింటరెస్టు లేకుండా 5వ వంతు వసూలు చేస్తూ, ఆ రకమైన సౌకర్యం రైతాంగానికి యివ్వకపోతే వీలు లేదు ఇంత దెబ్బతిన్న రైతాంగానికి పదిన్నర శాతం, షెడ్యూల్డ్ బ్యాంక్స్‌కు అయితే పన్నెండున్నర, 14 శాతం అవుతున్నది. అదే యిన్‌టైమ్ కట్టకపోయినట్లయితే 15, 18 శాతం అవుతున్నది రెండున్నర ఎకరాలు మాగాణి పైబడిన రైతాంగానికి 6 శాతం లేదా డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ యింటరెస్టు నాలుగు శాతం చొప్పున 5 ఎకరాలు మాగాణి ఉన్న వారికి 5 శాతం లిమిట్ చేసి వసూలు చేయాలి. ఈనాడు ఉన్న యింటరెస్ట్సు షెడ్యూల్డ్ బ్యాంక్స్ గాని యితరమైనవిగాని వసూలు చేస్తున్నవి చూస్తే గతంలో కాబూలీవాలాలు వసూలు చేస్తున్నట్లు వున్నవి. షార్ట్ టర్మ్ లోన్స్ జూన్ ఆగస్టులో యిస్తే జనవరిలో పంటలు రాగానే యివ్వాలి. అసలు వడ్డీ కలిపి కాంపౌండ్ యింటరెస్టు వసూలు చేస్తున్నారు. షెడ్యూల్డ్ బ్యాంక్స్ 14 పర్సెంట్ యింటరెస్టు పెడుతున్నది. సామాన్య రైతుకు 6 పర్సెంట్ లేకపోతే డిఫరెన్షియల్ రేట్ ఆఫ్ యింటరెస్టు నాలుగు శాతం చొప్పున, 10 ఎకరాలు మాగాణి పైబడిన రైతాంగానికి 9 పర్సెంట్ వడ్డీ చొప్పున యిచ్చే పద్ధతులు ఉండవలసిన అవసరం వున్నది. ఈ చర్యలు తీసుకోకపోయినట్లయితే రైతాంగానికి ఎన్ని మాటలు చెప్పినా, ఏవేవో చేస్తున్నాము అని చెప్పినప్పటికి వ్యవసాయం దెబ్బతింటుంది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మొత్తం రైతాంగం ఆ నాడు కాబూలీవాలా, వడ్డీ వ్యాపారస్తుల యొక్క కబంధ హస్తాలలో చిక్కుకొని ఉంటే ఈనాడు బ్యాంకుల చేతులలో చిక్కుకుపోయారు. రైతాంగం నాశనమైపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితి యొక్క తీవ్రతను గుర్తించి అవసరమైన చర్య తీసుకోవాలి. రాష్ట్రపతి హెచ్చరిక చేస్తున్నారు, ప్రధానమంత్రి చెప్పుతున్నారు. సామాన్య ప్రజానీకంలో అసంతృప్తి పెరుగుతున్నది. విప్లవానికి దారి తీస్తుందని చెప్పుతున్నారు. ఈ పరిస్థితిలో ఆర్థికంగా ఏ రాయితీలు యివ్వకపోయినట్లయితే ఋణభారం పెరిగిపోతుంది. కనుక ఈ తీవ్రమైన పరిస్థితులు గమనంలోకి

తీసుకోండి. గ్రామీణ ప్రాంతంలో యింతకు ముందు జరిగిన ఆందోళన కంటె యింకా ఆందోళనకు గురి అయ్యే పరిస్థితి వస్తుందని చెపుతూ ఈ తీర్మానమును ఆమోదించాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, గ్రామాలలో ఆర్థిక పరిస్థితులు చూసినట్లయితే ప్రధానంగా బలహీన వర్గాలు, పేద ప్రజలు, హరిజనులు, వ్యవసాయ కార్మికులు, ఆర్టిజాన్స్ పరిస్థితి చూసినట్లయితే చాల అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు ఆర్థిక పరిస్థితులు చూస్తున్నాము 5 పంచవర్ష ప్రణాళికలు అమలు జరపడం జరిగింది. 5వ పంచవర్ష ప్రణాళిక మధ్యలో వున్నాము. కాని ప్రణాళికలలో వేసిన అంచనాలు ఈనాడు అమలులో జరగడం లేదు. ఆచరణలో అది సాధ్యం అయినదా అనేది ఈ నాడు గమనించవలసిన అవసరం వున్నది. ప్రణాళికలలో మనం ఖర్చు పెడుతున్నాము. అగ్రికల్చర్ విషయంలో చాల డబ్బులు ఖర్చు పెట్టాము. కాని ఏ వర్గాలు లాభపడ్డారు. ఏ వర్గాలకు ఉపయోగించాయి. ఈనాడు బలహీన వర్గాలు, వ్యవసాయ కార్మికులు, ఏ మార్జినల్ వర్గాలు ఉన్నాయో గ్రామాలలో ఆ వర్గాల యొక్క ఆర్థిక పరిస్థితులు చూసినట్లయితే చాల అధ్వాన్న పరిస్థితులలో ఉండడమేగాక ఈ నాడు ఋణభారం పెరుగుతున్నది. 1200 తలసరి ఋణభారం పెరిగింది. ఈనాడు ప్రతి ఒక్కరు 1200 బాకీ పడ్డారు. మనకు బాగానే కనిపిస్తున్నాయి. లోపలకు పోయి పరిశీలించినట్లయితే తీవ్రంగా గ్రామాలలో ఋణ భారం పెరిగిపోతున్నది. ఎన్నో ప్రణాళికలు అమలు జరిగినట్లు కనబడుతున్నాయి. గ్రామాలలో పరిస్థితి చూసినట్లయితే చాల అధ్వాన్నంగా ఆర్థిక సంక్షోభం వచ్చే ప్రమాదం కూడ భారతదేశంలో వున్నది. ఆర్థిక చిక్కులు ఉన్నాయని గమనించ వలసిన అవసరం వున్నది. ఈ నాడు జరిగేది ఏమి? ప్రజలు ఏమి ఆశించారు? వాణిజ్య బ్యాంకులు జాతీయం చేశారు. పేద ప్రజలకు, బలహీన వర్గాలకు చీప్ రేట్ ఆఫ్ యింటరెస్టుతో అప్పులు దొరుకుతాయి. కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా అప్పులు దొరుకుతాయి అని ఆశించారు. కాని వడ్డీ వ్యాపారస్థుల దోపిడి గ్రామాలలో ఏవిధంగా కొనసాగినదో దానికన్న మిత్తి కోఆపరేటివ్ సొసైటీలు, వాణిజ్య బ్యాంకులు, యితర పరపతులలో దొరికే వాటిలో పెరిగిపోతున్నది గాని తగ్గడం లేదు.

(కోరం బెల్)

వడ్డీ వ్యాపారస్థుల దోపిడి నుంచి విముక్తి కలుగజేయాలని ప్రధానమైన ధ్యేయం. కాని కోఆపరేటివ్ యిన్‌స్టిట్యూషన్స్ పరిస్థితి చూసినా, అగ్రికల్చర్ లోన్స్ చూసినా, వాణిజ్య బ్యాంకుల పరిస్థితులు చూసినా గ్రామాలలో వడ్డీ వ్యాపారస్థుల దోపిడి కన్న పెరుగుతున్నది కాని తగ్గడం లేదు. దానికి కారణం కనుక్కోవాలి. ఆ సమస్యను పరిష్కారం చేయవలసిన అవసరం వున్నది. ఈనాడు ఋణభారం పెరిగిపోతున్నది. రేట్ ఆఫ్ ఇంటరెస్టు పెరిగిపోతున్నది. అసలు కన్న డబుల్ డబుల్‌గా పెరిగిపోతున్నది. అపరాధ మిత్తి పరిశీలించినట్లయితే వడ్డీ వ్యాపారస్థులకు యిచ్చిన మిత్తిలో కంపేర్ చేసినట్లయితే పేద రైతులు బలహీన వర్గాలు యిదివరకు చెల్లించినది మిత్తి క్రింద కడతారు. అపరాధ మిత్తి పెరిగిపోతున్నది.

12-30 p.m.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—తీసివేయడం జరిగింది. ఆ జి.ఒ. వచ్చినప్పుడు వారు రష్యాలో వున్నారు.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—మీ జి. ఒ. వచ్చిన తరువాత నేను పోయినాను. గ్రామాలలో ఎవరికీ ఉపయోగపడలేదు. జి. ఒ. ఆలస్యంగా వచ్చినది. నూటికి 75 మంది లాభపడలేదు,

శ్రీ ఎన్. అమర్‌నాథ రెడ్డి :—ఈ జి. ఒ. ఈ నెలాఖరువరకు ఎక్స్టెండ్ చేయబడింది.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—జి. ఒ. యిచ్చారు. అసలు అపరాధ మిత్తి తీసి వేయండి. అపరాధ మిత్తి అనేది ఏ కాన్‌స్టిట్యూషన్‌లో పెట్టారు ? నైజాం కాలం నాడు యిచ్చిన అప్పులు పరిశీలించండి. అప్పుడు అప్పులు యిచ్చారు. అప్పులు యిచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా అపరాధ మిత్తి తీసుకొనేవారు కారు. అసలు, అదే మిత్తి తీసుకుంటున్నారు.

కాని, ఇది మన ప్రభుత్వం అనుకుంటున్నాం. ఈ 'అపరాధం మిత్తి' అనే పదం తరువాత వచ్చింది. ఈ అపరాధం మిత్తి అనే దానిని తీసివెయ్యాలని నేను కోరుతున్నాను. ఈనాడు రైతులు, బలహీనవర్గాలు, హరిజనులు, వ్యవసాయ కార్మికులు ఎవరయితే వున్నారో, వారి ఓట్లతో ప్రభుత్వంలోకి వచ్చి అధికారం చలాయిస్తూ, ఆ వర్గాలకు సంబంధించి ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఏమైనా రాడికల్ ఛేంజెస్ తీసుకువచ్చారా? అనేది చూస్తే ఏమి తీసుకురాలేదని తెలుస్తుంది, కొత్త సీసాలో పాత సారా మాదిరిగా వున్నది. అంతకు తప్ప వ్యత్యాసమేమీ లేదు. ఈనాడు చాలామార్పులు తీసుకురావలిసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. ఇవాళ ప్రవేశ పెట్టిన యీ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. అయితే, ఇందులో అయిదెకరాల మాగాణి, పదెకరాల మెట్ట వున్నవారికి, దీర్ఘకాలిక రుణాలపై 6 పర్సెంట్ యింట రెస్టు అని సూచించారు దీనిని 4 పర్సెంట్‌కు తగ్గించాలని నేను మనవి చేస్తున్నాను. మిగతా వారికి సంబంధించి 9 పర్సెంట్ అని ఇందులో సూచించారు, దానిని 6 పర్సెంట్‌కు తగ్గించాలని నేను కోరుతున్నాను. అలాగే, అపరాధపు మిత్తి క్రింద ఇంతవరకు ఎంత చెల్లించారో దానిని అసలు నుంచి మినహాయించాలి. చాలా మంది అపరాధపు మిత్తి చెల్లించారు, దానిని అసలు నుంచి మినహాయించాలని కోరుతున్నాను, అపరాధం మిత్తి అనే దానిని అసలు తీసివెయ్యాలనేది నా ప్రధానమైన సూచన, దీనిని మీరు అంగీకరించవలసిన అవసరమున్నది. ఇది అందరూకూడా అంగీకరించవలసిన తీర్మానం. రాజకీయ విభేదాలు లేకుండా అందరూ అంగీకరించవలసింది, ప్రజల సమస్య యిది, కాంగ్రెస్ (ఐ) వారు కూడా దీనిని ఒప్పుకొని బహిరంగ సభల్లో మేము పేద ప్రజలకు సంబంధించి యిది చేశామని చెప్పుకోవడానికి అవకాశముందని మనవి చేస్తున్నాను. బలహీన వర్గాలకు సంబంధించి, హరిజనులకు సంబంధించి, వ్యవసాయ కార్మికులకు సంబంధించి—ఆ వర్గాలకు సంబంధించి మేము పని చేస్తున్నామంటారు కాబట్టి—యివాళ మీకు యిది పరీక్షా దినం. నూటికి 75-80 మంది వున్న పేద వర్గాల వారు ఋణభారం నుండి తమను తప్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతున్నదని ఆశిస్తున్నారు, ఇవాళ ప్రభుత్వం దీనిపై ఏమి

చేయబోతున్నదనేగి గమనిస్తున్నారు, అందువలన, యీ తీర్మానాన్ని బలపరచడంలో, రాజకీయ పార్టీల విభేదాలు లేకుండా, భేదాభిప్రాయం లేకుండా సపోర్టు చేయవలసి వుంది. ఈనాడు తీవ్రమైన మార్పులు తీసుకురావలసి వుంది. అపరాధం మిత్తి తీసి వేసి, మొత్తం భారతదేశంలో ఒక పెద్ద మార్పు తీసు కురావడానికి యీ ప్రభుత్వం ఒక ఆదర్శంగా వుండడానికి ఆలోచించాలని మనవి జేస్తున్నాను.

ఈనాడు కో ఆపరేషన్ మినిష్టర్‌గారు యువకులు, వారి హయాంలో నయినా యీ అపరాధం మిత్తిని కనీసం కో ఆపరేటివ్ రంగంలో నయినా తీసివేస్తే బాగుంటుంది. ఈ అపరాధం మిత్తి వడ్డీ వ్యాపారుల కంటే కూడ నగ్నమైన దోపిడీగా వున్నదని మనవి జేస్తున్నాను. ఈ అవరాధం మిత్తి ఎవరిపై పడుతున్నదని ప్రభుత్వం అనుకుంటున్నది? ఎవరు యీనాడు బలహీన వర్గాలుగా వున్నారో, ఎవరు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారో, ఎవరు కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో వున్నారో, ఎవరికి గిట్టుబాటు ధరలేక దివాళా తీసేపరిస్థితిలో వున్నారో వారిపై పడుతున్నది. అందువలన, యీ అవరాధం మిత్తివి తీసివేసి, యీ వర్గాలను, దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన అవసరమున్నది. ఈనాడు పారిశ్రామిక వస్తువుల ధరలు చూసినా, దేనికి సంబంధించి చూసినా ధరలు బ్రహ్మాండంగా పెరిగిపోతున్నవి. అయిదె కరాల మాగాణి, పదెకరాల మెట్ట వున్నవారు కూడా యీనాడు తమ కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో వున్నారు. ఏందుకంటే, గిట్టుబాటు ధర లేదు. శాస్త్రీయంగా ఆలోచిస్తే-అయిదెకరాలు, పదెకరాలు వున్న వారికి వ్యవసాయంపై ఏమైనా మిగులుతున్నదా? వారు తమ పిల్లలను పోషించుకోగల పరిస్థితిలో వున్నారా? భార్యకు అయిదు చీరలయినా కొనగల స్థితిలో వున్నారా? హాయిగా తినగలుగుతున్నారా? అనేది పరిశీలించాలి. ఈ వర్గాలను కాపాడుకోవలసి వుంది. మీ ఆచరణలో మాత్రం అదేమీ కనబడడం లేదు. మాటలు మాత్రం బ్రహ్మాండం వున్నవి. ఉపన్యాసాలు బ్రహ్మాండంగా వున్నాయి, చెబుతారు గాని, ఆచరణలో మాత్రం ఏమీ అమలు జరుపరు. అమలు చేయడానికి మీరు ప్రయత్నించాలి ఇది అందరి సమస్య. ఈ విషయంలో పార్టీ విభేధాలు వుండకూడదు. దోపిడీకి గురౌతున్న నూటికి 80 మందిగా వున్న యీ వర్గాలను కాపాడుకోవలసిన అవసిరమున్నదని మనవి జేస్తున్నాను. నేనిప్పుడు వివరాల లోకి పోవలసిన అవసరం లేదు. నేను యీ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరు స్తున్నాను. అయితే, ఇందులో దీర్ఘకాలిక ఋణాలకు సంబంధించి 6 పర్సెంట్ వున్న యింటరెస్టును-4 పర్సెంట్ చేయవలసి వుంది, అలాగే 9 పర్సెంట్ వున్న దానిని 6 పర్సెంట్‌కు తగ్గించవలసి వున్నది. అవరాధపు మిత్తి అనే దానిని నిర్మూ లించాలి. ఇంతవరకు చెల్లించిన అపరాధపు మిత్తిని అసలు నుంచి మినహాయించాలి. ఇవి చేశాక, రైతులకు సంబంధించి మీరు ఏమి సహాయం చేసినా మేము సంతో షిస్తాము. ఈ తీర్మానాని అందరూ, ఎటువంటి రాజకీయ విభేదాలు లేకుండా బలపరు స్తారని ఆశిస్తూ, దీనిని నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చిన్ని (విజయవాడ-తూర్పు):—అధ్యక్షా, ఈ తీర్మానం మీద మాట్లాడేటప్పుడు ఒక విషయం చెప్పాలి. మృగశిర వచ్చినప్పటికి ఇంకా ఋతువు రాలేదు. వర్షం లేనందువల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురి అయేట్లు ఉన్నారు. 12-40 p.m.

గత శాసన సభ సమావేశంలో రెండున్నర ఎకరాల మాగాణికి కాని ఐదెకరాల మెట్టకు కాని శిస్తు మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. అందరికి తెలిసిన విషయమే. కాని నేను విశాఖపట్నం జిల్లాకు వెళ్ళినప్పుడు నాకు తెలిసింది ఏమిటంటే 1978-79 ఫసలీకి కూడా వసూలు చేస్తూనే ఉన్నారు. మేము కలెక్టరు ఆఫీసుకు పోయి విచారిస్తే మాకు ఉత్తరువులు రాలేదని అన్నారు. అందువల్ల వసూలు చేస్తున్నామని సమాధానం చెప్పారు. విశాఖపట్నం జిల్లాలో వర్షాలు లేక పేద రైతులు నానాబాధ పడుతుంటే ప్రభుత్వం రద్దుచేసిన పన్నును కూడా అక్కడ ఉద్యోగులు వసూలు చేస్తున్నారు. మేము గట్టిగా అడిగితే తరువాత రిఫండు ఇస్తాం అంటున్నారు. వర్షాధారం లేక వ్యవసాయం చేయడానికే నానాబాధలు పడుతున్న చిన్న రైతు ప్రభుత్వం రద్దు చేసిన పన్నును కూడా కట్టాలంటే ఎక్కడ నుండి తెచ్చి కడతాడు? ఎక్కడ నుంచో ఎక్కువ వడ్డీలకు అప్పు తెచ్చి కట్టవలసి ఉంటుంది. ఈ విషయంలో వెంటనే ఉత్తరువులు పంపి పేద రైతుల నుంచి పన్నుల వసూలు లేకుండా ఆపాలని కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లాలో కోఆపరేటివ్ బాంకు, అర్బన్ డెవలప్‌మెంటు బాంకు బిల్డింగు కూలిపోతే పిటిషన్లు పెట్టినప్పటికి, అమరనాథరెడ్డిగారిని కలిసి విశాఖపట్నంలో చెప్పుకున్నప్పటికి, ప్రభుత్వ ఉద్యోగులు ఇంతవరకు పట్టించుకోలేదు. రైతులకు ఋణాలు ఇచ్చే బాంకు అది.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :—అర్బన్ బాంకు అంటున్నారు. అది రైతులకు ఋణాలివ్వదు. వారు చెప్పేది ఎక్కడ ?

శ్రీ పి. చిన్న :—కోఆపరేటివ్ బాంకు, మధురవాడ సత్రం వద్ద ఉంది. పడిపోయి పది సంవత్సరాలైనది. విశాఖపట్నం-విజయనగరం మధ్య 10వ మైలులో ఉంది. రైతు ఎక్కడకు వెళ్ళి చెప్పుకోవాలి? రైతుల నుంచి వసూలుచేయాలంటే ఈ నెలలోనే వసూలు చేయాలి కనుక సన్నకారు రైతుల నుంచి జబర్దస్తీ చేసి అప్పులను వసూలు చేస్తున్నారు. దీనిపై ఉత్తరువులు పంపించి రైతులను కాపాడాలని మనవిచేస్తున్నాను. నేను ఎస్. కోట వెళ్ళినప్పుడు చూచాను. రెండెకరాలు భూమి ఉన్నవాడు భూమి తనఖా పెట్టి రెండు వేలు బావికి తీసుకుని వ్యవసాయం చేయాలంటే రు. 3500 ల వరకు పోతోంది కట్టవలసిన బాకీ. 14-18 పర్సెంటు వడ్డీ. సంవత్సరం సంవత్సరం కట్టకపోతే పెరిగిపోతుంది. రు. 3500 ల వరకు అప్పు పెరిగిపోతే జబర్దస్తీచేసి వసూలుచేయడమే తప్ప బావిలో అసలు నీళ్లు పడ్డాయా అని చూసేవాడు లేడు. చెవులు మెలివేసి రు. 3500 లు వసూలు చేస్తున్నారు. టాక్సీల మీద తిరిగి బాకీలు వసూలు చేస్తున్నారు. నీళ్ళు పడలేదని సూపర్వైజరు రిపోర్టు కావాలంటే 50 మైళ్ళు పోవలసి ఉంటుంది. తీరా అక్కడకు వెడితే కన్సర్న్డు క్లర్కు ఉండడు. ఆఫీసరు ఉండరు. వెళ్ళి రావడానికి రూ 10-15లు ఛార్జీలు అవుతున్నాయి ఎస్. కోట వెడితే స్పెషల్ ఆఫీసరు లేరు. ఎవరికి చెప్పుకోవాలి? ఏ పరిస్థితులలో బ్రతకాలి రైతు? పంట లేదు, వర్షం లేదు, మీరిచ్చిన అప్పుతో త్రవ్విన బావిలో నీళ్లు లేవు. రిగ్గు వేస్తామంటారు, వేయరు. రైతులు ఏ మాత్రం బ్రతకడానికి వీలులేని పరిస్థితులలో ఉంటున్నారు. పంటలు వేస్తే వర్షం ఉంటుందో లేదో తెలియదు. మృగశిర వచ్చింది, వర్షం లేదు. కోఆపరేటి

బాంకుల నుంచి ఇచ్చే రుణాలపై వడ్డీ తగ్గించకపోతే ప్రయోజనం లేదు. మనం చేసిన వాగ్దానాలు అమలు జరుగుతున్నాయో లేదో పరిశీలించాలి. ఏ గేటు దగ్గర ఎవరిని పెట్టినప్పటికి జవాను నుంచి మంత్రివరకు ఎవరూ వారి డ్యూటీ చేయడం లేదని మనవి చేస్తున్నాను. ఆఫీసరుతో మాట్లాడే అవకాశం ఉండదు. ఇక్కడ మీటింగు, అక్కడ మీటింగులు, దండలు తప్ప గత్యంతరం లేకుండా ఉంది. కడుపు రగుల్కొని పోతున్నది. ఏ పల్లెటూరు వెళ్లినప్పటికి మంచినీళ్లు లేవు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—సారాయి మస్తుగా ఉంది.

శ్రీ పి. చిన్న :—బోరింగు పంపు వేస్తామని వస్తే వారికి సిమెంటు మేము ఇచ్చుకోవాలి, కంకర మేము మోసుకుని రావాలి. అప్పుడే వేస్తారు. డిపార్టుమెంటు నుంచి వీటన్నింటికి ఖర్చులు వ్రాస్తారు. ఎవరు పట్టుకునేది? కలెక్టరు ఆఫీసుకు వెళ్ళి చెబితే వినే దిక్కు లేదు. పంచాయతీ రాజ్ జిల్లా పరిషత్తు సెక్రటరీగారి వద్దకు వెళ్లి సిమెంటు కావాలి అంటున్నారంటే అసిస్టెంటు ఇంజనీరు వద్దకు వెళ్ల అంటారు. ఏమిటి ఈ అక్రమం? గ్రామాలలో చితికిపోయిన హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాలలో బాధలు పడుతుంటే ఎవరు చూసేవారు? హరిజనవాడలు ఉన్నాయి. అక్కడ స్కూలు ఎవరు కట్టాలి? జిల్లా పరిషత్తువారు చూడరు ప్రభుత్వానికి చెప్పాం తీసుకోవాలి అని. స్థలం ఉంది కాని ఎవరు కట్టాలి? తుఫానుకు సంబంధించి ముఖ్య మంత్రిగారు చెప్పారు. యదార్థం. కమిటీలలో అన్ని పార్టీల వారు సహకరించు కోవాలి. 10-15 వేల ఎగాకు బారన్స్ పోతే మాకు ఇచ్చిన పుస్తకంలో లేదు. వారికి ఎటువంటి సదుపాయం కలిగించలేదు. పెద్ద వారు కూడా క్యూలో నిలబడి పది కి.గ్రా.ల బియ్యం తీసుకునే స్థితి వస్తున్నది.

ఎవరో ఆఫీసరు చాల కష్టపడినారు, ఆయనకు రెండు సంవత్సరాలు ఎక్స్టెన్షన్ యిచ్చామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ డిపార్టుమెంటులో ఎంతో మంది పని చేశారు, ఆయన ఒక్కరికే యివ్వడం ఏమిటి? అందరికి యివ్వండి. క్రింది ఉద్యోగులు కష్టపడి వుంటారు. పైన ఉన్న అధికారులు ఫోన్ దగ్గర కూర్చొని ఆర్డర్సు జారీ చేయడం, క్రింది అధికారులు వాటిని అమలుచేయడం జరుగుతుంది అందువల్ల క్రిందివారికి ఎక్స్టెన్షన్ యివ్వండి. కాని వారిని చూడరు. కష్టపడినవారికి ఏమైనా చేయాలి కాని గెస్టుహౌసులో కూర్చొని ఫోన్ పైన ఆదేశాలు జారీ చేసేవారికి కాదు. ఫోన్ దగ్గర కూర్చొని ఆదేశాలు జారీ చేసిన అధికారికి రెండు సంవత్సరాలు ఎక్స్టెన్షన్ యిస్తే ఎవరి కడుపు నిండుతుంది? డబ్బు తీసుకొంటున్నారు. వారి విధిని వారు నిర్వహిస్తున్నారు. దేశములో ఎంతోమంది ఉద్యోగాలు లేకుండా వుంటే వీరికి ఎక్స్టెన్షన్ యివ్వడం న్యాయం కాదు. 12.50 p.m

విజయవాడలో 210 అడుగుల పాక కాలిపోతే ఒక్క ఆఫీసరు కూడ వచ్చి చూడరు. అది 6000 రూపాయల విలువ గలది. దానికి ప్రభుత్వము ఏమి యిచ్చింది? ఎడ్లు గుమిగూడే ప్రదేశము. అక్కడున్న ఎడ్లు దెబ్బతినలేదు కాని పాక అంతా సర్వనాశనమై పోయింది. మున్సిపాలిటీవారు వేయకపోయినా అక్కడి ఎడ్ల

సంఘము వారే వేసుకొన్నారు 6 సార్లు కాలిపోయింది. మునిసిపల్ శాఖామంత్రి గారు ఇక్కడ వున్నారు కలెక్టరుకు తగిన ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి ఆపాకను వేసుకొనే అవకాశమును కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ యన్. అమరనాథరెడ్డి :—అధ్యక్షా, ఇది సాధారణ చర్చా లేక అనధికార తీర్మానముపైన చర్చా ?

శ్రీ పోతిన చిన్న :—మా బాధను అర్థము చేసుకుని చేయగలిగితే చేయాలి లేకపోతే పట్టణం, పట్టణములోను మీటింగ్‌లు వేసి ఈ విధంగా చెప్పుకొనవలసి వుంటుంది. ఇక్కడ సరిగా మాట్లాడుతున్నామా, ఇంకొక రకముగా మాట్లాడుతున్నామా అనేది కాదు. నేను ప్రభుత్వాన్ని కించపరచడం లేదు. మంత్రులను కించపరచడం లేదు. అధ్యక్షులవారిని కించపరచడం లేదు. జరుగుతున్న విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నాను. నేను విజయవాడ ఎడ్లబండ్ల సంఘపు ప్రెసిడెంటుని. కలెక్టరు నుంచి రిపోర్టును తెప్పించుకొని దానిపైన ఏమైనా న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి.

పేదవారికి కావలసిన సదుపాయాలు, స్లమ్ క్లియరెన్స్ డబ్బు లేదు దోభీ ఖానాలు కట్టిస్తామన్నారు. మనము తెల్లటి బట్టలు వేసుకుని యిక్కడకు రావాలి. ఇక్కడున్న తీర్మానానికి సంబంధించినదా కాదా అనేది కాదు. నేను చెప్పిన విషయాలను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను సంవత్సరం అయింది కాలిపోయిన యింటిలో 3 సంవత్సరాల పిల్లలు ఇద్దరు కాలిపోయారు రిప్రజెంటేషన్ యిచ్చాము, రెవెన్యూ మంత్రిగారిని 6 సార్లు అడిగాను రు. 500 ల చొప్పున యిస్తామన్నారు. అదీ యివ్వకపోగా సమాధానం కూడ లేదు. కలెక్టరు గారిని అడిగితే ఇప్పుడున్న ఆర్డర్సు మారితేగాని యివ్వడానికి వీలులేదన్నారు. కాబినెట్‌లో పెట్టి ఆ జి.ఓ.ను మారుస్తామన్నారు. అందువల్ల ఆ కార్మికులకు వచ్చే రు. 500/-ల చొప్పున యిప్పించవలసినదిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య :—అధ్యక్షా, పెద్దలు సుందరయ్యగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానమును బలపరుస్తున్నాను. ఈ తీర్మానము ఈనాడు ఎందుకు మన సభ ముందుకు రావలసివచ్చిందనే పరిస్థితులను ప్రత్యేకముగా అర్థము చేసుకొనవలసిన అవసరం వుంది అప్పులు యివ్వడం, తీసుకొనడం అనేది ప్రభుత్వ సంస్థల ద్వారా గాని, యితర సంస్థల ద్వారా గాని ఇవ్వడం వేలాది సంవత్సరాలుగా జరుగుతున్నది. కాని 10 సంవత్సరాలుగా మన ఆర్థిక పరిస్థితులలో వచ్చిన మార్పులవల్ల అయితేనేమి, సమాజంలో వచ్చిన మార్పులవల్ల నయితేనేమి ప్రభుత్వం ప్రణాళికల ద్వారా పేదవారి ఆర్థికస్తోమతను పెంచడానికి, 5 ఎకరాల భూమి వున్నవారు స్వయంకృషితో తాను, తన కుటుంబం జీవించడానికి ఒక ఆధారం ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యముతో
1.00 p.m. అనేక సంస్థలద్వారా అప్పులు పంపిణీచేసే కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. కానీ 10 సంవత్సరాల నుండి పరిశీలించి చూసినట్లయితే కొందరు ప్రభుత్వం ఇచ్చిన బంజర్లు సాగుచేసుకొంటున్నారు. మరికొందరు వ్యవసాయ కూలీలుగా వుండి, కష్టపడి ఏదో కొంత మిగుల్చుకొని ఎకరం రెండెకరాలు సంపాదించుకొని సాగు చేసుకొంటున్నారు. ఒక కుటుంబంలో నలుగురైదుగురు వుంటే వారిలో ఒకరిద్దరు

ఇతర వృత్తులు చేసుకొంటున్న మిగిలిన వారు భూమిని సేకరించుకొని స్వయంకృషి మీద బ్రతకాలనే అభిలాషతో సాగుచేసుకొంటున్న వారు ఉన్నారు. మొత్తము మీద చాలా మంది భూమి మీదనే బ్రతకాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా కాని ప్రభుత్వ సంస్థల ద్వారా కాని సహాయం పొందుతూ సాగుచేసుకొంటూ బ్రతుకుతున్నారు. కాని ఇటీవల ఎరువుల ధరలు పెరగటంవల్ల వ్యవసాయదారునికి కావలసిన పనిముట్ల ధరలు పెరగటంవల్ల జీవిత నిత్య అవసరాల వస్తువుల ధరలు పెరగటంవల్ల రాత్రింబవళ్ళు కష్టపడి సాగుచేసినా వ్యవసాయదారుడు సుఖపడలేకపోతున్నాడు. క్వాంటిటి పెరిగినా ఇదివరకు 10 బస్తాలు పండిస్తున్నది, ఇప్పుడు 20 బస్తాలు పండించినా అతని ఆర్థిక పరిస్థితి చూస్తే తన కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితులలో లేడు. అందువల్ల పది సంవత్సరాలుగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక పరిస్థితి బాగుపడే బదులు క్షీణించిపోతున్న వాస్తవాన్ని మనం గమనించాలి. అంతేకాక ఈనాడు గ్రామ ప్రజలు చైతన్యవంతులవడంవల్ల అనేక విషయాలు తెలిసికోవడంవల్ల వారు మనలను నిలదీసి అడుగుతున్నారు. మాకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు ప్రజాప్రతినిధులైన మీకు మా బాధలు ఎందుకు అర్థం కావటంలేదని అడుగుతున్నారు. ఎందుకు మీరంతా మౌనంగా వున్నారని అడుగుతున్నారు. ఎందుకు గ్రామీణ ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వుంటున్నారని మమ్మల్ని అడిగిన అనుభవాలు వున్నాయి. ఉత్పత్తి చేసే రైతుకు కాని ఉత్పత్తి చేసిన వస్తువుపై గిట్టుబాటు ధర రావటంలేదు. తానుపయోగించే వస్తువు తక్కువ ధరకు దొరకటం లేదు. రైతు తయారుచేసే వస్తువులలో పది సంవత్సరాల క్రితం చిన్న దుకాణం పెట్టుకొన్న వ్యాపారస్తుడు 5, 10 సంవత్సరాలలో లక్షాధికారి అవుతున్నాడు. ఇది చూస్తున్నప్పుడు గ్రామీణ ప్రజలలో ఆశ్చర్యము, బాధ కలుగుతున్నది. ఈ పరిస్థితి అధికారంలో వున్న నాయకత్వం ఎందుకు చక్కదిద్దలేకపోతున్నదని అడుగుతున్నారు. అటు ప్రొడ్యూసర్‌కు, ఇటు కన్స్యూమర్‌కు లాభం లేకుండా మధ్యలో వున్న దళారీలు తక్కువ కాలంలో లక్షాధికారులు అవుతున్నారు. ఈ ట్రేడర్ అనేవానిని ప్రభుత్వం కంట్రోలు చేయలేదా అని అడుగుతున్నారు. మీరు మీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన దానిని మీరు అమలుచేయడం లేదని చెబుతున్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా ఎవరు ముఖ్యమంత్రియైన తమ పరిస్థితి మారి మేలు కలుగుతుందనే నమ్మకం వారికి కలగటం లేదు. పెట్టుబడి లేకుండా వ్యాపారం మొదలు పెట్టి 5, 10 సంవత్సరాలలో లక్షాధికారులు అవుతున్న మధ్య దళారీలను కంట్రోలు చేసే కెపాసిటి ప్రభుత్వానికి లేకపోతున్నదనే అభిప్రాయం వారిలో వుంది. దాని గురించి మనం సీరియస్‌గా ఆలోచించాలి. ప్రజలలో చైతన్యం రావటం వలన ఇది ఛాలెంజ్‌గా టాస్క్‌గా మన ముందు వుంటుంది. చదువులేని సామాన్య రైతు వేసే ప్రశ్నకు సంతృప్తికరంగా సమాధానం చెప్పే స్థితిలో మనం లేము. దళారీ వ్యవస్థను కంట్రోలు చేసే శక్తి మనకు లేదు. అందువల్లనే ప్రజలలో ఈ దళారీలను కంట్రోలు చేసే పాలకులు వున్నారా, అనే సందేహం కలుగుతున్నది. ఓటు చేసే ఓటరుకు పాలకులపై కంట్రోలు లేదు అదుపు లేదు. కాని పాలకులను కంట్రోలు చేస్తున్నది, అదుపు చేస్తున్నది దళారీలు. పరిపాలనా యంత్రాంగంపై కూడా దళారీల ప్రభావం వుంటున్నది. ఈనాడు ఉన్న ఈ వ్యవస్థలో ఈ ప్రభావాన్ని

అధికమించే స్థితిలో ఈ మంత్రులు కాని, ముఖ్యమంత్రికాని లేరు. దీనిని మనం
సీరియస్ ఆలోచించవలసివున్నది ఈ పరిస్థితిని మనం అధిగమించవలసి వుంది.
దీనిని మంత్రివర్గం సవాలుగా తీసుకొని చిత్తశుద్ధితో పనిచేసి ఈ దళారులను అదుపులో
1-10 p.m. పెట్టాలి. పండించే ప్రొడ్యూసర్‌కు గిట్టుబాటు ధర ఇప్పిస్తారని కన్స్యూమర్‌కు
తక్కువ ధరకు సక్రమంగా అందజేస్తారని ఆ నమ్మకం వాళ్లు కలుగజేయాలి. అది
ఇప్పుడు లేనందువల్ల పార్లమెంటరీ వ్యవస్థ మీద విశ్వాసం లేని స్థితి ఈ వాళ
గ్రామీణ ప్రజానీకంలో కన్పిస్తున్నది. దీని పర్యవసానం అక్కడక్కడ కొన్ని
ప్రాంతాలలో అతివాదం నక్సలిజం అని కనిపిస్తున్నది. అక్కడక్కడ జరుగుతున్న
సంఘటనల వెనకవున్న భావం ఏమిటి? ఉద్రేకం ఏమిటో ఎందుకు ప్రజలలో నైరాశ్యం
కలుగుతున్నదో, ఎందుకు అతివాదం వైపు ఆకర్షణ పెరుగుతున్నదో గమనించాలని మనవి
చేస్తున్నాను. దీనితోబాటు ఈ 10 సంవత్సరాలుగా ప్రభుత్వవ్యవస్థల ద్వారా, సహకార
సంఘాల ద్వారా పెద్దయెత్తున లోన్సు పంపిణీ జరిగి దీనిని ఉపయోగించుకొనడానికి
రైతులు, అందరూ పని చేసినా ప్రకృతి సహకరించ పోవడంతో రైతాంగం అంతా
నష్టపడడం జరిగింది. తుఫానులవల్ల, అత్యధిక వర్షాలవల్ల నష్టపడడం జరిగింది.
ఆ నష్టపడిన రైతాంగానికి విముక్తి చూపించడానికి సరైన మార్గాలు లేకపోయాయి.
ఈ చట్టాలన్నీ ఇదివరకు ఉన్న పరిస్థితులలో తయారైనాయి. ఇదే రూలు అని
చెప్పే బ్యూరోక్రాట్సు చాలామంది ఉన్నారు. కాబట్టి సరైన పద్ధతులలో రైతాంగానికి
న్యాయం చేయలేకపోయాము సహకార సంఘాలలో విస్తృత స్థాయిలో ఎంత
మిస్‌ప్రోప్రియేషను జరిగినా, అక్రమాలు జరిగినా ఈ సహకార సంఘాల ద్వారా
వేలాదిమంది రైతులకు లోను పరపతి సౌకర్యం లభించింది, ఈ అవకాశం
ఏర్పడిందనే విషయంలో నేను అంగీకరిస్తున్నాను. ఈ అప్పులను వసూలు చేసే
విధానం గురించి నేను చెప్పవలసి ఉంది భూమి తనఖా బ్యాంకువారు 2, 3 మాసాల
వరకు సమ్మెలు చేయడం జరిగింది. ప్రభుత్వం అప్పు అంటే భయపడే రైతులు
ఎంతోమంది ఈనాడు ఉన్నారు. అప్పుడు వారు అప్పు కడదామని వెళితే అప్పు
కట్టించుకునే వారు లేకపోయారు. ఆ సిబ్బంది అప్పు కట్టవద్దని రైతులకు చెప్పడం
కూడా జరిగింది. ఇప్పుడు కట్టమని తీవ్రమైన దౌర్జన్యాలు జరుగుతున్నాయి.
ఖమ్మం జిల్లాలో బూర్గంపాడు తాలూకాలో, కొత్తగూడెం తాలూకాలో ఇప్పుడు జప్తులు
చేయడం జరుగుతున్నది. జీపులమీద, లారీలమీద తీసుకొనిపోయి దగ్గర డబ్బు
ఉన్నా లేకపోయినా మాకు వడ్డీ కట్టాలని తీవ్రమైన దౌర్జన్యాలు చేస్తున్నారు. ఇతర
జిల్లాలలో కూడ ఇదేవిధంగా జరుగుతూ ఉండవచ్చు. దీనివల్ల ఏ కాలంలో అప్పులు
వసూలు చేయాలనే విచక్షణ లేకుండా ఈ అధికారులు దౌర్జన్యాలు చేయడం మంచిది
కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయం పరిశీలించి తగు ఉత్తర్వులు
జారీ చేయాలని మనవిచేస్తున్నాను. ఈ తీర్మానంలో చేయబడిన ప్రతిపాదనలను
పరిశీలించండి. అప్పులను రద్దు చేయమంటున్నారు, ఎట్లాగ సాధ్యం అవుతుంది,
ప్రతిపక్షాలు ఇలాగే అంటాయి అనే ధోరణిలో ఆలోచించకుండా ప్రజలలో ఉన్నటు
వంటి తీవ్రమైన భావనకు, కష్టాలకు ఇది ఒక సూచన అనే మాట అని మీరు దృష్టిలో
పెట్టుకోండి. ఉన్నటువంటి అభిప్రాయాలు ఈ తీర్మానంలో ప్రతిబింబిస్తున్నాయి.

ఆ స్తోమత ప్రభుత్వానికి ఉందా లేదా అని అన్నప్పుడు బాధ్యతతో చూడవలసి ఉంది. అసలు ఈ రాష్ట్రంలో ఇంతవరకు ఎన్ని ఋణాలు ఇచ్చారు; ఎంత అపరాధపు వడ్డీ క్రింద వసూలు అయింది, ఎంత అసలు వసూలు అయింది, ఎంత వడ్డీ రద్దు చేయగలుగుతాము, ఏ విధంగా సహాయం చేయగలుగుతామని సమగ్రంగా పరిశీలన చేయించాలని మనవిచేస్తున్నాను సూత్రప్రాయ గా ఈ తీర్మానాన్ని ఆమోదించడంలో అధికార పక్షానికి అభ్యంతరం లేదని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. ఏ మేరకు ఎన్ని కోట్ల రూపాయలు రిలీఫ్ ఇవ్వగలుగుతాము, ఎంతమందికి రిలీఫ్ ఇవ్వగలుగుతాము అనే విషయంలో ప్రభుత్వం తీవ్రంగా పరిశీలన చేయవలసి ఉంటుంది. దీనికి కొంత టైము పడుతుంది. ఈ తీర్మానమును శ్రీ సుందరయ్యగారు తీసుకొని వచ్చారు. వారు ఏ పార్టీకి సంబంధించినవారైనా అందరిలో ఉన్న అభిప్రాయానికి ప్రతిబింబంగా ఉంది కనుక ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని సూత్రప్రాయంగా ఆమోదించి దీనివల్ల ఎంత రిలీఫ్ ఇవ్వగలుగుతామనే విషయాన్ని సత్వరంగా పరిశీలన చేయండి. ఈ దృష్టితో ఈ సమస్యను పరిష్కారం చేయడానికి ముందుకు వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పిల్లి అప్పారావు (రామచంద్రాపురం) :—అధ్యక్షా, ప్రభుత్వం రైతులకు ఎన్ని సౌకర్యములు కలుగజేసినా అవి గ్రామ స్థాయికి చేరడంలేదని మనవిచేస్తున్నాను. లోన్సును, పెనాల్టీలను రద్దు చేస్తూ కొన్ని ఆర్డర్లు పంపించారు. కాని క్రింది లెవెల్‌లో ఒక్కటి కూడా అమలు జరగడం లేదు గ్రామస్థాయిలో ఉన్నటువంటి కీలకం మనకందరికీ తెలుసు. తెలుగు తెలియనివారిని గ్రామస్థాయిలో, బ్యాంకులు మొదలైనచోట్ల పెట్టడంవల్ల గ్రామాలకు ఏమీ జరుగదు. వాళ్ళకు గ్రామాలలో ఉన్న కష్టాలు ఏమి తెలుస్తాయి. రైతులు కట్టవలసిన పెనాల్టీలు జనవరి నెల వరకు రద్దు చేయాలి. సెంట్రల్ బ్యాంకులో పని చేస్తున్న ఆఫీసర్సును ధాన్యం ఉంది పట్టుకొని వెళ్ళండని అంటే కాదు అంటున్నారు. ఫుడ్ కార్పొరేషను వారు తీసుకున్న ధాన్యమునకు సరిగా డబ్బు ఇవ్వడం లేదంటే ఇది అన్యాయమని ఎవరూ అనడంలేదు. ఇంగ్లీషు చదువుతున్న వాళ్ళలో నూటికి 75 మంది మోసం చేసేవారే. ఇంగ్లీషు చదివిన వాళ్ళు అంటే వారు తప్పకుండా మోసం చేస్తారు. అందుచేత ప్రజలందరికీ తెలిసేటట్లు పరిపాలనను తెలుగులోనే కొనసాగించాలి. అప్పుడే మనం చేసుకున్నటువంటి చట్టాలన్నీ అమలు జరుగుతాయి. ఈ బ్యాంకులను కోటీశ్వరుల చేతులలో పెట్టకుండా సామాన్యులతో కమిటీలు వేసి సక్రమంగా నడిపించాలని మనవిచేస్తున్నాను. లేకపోతే మహావిప్లవం వస్తుంది. ఆ కమిటీలలో తాతాలను, బిర్లాలను వేయవద్దని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-20 p.m.

శ్రీ కె. వి. పిద్దయ్య :—అధ్యక్షా, పెద్దలు సుందరయ్యగారు, ఓంకార్‌గారు, స్వరాజ్యంగారు తెచ్చిన ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తూ ఉన్నాను. ఇందులో గ్రామీణ ప్రాంతంలో కొంత ఋణవిముక్తి కలిగించడం-కోసం ఈ అనధికార

తీర్మానం ఈనాడు శాసన సభలో ప్రవేశపెట్టబడింది. మిత్రులు అందరు తెలియ చేసినట్లు గ్రామీణ ప్రాంతం విషయంపై ఎలాంటి శ్రద్ధ లేకపోవడం చాల విచారకరం. మిత్రులు విరల్ రెడ్డిగారు నేను లైబ్రరీకి వెళ్ళి అసలు లైబ్రరీలో, గ్రామీణ ప్రాంతంలో సామాన్య జనాలకు ప్రభుత్వం ఇచ్చినది ఎంత, ఏ విధంగా జరిగింది అనే విషయాన్ని తెలుసుకుందాము అని లైబ్రరీకి పరిశీలన చేయాలని పోతే ఇటు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ఎకనామిక్ విషయాలను గాని, జర్వ్ బ్యాంకు ప్రకటించే బుల్లెటిన్‌లను చూసి తెలుసుకుందామని ప్రయత్నం చే ఏమీ వీలు పడలేదు. అంటే మన గ్రామీణ ప్రజలయొక్క ఈ ఆర్థిక పరిస్థితులపైన ఈ అశ్రద్ధ ఉండడం చాల తీవ్రమైన విషయం.

ఈ తీర్మానంలో మొట్టమొదట విషయం ఏమిటంటే ఈ వ్యవసాయ కార్మికుల పైన, ఈ బీద రైతాంగం పైన ఉన్న ఈ ఋణాలను పూర్తిగా రద్దు చేయమని కోరడం, ఈ గ్రామీణ ప్రాంతంలోని అందరు రైతులు చేసిన ఋణాలను కొట్టి వేయాలని కోరలేదు. చాల బీదగా ఉన్న, అంటే మార్జినల్ ఫార్మర్స్....

## POINT OF INFORMATION

### re: Attack on RDO's Office and Police firing in Kavali, Nellore District

శ్రీ పి. జనార్ధనరెడ్డి: — అధ్యక్షా, ఇప్పుడే నెల్లూరు బందు సందర్భంగా కావలి పోలీసు ఫైరింగ్ చేసినట్లు, కజువాలిటీస్ జరిగినట్లు వార్తలు వచ్చినాయి. దీనిమీద చర్చ అవసరమని నేను భావిస్తున్నాను. దయచేసి దీనిమీద హోం మినిస్టరుగారుగాని వేరే మినిస్టరు ఏవరైనాగాని స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—తమరు చెబుతుంటే ఇప్పుడే వింటున్నాము. ఆ ఫైరింగు సంఘటన ఇన్‌ఫర్మేషను తెప్పించుకొని మన్‌దే స్టేటుమెంటు చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇప్పుడే ట్రింకు కాల్ చేసి తెప్పించుకోవచ్చు కదా? మన హవుసు ఎడ్జార్న్ అయ్యేలోపల తెప్పించవచ్చు.

శ్రీ పూల సుబ్బయ్య :—అసలు బందు కార్యక్రమం తుఫాను బాధితులకు సంబంధించి అక్కడ జరుగుతున్న అక్రమాలు అన్యాయాలు గురించి అక్కడ అఖిలపక్ష కమిటీ తీవ్రమైన ఆందోళన కొనసాగిస్తూ ఉంది. రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ ఉంది. ఆ తరువాత ప్రభుత్వం ఇంకా పట్టించుకోని కారణంచేత బందు కార్యక్రమానికి పిలుపు ఇచ్చారు. అటువంటి సందర్భంలో ఈ తుపాకి కాల్పులు జరగడం చాల అన్యాయం. కాబట్టి వెంటనే ప్రభుత్వం కదిలి దానికి సంబంధించిన స్టేటుమెంటు ఇక్కడ పెట్టాలి. లేకపోతే అసలే తుఫానుతో బాధపడుతున్నవారికి మరల తుపాకి కాల్పులు అంటే మరల ఆ చావులు ఈ చావులు పెద్ద ఘోరమైనటువంటి పరిస్థితి వస్తుంది కాబట్టి వెంటనే ముఖ్యమంత్రివర్యులు ఉంటే వారిని పిలిపించి అయినాగాని దీనిపైన స్టేటుమెంటు ఇప్పించాలని కోరుతున్నాను.

Mr. Chairman:—I request that any of the Ministers may answer this.

శ్రీ ఎం. ఓంకార్ :— దురదృష్టకరం ఏమిటంటే తుఫాను బాధితులకు రిలీఫ్ కార్యక్రమం ముఖ్యమంత్రిగారి సమక్షంలో లాటి చార్జిద్వారా ఆరంభం అయినాయి. రెండవది అదే నెల్లూరు జిల్లాలో లాటీ చార్జిద్వారా ముఖ్యమంత్రిగారిని రిలీజు చేయించుకోవడం జరిగింది. ఇప్పుడు ఫైరింగులు. ఇది త్వరగా వచ్చేట్లు చూడండి.

ఛైర్మన్ :— కోపరేటివ్ మినిష్టరుగారు ఇప్పుడే బయటకు వెళ్ళారు. ఆ ఇన్ఫర్మేషను తెప్పిస్తారని అనుకొంటున్నాను. మనం డిబేటు కొనసాగిద్దాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—పూర్వం ఇందిరాగాంధి మీద ఎవరో ఫైరింగు చేసినప్పుడు మనం వెంటనే హవుసులో మువ్‌చేసి దానిమీద డిస్కషన్ పెట్టాము ఇప్పుడు ప్రజలమీద ఫైరింగు జరిగింది. అంటే ఇమీడియట్‌గా ఇప్పుడు ఈ బిజినెస్ ఆపుచేసి మనం దీనిని డిస్కస్ చేసుకోవాలి. మనకు ఇదివరకు ఆచారము ఉన్నది. స్పీకర్ ఎలా చేశారు. మీరు కూడా అదే ఫాలో అవ్వండి.

శ్రీ ఎన్. భాస్కరరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు సభకు తమ ద్వారా తెలియజేశారు. అక్కడ ఏదో జరిగింది అని. అది తెలుసుకోడానికి మంత్రివర్యులు బయటికి వెళ్ళి ప్రయత్నం చేస్తున్నారు. ఏదైనా ఇన్‌ఫర్మేషను వస్తే అవసరమైతే ఇంకో పది నిమిషాలు అయినా సరే కూర్చుని సవివరముగా చర్చిద్దాము.

Discussion on Cyclone-Contd.

శ్రీ కె. సిద్దయ్య :— అధ్యక్షా, ఈ పేదలపైన ఉన్న ఋణగ్రస్తతను తగ్గించడం కోసం ఇటీవల మన కోస్తా అభివృద్ధి శాఖవారు కూడా ఒక తీర్మానం చేశారు. వీరందరికి పేదలకు, హరిజనులకు ఇచ్చిన రుణాలు అన్నిటిని కూడా సబ్సిడీగా మార్పు చేయాలని వారు తీర్మానం చేయడం జరిగింది. దానిని కొంచెము విస్తృత పరచాలని ఈ తీర్మానంలో కోరుతున్నారు. ఏ విధంగా అయితే కోస్తా అభివృద్ధి మండలి ఒక తీర్మానం చేసినారో ఆదే విధంగా ఈనాడు ఆ ఒక్క ప్రాంతానికే కాకుండా మొత్తం రాష్ట్రంలో ఈ సన్నకారు రైతులు, హరిజనులు కార్మికులు వీరందరు కూడా రుణాలతో బాధ పడుతూ ఉన్నారు కాబట్టి ఆ రుణాలు న్నిటిని మాఫ్ చేయమని ఈ తీర్మానంలో కోరడం జరుగుతూ ఉంది. అధ్యక్షా, మీకు తెలుసు. మనం ఈ గ్రామీణ ఆర్థిక శాస్త్రం చదివేప్పుడు ఒక మంచి విషయం ఉంది. అందులో గ్రామీణ ప్రాంతంలో రైతు కుటుంబంలో వారు వంశపారంపర్యంగా ఏ ఆస్తిపాస్తులైనా తాము సంక్రమింప చేసుకోపోయినా తప్పకుండా ఒకటి మాత్రం సంక్రమిస్తుంది. అది ఏమిటంటే రుణము. అంటే గ్రామాలలో రుణములోనే పుట్టి రుణములోనే పెరిగి రుణములోనే నశించిపోవడం జరుగుతుంది. అందుచేత పేదలుగా ఉన్నవారికి అందరికి కూడా ఉన్న రుణాలను బకాయిలను అన్నిటిని కూడా రద్దు చేయమని చెప్పి ఈ తీర్మానాన్ని ఏలాంటి పార్టీ విభేదాలకు లోనుకాకుండా ఆమోదించాలని కోరుతూ ఉన్నాను. తరువాత రెండవ భాగములో ఈ 5 ఎకరాల మాగాణీ పది ఎకరాల

మెట్టవారికి అందరికి కూడా 6 శాతము వడ్డి ఉండాలి. ఈ ఉన్న ఋణాలు అన్నిటిని మధ్య కాలిక దీర్ఘకాలిక ఋణాలుగా మార్చాలని కోరడం జరుగుతూ ఉంది. ఈ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఋణ భారాన్ని తగ్గించడం కోసం చక్రవర్తి రాజ గోపాలాచారి గారి కాలములోనే ఒక చట్టము రావడం ఆ చట్టములో 6.25 పైన ఎవరూ కూడా వడ్డి వసూలు చేయకూడదు అనే చట్టము చేయబడ్డది. కాని అందులో కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ప్రభుత్వ సంస్థలు, సహకార సంఘాలు బ్యాంకులు వీట అన్నిటికి ఆ చట్టములో మినిహాయింపు వున్నది. కనీసం ఇప్పటికైనా సరే ఆ చట్టములోని మినహాయింపులను అన్నిటిని కూడా రద్దు చేసి రైతాంగానికి ఇచ్చే ఋణాలకు ఈ 6.25 పైన వడ్డి ఉండకూడదు అని చెప్పి చట్టానికి ఒక ఎమెండు మెంటు గాని తెస్తే శాశ్వతంగా మనము గ్రామీణ ప్రాంతంలోని సన్నకారు రైతాంగానికి సహాయము చేసిన వారము అవుతామని ఈ సందర్భంలో నేను మనవి చేస్తున్నాను.

1-30 p. m. అయిదు ఎకరాల మాగాణీ, పది ఎకరాల మెట్ట భూమి కలిగిన రైతాంగానికి 9 శాతం మించకుండా వడ్డీ వేయమని కోరారు. ఇందులో ఈ వడ్డీ పెరగడానికి కారణం ఏమిటంటే మన ప్రభుత్వం తను స్వంతంగా డబ్బు ఇవ్వడం లేదు, రిజర్వు బ్యాంకు నుంచో, ఎక్కడనుంచో డబ్బు తెచ్చి సహకార సంస్థలద్వారా యివ్వడం జరుగు తున్నది. వారేమో 4 శాతానికి ఎంతో తక్కువ వడ్డీకి యిస్తున్నారు. అక్కడ వెళ్లే లోపల 9 శాతానికి, 11 శాతానికి పెరగడానికి కారణం ఏమిటంటే యిది అనేక అంతస్థులుగా ఉంది. ఇక్కడ రాష్ట్రస్థాయిలో 1 పర్సెంటు పెంచడం, రాష్ట్ర స్థాయికి, జిల్లా స్థాయికి మధ్య ఎపెక్సు బాడీ అని 2 శాతం పెంచడం. జిల్లా స్థాయిలో 2 శాతం పెంచడం. తాలూకా స్థాయిలో పెంచడం ఇలా అనేక దొంతరలుగా, అనేక అంతస్థులుగా యిది వుంది గ్రామీణ ప్రాంతానికి ఋణాలు యివ్వాలని ఎవరైతే డబ్బు యిస్తున్నారో వారి దగ్గర అతి తక్కువ వడ్డీకి డబ్బు తెచ్చి మధ్యలో అనేక అంతస్తులు పెట్టి, ప్రతి అంతస్తులోనూ 1 శాతం 2 శాతం పెంచడంవల్ల ఋణాలు పొందుతున్న వారిపై మితిమీరి భారం పడే అవకాశం వుంది గనుక దయచేసి ఈ అనేక అంతస్థులలో వడ్డీ పెంచే విధానం పోతే మనం తెచ్చే వడ్డీ మీద 2 శాతం కన్నా మించకుండా వుండేటట్లు మనం చేయగలిగితే 6.25 శాతానికి, ఇంకా తక్కువ వడ్డీకి కూడా మనం యిచ్చే అవకాశం వుంది గనుక అలాంటి దృక్పథాన్ని మనం తెచ్చుకొని దానినిఅమలు చేసేందుకు పూనుకోవాలని నేను మనవిచేస్తున్నానుఇక అపరాధపు వడ్డీగురించి మిత్రులు విఠల్ రెడ్డిగారు తెలియజేసారు. అసలు ఈ అపరాధం అనే పదం చాలా నామోషీగా వుంది. ఆర్థికంగా దుస్థితిలో వున్న సామాన్యజనం తమ ఋణాలను చెల్లించలేని పరిస్థితి వుంది. అసలే ఎన్నో యిబ్బందులలో వున్న వారిపైన అదనపు భారంగా ఈ అదనపు వడ్డీ అనే పేరుతో వడ్డీలు వేయడం చాలా తీవ్రమైన విషయం. కాబట్టి ఈ పరిస్థితులలో అదనపు వడ్డీ, అపరాధపు వడ్డీ అనే దానిని పూర్తిగా తొలగించడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. మిత్రులు కాశయ్యగారు తెలియజేసారు. ఈ నాడు ఋణాలను

వసూలు తీవ్రతరం చేయడం చాలా విచారకరమైన విషయం. భూమి అభివృద్ధి బ్యాంకులవారు కానివ్వండి. సహకార సంఘాలు కానివ్వండి, రెవిన్యూ శాఖ వారు కానివ్వండి తమ ప్రభుత్వానికి వున్న అధికారాన్నీ, పోలీసు బలగాన్నీ కూడా నియోగించి ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేకుండా, రైతాంగంయొక్క పరిస్థితులను లెక్కలోనికి తీసుకోకుండా గ్రామీణ ప్రాంతాలలో ఋణాలను చాలా తీవ్రంగా వసూలు చేస్తున్నారు. ఈ విషయాలను కొంచెం సాకల్యంగా ఆలోచించి ఈ తీర్మానంలో కోరినట్లుగా ఇప్పుడున్న ఋణాలను దీర్ఘకాలిక, మధ్యకాలిక ఋణాలుగా మార్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతూ, మిత్రులు సుందరయ్యగారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

## POINT OF INFORMATION

re: Attack on R.D.Os. Office and Police Firing in Kavali Nellore Dist

శ్రీ అగిసం వీరప్ప:—అధ్యక్షా ఇన్‌ఫర్మేషన్ ఎచ్చేవరకూ స్టేట్‌మెంట్ యివ్వడానికి వీలు పడదు కాబట్టి హౌజను అడ్‌జార్న్ చేయవలసిందిగా కోరుతున్నాను

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషిరాబాద్) :—ప్రభుత్వానికి ఇన్ఫర్మేషన్ తెలియదా? అక్కడ పొజిషన్ వాళ్ళకు తెలుస్తుంది. మీకు వైర్‌లెస్ మెసేజెస్ వస్తాయి అలాంటప్పుడు ఎట్లా తెలియదు?

గౌరవసభ్యుడు :—ఇన్‌ఫర్మేషన్ తెప్పించడానికి 10 నిముషాలకంటె ఎక్కువ సేపు పట్టదు మనకు నోడిలే సర్వీసు వుంది కదా?

శ్రీ ఎన్. అమరనాథ్‌రెడ్డి :—హుషప్ చేసే ప్రశ్న లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :—ప్రభుత్వానికి మిషనరీ వుంది కాని ఆశయం లేదు.

గౌరవసభ్యుడు :—సమాచారం సేకరించాలనుకుంటే ఆపని వారు సులభంగా చేయవచ్చు.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి:—సోమవారంనాడు డిటేల్డ్ స్టేట్‌మెంటు యిస్తాము మీకు తెలిసిన విషయం మాకు తెలియదు. కాబట్టి ఇప్పుడు దానిని గురించి చెప్పలేం.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం ఓంకార్ :—ఈ హౌజ్‌ను 2 గంటలదాకా కొనసాగనివ్వండి అంతలో సమాచారం వస్తే మంచిదే.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :—ఈ ఆందోళనకు కారణం మీకు తెలుసు. సమాచారం తెలుసుకోవడమే కాని యిప్పుడు చర్చించే వుద్దేశం లేదు. ప్రభుత్వానికి సమాచారం సంపాదించడానికి అత్యవసరంగా అనేక అవకాశాలు వున్నాయి. దయ చేసి సమాచారం మాకు పాస్ ఆన్ చేయండి హౌజ్ సెషన్‌లో వుంది కనుక 15 నిముషాల ఆలస్యం అయినా విందాం అని తప్ప చర్చించే వుద్దేశం కాదు. హవుస్ నడుస్తున్నప్పుడు, ఫైరింగ్ అయిన వార్త వచ్చినప్పుడు మీరు వెంటనే వైర్‌లెస్ ద్వారా తెలుసుకోవచ్చు ఐ జి ఆఫీసకు యిన్‌ఫర్మేషన్ వచ్చే వుంటుంది.

శ్రీ అగిసం వీరప్ప :—ఎవరో చెప్పిన విషయంపైన ఇక్కడ హౌజ్‌లో తెలియజేయడం మంచిది కాదు.

శ్రీ చైర్మన్ :—వైర్‌లెస్ ద్వారాగాని, ఇతరత్రాగాని తెలుసుకొనడం మీకు సాధ్యం కదా అని అడుగుతున్నారు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—30 నిముషాలు అయింది ప్రభుత్వానికి ఇంతవరకు వైర్‌లెస్‌ద్వారా సమాచారం చేరలేదనే అనుకోమంటారా?

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి ;—ఐ.జి ని కంటాక్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—నిముషాల్లో కొంటాక్టు చేయవచ్చు, ఒక వాస్తవాన్ని తెలుసుకొనడానికి సహకరించాలి. ఒక గంట పడుతుంది అంటె ఎట్లా?

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :—ఐ జి. ఆఫీసుకు సమాచారం వచ్చి వుంటుంది

శ్రీ ఎన్ భాస్కరరావు :—గౌరవ సభ్యులు చెప్పిన మీదట ఐ జి. పి. ని. కొంటాక్ట్ చేసి కనుక్కున్నాను కావలిలో 500 మంది యింకా ఎక్కువ క్రౌడ్ ఆర్ డి.ఓ. ఆఫీసు మీద ఎటాక్ చేసినట్లు పోలీసు వారికి, ఆర్. డి ఓ గారికి దెబ్బలు తగిలినట్లు, పోలీసువారు ఫైరింగ్ చేసినట్లు, క్రౌడ్‌లో ఒకరికి ఫైర్ యిన్‌జురి అయినట్లు, ఇదంతా ప్రిలిమినరీ అన్‌కన్‌ఫరమ్‌డ్ రిపోర్ట్. ఇంకా confirm కాలేదు ఇప్పుడు ఐ.జి.పి.ని అడిగి తెలుసుకొన్న విషయాలు.

1-45 p. m Mr. Chairman:—The House now stands adjourned till 8-30 a.m. on Monday, the 18th June, 1979.

(The House then adjourned to meet again at 8-30 a m. on Monday the 18th June 1979.)